సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 74 | వెల : 4 | గురువారం 27 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## దేశవ్యాప్తంగా
# మహా శివరాత్రి పర్వదినం

**జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు**
**వేములవాడలో శివరాత్రి సందడి**
**భారీగా తరలివచ్చిన భక్తజనం**
**ప్రధాన ఆలయాలకు పోటెత్తిన జనం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవా లయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.వారణాసి, ఉజ్జయిని, సోమ్‌నాథ్ వంటి ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరక్‌పూర్‌లో సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దంపతులు ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజులు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో తెల్లవారుజామున భస్మ హారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుజారాత్‌లోని సోమ్‌నాథ్ ఆలయంలో వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సముద్రస్నానాలు ఆచరించి శివుడి దర్శనం చేసుకు న్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న శివాలయాల్లో వేకువ జామునుంచే భక్తుల రద్దీ పెరిగింది. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో ఆలయ దర్శనం కోసం వస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెల్లవారుజామున హనుమకొండ లోని వెయ్యి స్తంభాల గుడిలో పూజలు నిర్వహించారు. గ్వాలియర్‌లో ఉన్న అచలేశ్వర్ ఆలయంలో కూడా భక్తులు పెద్దగా ఎత్తున దర్శనాలు చేసుకున్నారు. ఏపీలోని శ్రీశైలంలో కూడా భారీగా పూజలు నిర్వహించారు. మిగతా 2లో...

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ
# ఎన్నికలు



### ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి26:** తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటి వరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరు గుతుందని అన్నారు త్రిపాఠి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు.విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు మిగతా 2లో...

### ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు



**హైదరాబాద్,ఫిబ్రవరి26:** తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. మిగతా 2లో...

### దోషులుగా తేలిన నేతలపై
## జీవిత కాలం నిషేధం
### సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మిగతా 2లో...

## కుంభమేళాలో
# హరహరమహదేవ్
### భారీగా తరలివచ్చిన భక్తజనం
### చివరిరోజు..శివరాత్రి కావడంతో పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి26:** ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవంగా మొదలైన మహాకుంభమేళాకు చివరి రోజు కావడంతో లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు పుణ్యస్నానాలకు పోటెత్తారు. పుణ్య తిథి కావడంతో భారీగా భక్తుల తరలివచ్చారు. జనవరి 13న మొదలైన ఈ ఆధ్యాత్మిక వేడుక ఇక ముగియనుంది. ఈక్రమంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు తరలివచ్చారు. 'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీ సంగమం ఘాట్లు మార్మోగాయి. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. ఈ కుంభమేళాలో నేడు చివరి అమృత్ స్నానం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అధికారులు భక్తులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు. ఇక, ఈ ఏర్పాట్లను గోరఖ్‌నాథ్ కంట్రోల్ రూమ్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు మిగతా 2లో...

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు
# అనుమతి ఇవ్వండి
### ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. మిగతా 2లో...

### గరళకంఠుడి కృప
## అందరిపై ఉండాలి
### రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి26:** రాష్ట్ర ప్రజలకు బీఆ ర్ఎస్ అధినేత కేసీఆర్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు గరళకంఠుని దీవెనలు ఉండాలని ప్రార్థించారు. మిగతా 2లో...

## మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు
### మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన అంశాలపై విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్టు తెలిపారు.'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది. మిగతా 2లో...

### ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి
# హైదరాబాద్
### బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఫి బ్రవరి26:** హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నా రు. బుధవారం బయో ఏషి యా-2025 సదస్సు ముగింపు కార్యక్రమ ంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రం గాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమ తులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మా సూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. మిగతా 2లో...



### సొరంగంలో రెండ్రోజుల్లో
## ఆపరేషన్ పూర్తి
### నిపుణులు అదేపనిలో ఉన్నారన్న ఉత్తమ్

**హైదరాబాద్,ఫిబ్రవరి26:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగమార్గంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు .. రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు వివరించారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటు న్నామని తెలిపారు. మిగతా 2లో...

## జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి26:** నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పున ర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణ మిస్తుందని ఆయన హెచ్చరించారు. మిగతా 2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దేశవ్యాప్తంగా

వేములవాడలో శివరాత్రి సందడి

**వేములవాడ:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

**హైదరాబాద్:**మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలు శివనామస్మరణలతో మార్మోగుతున్నాయి. శివుడిని దర్శించుకునేందుకు తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాళేశ్వరం, వేములవాడ, కీసర తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేములవాడ రాజన్న క్షేత్రం భక్తుల శివనామస్మరణతో మార్మోగిపోతోంది. భక్తులు స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి.. దర్శనానికి క్యూ లైన్లో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి ఆరు గంటల సమయం పడుతోంది. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి అద్దాల మండపంలో అనువంశిక అర్చకులచే మహాలింగార్చన కార్యక్రమం ఉంటుంది. రాత్రి లింగోద్భవ సమయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం జరగనుంది. కాళేశ్వరం క్షేత్రంలో మహాశివరాత్రి శోభ కనిపిస్తోంది. తెలంగాణతో పాటు పొరుగున ఉన్న మహరాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుండి భక్తులు కాళేశ్వరంకు తరలివస్తున్నారు. త్రివేణి సంగమ గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించి.. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి.. అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4.35కు వైభవంగా శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి కల్యాణోత్సవం జరగనుంది. రాత్రి 12కు లింగోద్భవ పూజ జరగనుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మహా శివరాత్రి పర్వదినం కావడంతో శ్రీశైలంకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు నంది వాహనసేవ, ఆలయ ఉత్సవం ఉంటుంది. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీస్వామివారికి పాగలంకరణ..

# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలి ంచేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు అనుమతి ఇవ్వండి

. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

# రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీకి వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు : కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి26** సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడుతున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు.. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్ఎల్‌బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కుంభమేళాలో హరహరమహదేవ్

ముఖ్యమైన రోజుల్లో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవునా వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈసారి భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా ఉండేందుకు కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్ గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి దీన్ని అమలుచేశారు. స్థానికుల కోసం నిత్యావసర సరకులు తీసుకొచ్చే వాహనాలను మాత్రమే అనుమతించారు. కుంభమేళా ముగిశాక భక్తులు క్షేమంగా తిరుగు పయనం అయ్యేలా ప్రయాగ్‌రాజ్ నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు బుధవారం 350 రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. జనవరి 13న ప్రారంభమైన ఈ కుంభమేళా దాదాపు 45 రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటికే రికార్డ్ స్థాయిలో 63.36 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా కుంభమేళా నిలిచింది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం దగ్గర కోట్లాది మంది భక్తులంతా పుణ్యస్నానాలు ఆచరించారు. ఇదిలా ఉంటే ఈ కుంభమేళాకు యూపీ ప్రభుత్వం ప్రగడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక గుడారాలు, టాయిలెట్లు ఏర్పాటు చేసింది. అలాగే ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసింది. ఇక తప్పిపోయిన వారి సమాచారం తెలియజేసేందుకు 24 గంటలు సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య సౌకర్యాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇక ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కుంభమేళా జరుగుతుంది. అయితే ఈసారి ఊహించని రీతిలో భక్తులు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పెట్రోల్, ఆహార కొరత ఏర్పడింది. ఇక జనవరి 26న మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 30 మందికి పైగా మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. ఇక న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో కూడా మరో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు అంటూ ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టారు

# మెట్రో విస్తరణకు కిషన్ రెడ్డి మోకాలడ్డు

రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి
గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ పనులు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్-ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది. జీతాలకు రూ.6,500 కోట్లు, వడ్డీలకు రూ.6,800 కోట్లు చెల్లిస్తున్నాం. ఆదాయం రూ.22వేల కోట్లకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం వివరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సిబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్లు రావనే ఎస్ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్ఎల్బీసీని 100శాతం పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు. తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కడుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థ ఇప్పుడు కూడా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్ట్ నర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ జరిగితే తనకు పేరొస్తుందని అనుకుంటున్నారని చెప్పారు. అందుకే కేసీఆర్ హయాంలో జరగలేదు కాబట్టి ఇప్పుడు కూడా జరగొద్దని భావిస్తున్నారని అన్నారు. అందుకే కేంద్ర కేబినెట్ లో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని చెప్పారు.

# ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

ప్రపంచవ్యాప్తంగా ప్రజ లకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవస రాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ది పొందాయి, ÷నాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బ్జడెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ- హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుధైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన

ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపాదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.

## ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చ

# దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది.దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది.

# సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి

'సహాయక చర్యలు మరింత వేగవంతం చేస్తున్నాం. గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి దెబ్బతిన్న టీబీఎంను వేరు చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పూడికలోకి వెళ్లాలని నిర్ణయించాం. మట్టి, నీరుతో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించాలని నిర్ణయించాం. ప్రకృతి విపత్తునును రాజకీయం చేసి లబ్దిపొందాలనుకునే వారి గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. దేశ.. విదేశాల్లో ఉన్న టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నాం. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడటమే మా లక్ష్యం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# గరళకంఠుడి కృప అందరిపై ఉండాలి

పవిత్ర శివరాత్రి సందర్భంగా శివ భక్తులు ఉపవాస దీక్షను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకుందని కేసీఆర్ అన్నారు. దేశ వ్యాప్తంగా శివాలయాలు, భక్తుల శివనామస్మరణతో మారుమోగుతాయని అన్నారు. గరళాన్ని తన కంఠంలో దాసుకుని ముల్లోకాలను కాపాడుతున్న ఆ ఉమా శంకరుని కరుణాకటాక్షాలు తెలంగాణ ప్రజలకుండాలని ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని కేసీఆర్ ఆ మహాశివున్ని ప్రార్థించారు.

# రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీకి వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు : కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి26:** సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లూ ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడుతున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు.. వంద డుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్ఎల్‌బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్తిన యాత్రలు మాని.. ఆ కార్మికుల గోడు వినాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఆ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. అక్కడ చిక్కుకున్నవి సాధారణ ప్రాణాలు కాదు .. ఈ జాతి సంపద అని స్పష్టం చేశారు.

# ఐదు రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ పనులు

## బాధితులను బయటకు తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్న 11 సంస్థలు

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి26:**టన్నెల్‌లో చిక్కుకున్న 8మందిని కాపాడేందుకు ఎన్నో ప్రయత్నాలు సాగుతున్నాయి. షిఫ్టుకి వందమందికి పైగా పనిచేస్తున్నారు. నాలుగు రోజులుగా నిరంతరా యంగా పనులు కొనసాగుతున్నాయి. అందర్నీ సజీవంగా తీసుకొచ్చేందుకు 11 సంస్థలు శ్రమిస్తు న్నాయి. గంటలు గడుస్తున్న కొద్దీ టెన్షన్ పెరిగిపోతున్న నేపథ్యంలో.. వీలైనంత త్వరగా లోపలికి చేరుకునేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా రెస్క్యూ సిబ్బందికి టీబీఎం చాలెంజింగ్‌గా మారింది. ప్రమాదం జరిగిన దగ్గర టీబీఎం ముక్కలై దాని విడిభాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో అక్కడ రెస్క్యూ చేయాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఓవైపు బురద, ఇంకోవైపు సీపేజ్ వాటర్, మరోవైపు టీబీఎం ముక్కలతో అత్యంత ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్యాస్ కట్టర్లను ఉపయోగించి తీసేసే ప్రక్రియను జరపాలన్నా.. ఉబికి వస్తున్న నీరు ప్రతిబంధకంగా మారింది. ఇక రెస్క్యూ ఆపరేషన్లో ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ పాలుపంచుకుంటున్నాయి. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ర్యాట్ హోల్ మైనర్స్, సింగరేణి, హైడ్రా టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ మరికొన్ని కంపెనీలు తమ సేవలను అందిస్తున్నాయి.

# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం




**ఎస్ఐ రేఖ అశోక్**

**జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోటగుళ్లలో చలివేంద్రం ఏర్పాటు**

**గణపురం ఫిబ్రవరి 26 :** గణపురం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జయ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు.కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోట గుళ్ళ లో శివరాత్రి జాగరణ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఎస్ఐ అశోక్ ప్రారంభించారు.జిల్లావ్యాప్తంగా జయ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా కోటగుళ్ళు శివరాత్రి ఉత్సవాల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఇన్చార్జ్ ఆకుల ప్రతాప్, బీజేవైఎం నాయకులు మంద మహేష్ కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## తెలుగుప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి26:** తెలుగు ప్రజలందరికీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా సిద్దిపేట శ్రీ ఉమా పార్థివ కోటిలింగాల దేవాలయంలో స్వామి వారిని బుధవారం ఉదయం హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామి వారి దయతో కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని కేటీఆర్ అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## వేములవాడలో అభివృద్ధి పనులు కొనసాగించాలి

**వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత**

**వేములవాడ,ఫిబ్రవరి26:** అభివృద్ధి పనుల విషయాల్లో రాజకీయాలు చేయొద్దని, ప్రభుత్వాలు మారినా అభివృద్ధి పనులు ఆపొద్దని ఎమ్మెల్సీ కవిత సూచించారు. ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ.250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, తద్వారా సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని సూచన చేశారు. సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వేధింపులు ఎక్కువయ్యాయని, కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్‌ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఇంత భేదభావం అక్కరలేదని, తక్షణమే ఇట్లాంటి కక్షపూరిత వ్యవహారాలను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

## పొట్లపల్లి శివాలయంలో మంత్రి పొన్నం పూజలు

**స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ**

**సిద్దిపేట,ఫిబ్రవరి26:** మహాశివరాత్రి సందర్భంగా జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలో మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి.. ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని శివపార్వతులను కోరుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరత్వరగా క్యూ లైన్‌లలో దర్శనానికి పంపించాలని అధికారులకు సూచించారు. మంత్రి పొన్నం ఆలయంలోని భక్తులతో ముచ్చటించి.. అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో హెల్త్ చెకప్ చెపించుకున్నారు.దర్శనం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'పొట్లపల్లి స్వయం భూ రాజరాజేశ్వర స్వామి వారిని హుస్నాబాద్ ప్రాంతం వారే కాదు.. ఇతర జిల్లాల వారు కూడా పెద్ద ఎత్తున దర్శించుకుంటారు. మహాశివరాత్రి సందర్భంగా అధికారులు ముందే సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేశారు. భవిష్యత్తులో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. 20 సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రికి దర్శించుకుంటు న్నానని అన్నరు. ఈసారి ఆరెపల్లి నుండి పందిల్ల వరకు వయా పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేయించాం. భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం. ఈ ప్రాంతం అంతా ప్రాజెక్టులు పూర్తయి.. మంచి పంటలతో సుభిక్షంగా ఉంచాలని స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు.

# రామప్పలో భక్తుల తోపులాట

**మహాశివరాత్రి రోజు వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
**పోలీసుల వైఫల్యంతో భక్తుల ఆగమాగం**



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 26 :**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామప్ప దేవాలయానికి బుధవారం వేలాదిగా భక్తులు తరలివచ్చారు. రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం ఒక్కసారిగా భక్తుల తాకిడి పెరగడంతో ఆలయంలో తోపులాడుకోవాల్సి వచ్చింది చాలామంది భక్తులు కింద కింద పడ్డారు. చిన్న పిల్లలు, వృద్దులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. మహాశివరాత్రి రోజు 50 వేలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేసిన అధికారులు... భక్తులను అదుపు చేసేందుకు తగ్గట్లుగా పోలీసు సిబ్బందిని ఎందుకు ఏర్పాటు చేయలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న దేవాదాయ శాఖ సిబ్బంది భక్తులను అదుపు చేసేందుకు ప్రయత్నించినా వారి ప్రయత్నం విఫలమైంది. ఇద్దరు,ముగ్గురు మహిళా పోలీసులు కనిపించినా భక్తులను అదుపు చేయలేక పోయారు.పై అధికారులకు ఫోన్ లో పదేపదే సమాచారం ఇచ్చినా పట్టించుకున్నట్లు కనిపించలేదు దీంతో రామప్ప దేవాలయంలో కిటకిటలాడుతున్న భక్తులు ఆగమాగం అయ్యారు. మహాశివరాత్రి కి ముందు ఏర్పాట్లు ఘనంగా చేస్తామని చెప్పుకున్న అధికారులు సమయానికి చేతులె త్తేయడంతో భక్తులు పరిస్థితి ఇబ్బందికరంగా పరిణమించింది. ఇప్పటికైనా రామప్ప దేవాలయం లో దర్శనాలు తోపులాటలు లేకుండా, ప్రశాంతంగా దైవదర్శనం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు.

# సర్వం శివమయం..సకలం శివమయం

**సకల పాప విమోచనం..శివనామ స్మరణతోనే సాధ్యం**
**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివలింగానికి అభిషేకం**
**మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని సాంబమూర్తి సామూహిక దేవాలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించిన సిరికొండ**
**ఘనంగా స్వాగతం పలికి మధుసూదనా చారికి శాలువాతో సన్మానం చేస్తున్న చదువు అన్నారెడ్డి**



**మొగుళ్ళ పల్లి ఫిబ్రవరి 26 :** సర్వం శివమయం సకలం శివమయం, సకల పాప విమోచనం కేవలం శివనామ స్మరణతోనే సాధ్యమని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన మొదటగా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు నిర్మించిన పెద్దమ్మ ఆలయాన్ని సందర్శించి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని సాంబమూర్తి సామూహిక దేవాలయంలో శివలింగానికి అభిషేకం చేసి..శివరాత్రి పర్వది నాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకు లు వేదమంత్రోచ్ఛరణాలతో ఆయనను ఆశీర్వదించారు. అనంత రం సిరికొండ మధుసూదనా చారి మాట్లాడారు. సృష్టి, స్థితి, లయ కారుకుడైన దేవాది దేవుడైన శివుడిని అభిషేకించి అర్చించి పూజించడం పట్ల ప్రజల్లో సుఖసంతోషాలు వెలుగొందుతాయని, మానవుల కష్టాలను దూరం చేసే ఆ ఈశ్వరుని స్మరించడం వలన సకల కష్టాలు తొలగిపోతాయని, అభిషేక ప్రియుడైన ఆ శివున్ని ఆరాధించడం వలన అపమృత్యు దోషాలు తొలగిపోతా యని,శివ అని స్మరించడం వలన మరణ భయం దూరమవు తుందని, హిందూ సాంప్రదాయంలోని ఎన్నో పురాణాలు మన కు ఎన్నో ఉదాహరణలు చూపించాయన్నారు. జగత్ కళ్యాణ కార కుడైన ఆ శివుని పూజించడం లోక కళ్యాణం కోసమేనని, ఆ శివయ్య కరుణ, కటాక్ష, కృపతో రానున్న రోజుల్లో విజయం మనదేనన్నారు. శంకర స్మరణ, ప్రజాదరణ కలిగిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాగా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన సిరికొండ మధుసూదనా చారికి సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి ఘనంగా స్వాగతం పలికి..శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ గుడిమల్ల రమేష్, బీఆర్ఎస్ నాయకులు చెక్క శ్రీధర్, మంద కొంరయ్య తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

**రామప్ప రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు అందించనున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్క**
**రామప్పరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవానికి హాజరుకానున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



**ములుగు( రామప్ప) ప్రతినిధి ఫిబ్రవరి 26 :**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామం ప్రసిద్ధి గాంచిన రామప్ప రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహొత్స వానికి సాయంత్రం 6 గంటలకు హాజరై పట్టు వస్త్రాలు అందించను న్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ పాల్గొన్నారు అనంతరం పలు దేవాలయాల్లో జరిగే శివ పార్వతుల కళ్యాణ మహొత్సవం లో పాల్గొంటారు కావున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు హాజరు కావాలని కోరుతున్నాం

## మహాశివరాత్రి సందర్బంగా తాడ్వాయి మండలం లోని పంబాపూర్ , లింగాల గ్రామాలలో వాలి బాల్ టోర్నమెంట్ ను ప్రారంబించిన యువ నాయకుడు ధనసరి సూర్య





**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 26 :**ఆ శివయ్య చల్లని దీవెనలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని అందరికి మహా శివరాత్రి శు భాకాంక్షలు తెలియజేశారు.తాడ్వాయి మండలం, పంబాపూర్,లింగాల గ్రామాలలో మహాశిరాత్రి సందర్బంగా వాలిబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా హాజరై క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణి చేసి ఆటలు ప్రారంబించిన యువనేత , రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్ , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్ , మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాలి కన్నయ్య , లింగాల మాజీ ఎంపిటిసి ఊకె పోతురాజు,మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ దొర,కల్తీ నారాయణ ,ఊకె మౌనిక నాగేశ్వరరావు , పోలేబోయిన కృష్ణ, మంకిడి నరసింహ స్వామీ , ఎల్లబోయిన జానకి రాంబాబు ,సీనియర్ నాయకులు మూతి రామస్వామి,ములుగు నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి , ఊకె కృష్ణ ,ఊకె నాగేష్ , చెన్నూరు సతీష్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ , శనిగరపు చిరంజీవి , మర్రి నరేష్ , కుమార్ , అరేం వెంకటేష్ , చిరంజీవి , మోటం లక్ష్మయ్య , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో రామప్పలో

# ఉచిత మినరల్ వాటర్ పంపిణీ




**ములుగు( రామప్ప)ప్రతినిధి ఫిబ్రవరి 26 :**గత పది సంవత్సరాల నుండి మహాశివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు గంగిశెట్టి శ్రీనివాస్ వారి తల్లి శ్రీమతి సరస్వతి జ్ఞాపకార్థం గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ సహకారంతో ములుగు లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రామప్ప దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నది. ఉచిత మినరల్ వాటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా వెంకటాపురం మండల ఎంపీడీవో మూడ్ రాజు, రామప్ప దేవాలయం ఈవో బిల్లా శ్రీనివాస్ ములుగు లయన్స్ క్లబ్ సభ్యులచే ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించబడినది. ఈ సందర్భం గా ఎంపీడీవో మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా రామప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం చాలా మంచి కార్యక్రమామని అభినందించారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెరుగు రమేష్ మాట్లాడుతూ భక్తులకు ఇలాంటి సేవ చేయడం మా యొక్క అదృష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ చుంచు రమేష్ కోశాధికారి సానికొమ్మ రవీందర్ రెడ్డి లయన్ కొండి సాంబశివ లయన్ ముక్కు సుబ్బారెడ్డి లయన్ ఆడెపు రాజు, రాజు యాదవ్ ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జగన్ ను సభకు రావటానికి అలా చేయాలట.. ఆది ఐడియా విన్నారా?



**కడప** :వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాలకు రప్పించటం.. ఆయన్ను సభలో ఉంచి మాట్లాడేలా చేయటం కోసం జరుగుతున్న కసరత్తు అంతా ఇంతా కాదు. తాజాగా ఇదే అంశంపై ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి. జగన్ సభకు రావాలన్న ఆయన.. అందుకోసం ఏపీ స్పీకర్ కానీ.. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణరాజు కానీ ఆయన్ను కలవాలన్న సూచన చేయటం ఆసక్తికరంగా మారింది.డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు ఛైర్ లో కూర్చున్న వేళ.. మాట్లాడిన ఆదినారాయణ రెడ్డి.. "మీరు కానీ స్పీకర్ కానీ జగన్మోహన్ రెడ్డిని కలవాలి. ఆయనకు ఎక్కువసేపు మైకు ఇస్తాం. వచ్చి మాట్లాడాలని కోరండి. కావాలంటే మీ వెంట నేనూ వస్తాను. తమ ఎమ్మెల్యేలకు రెండు నిమిషాల చొప్పునే సమయం ఇస్తున్నారని కడప ఎంపీ అవినాశ్ రెడ్డి అంటుననారు. 11 మంది ఎమ్మెల్యేలకు కలిపి 22 నిమిషాల్ని జగనే మాట్లాడొచ్చు కదా?' అంటూ వ్యాఖ్యానించారు.అసెంబ్లీకి జగన్ రావాలి.. కావాలి అని మీరు కోరుకుంటున్నారు కానీ.. అది నెరవేరేలా కనిపించటం లేదన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు వ్యాఖ్యలకు స్పందించిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి 'మీ వెంట నేనూ వస్తా జగన్ దగ్గరకు వెళదాం' అని వ్యాఖ్యానించారు. మొత్తానికి జగన్ ను సభకు తీసుకొచ్చేందుకు జరుగుతున్న కసరత్తు చూస్తే.. ఆయనకు ఏదో రకంగా సభకు తీసుకురావాలన్న తపన కూటమికి చెందిన కొందరునేతల్లో మాత్రం చాలా ఎక్కువగా కనిపిస్తుందని మాత్రం చెప్పకతప్పద.

## నన్ను చంపేందుకు కుట్ర.. బాంబ్ పేల్చిన ఎలన్ మస్క్

**అమెరికా:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అండతో అమెరికా ప్రభుత్వంలోని వ్యవస్థలను ప్రక్షాళన చేస్తున్నారు ఎలన్ మస్క్. డోజ్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి అవినీతిని, అసమర్థతను, పనులు చేయని అధికారులపై కొరఢా ఝులిపిస్తున్నారు. ఈ వ్యవహారం ఇప్పటికే చాలా మందికి రుచించక మస్క్ కు వ్యతిరేకంగా మారారు. తాజాగా మస్క్ కూడా ఈ సంస్కరణల వల్ల తన ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతోందని సంచలన కామెంట్స్ చేశారు



.ప్రపంచంలో అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ ఇటీవల డెమోక్రాటిక్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను చంపేందుకు డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'డోజ్' సంస్కరణలు వారికి ఇష్టంలేదని, పన్ను చెల్లింపుదారుల ధనం దుర్వినియోగం అవుతున్న విషయాలను వెలికితీస్తున్నందుకు డెమోక్రాట్లు తనపై దాడి చేసి చంపేందుకు కుట్ర పన్నుతున్నారని మస్క్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.ఓ యూజర్ ట్విట్టర్‌లో పన్ను చెల్లింపుదారుల ధనం దుర్వినియోగం అవుతున్న విషయాన్ని మస్క్ వెలికితీస్తున్నారని పోస్ట్ చేశారు. దీనికి స్పందించిన మస్క్, "అవును, అందుకే డెమోక్రాట్లు నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నారు" అని రిప్లై ఇచ్చారు. మస్క్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఆయన అందించలేదు. డెమోక్రాటిక్ పార్టీ నుండి కూడా ఈ విషయంపై అధికారిక స్పందన రాలేదు. మస్క్ గతంలో కూడా రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తపరిచారు. అయితే, ఈసారి చేసిన ఆరోపణలు మరింత తీవ్రంగా ఉండటంతో వివిధ వర్గాల నుండి స్పందనలు వస్తున్నాయి.

## మాజీ ఎంపీకి జీవితఖైదు!

**న్యూఢిల్లీ:**1984లో దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవిత ఖైదు విధిస్తూ ఢిల్లీ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. సరస్వతీ విహార్ ప్రాంతంలో జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ సింగ్‌ను హత్య చేసిన కేసులో ఇటీవల దోషిగా తేలిన ఆయనకు శిక్ష ఖరారైంది.కోర్టు తీర్పు ప్రకారం 1984లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల సమయంలో సజ్జన్ కుమార్ కేవలం పాలుపంచుకున్న వ్యక్తి మాత్రమే కాదని, అతడు ఒక బృందానికి నాయకత్వం వహించినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లు పేర్కొంది. ఈ కేసులో ఆయన పాత్రను తీవ్రంగా పరిగణిస్తూ కోర్టు ఈ కఠినమైన శిక్ష విధించింది.-ఇప్పటికే జైల్లో ఉన్న సజ్జన్‌సిక్కు అల్లర్లకు సంబంధించిన మరో కేసులో కూడా సజ్జన్ కుమార్ జీవిత ఖైదు



అనుభవిస్తున్నారు. ప్రస్తుతం ఆయన తిహార్ జైల్లో ఉన్నారు. అంతేగాక, సిక్కులపై జరిగిన అల్లర్లకు సంబంధించి మరో రెండు కేసులు కోర్టుల్లో పెండింగులో ఉన్నాయి. ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థ నిందితులను శిక్షించేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టమైంది.- 1984 అల్లర్ల నేపథ్య ం1984 అక్టోబర్ 31న ప్రధాన మంత్రి ఇందిరా గాంధీని ఆమె సొంత భద్రతా సిబ్బందిలోని ఇద్దరు సిక్కు వ్యక్తులు హత్య చేయగా దేశవ్యాప్తంగా సిక్కులపై అల్లర్లు చెలరేగాయి. ఈ హింసాకాండలో ఢిల్లీలో వేలాది మంది సిక్కులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు రాజకీయ నాయకులు ఈ అల్లర్లకు ప్రేరేపించారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. వారిలో సజ్జన్ కుమార్ కూడా ఒకరు.- న్యాయం జరిగిందంటున్న సిక్కులుఈ తీర్పు 1984 అల్లర్ల బాధిత కుటుంబా లకు న్యాయం జరిగిందన్న నమ్మకాన్ని ఇస్తోంది. సిక్కు సమాజం దీనిని ఆలస్యమైనా కానీ గెలు పుగా భావిస్తోంది. న్యాయస్థానం చేసిన ఈ తీర్పు ద్వారా బాధిత కుటుంబాలకు న్యాయస్థానం మెరుగైన న్యాయవిచారణ అందించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ తీర్పుతో 1984 అల్లర్ల బాధితులకు తగిన న్యాయం జరిగినట్లు భావిస్తున్నప్పటికీ, ఇంకా పెం డింగ్‌లో ఉన్న ఇతర కేసులపై కూడా త్వరగా తీర్పులు రావాలని బాధితుల ఆశిస్తున్నారు.

## తిరుపతి తొక్కిసలాట వెనుక వారే కారణం, వాట్ నెక్ట్స్

**తిరుపతి** :తిరుపతి తొక్కిసలాట ఘటన సంచలనం రేపింది. ఆరుగురు భక్తులు ఈ ఘటనలో ప్రాణాలు కో ల్పోయారు. ప్రభుత్వం ఘటన తరువాత కొందరు అధికారుల పైన చర్యలు తీసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ ఈ ఘటన పట్ల క్షమాపణ చెప్పారు. బాధితులకు టీటీడీ పరిహారం చెల్లించింది. ఇక, ఈ ఘటన పైన విచారణ కోసం ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. విచారణ సమయం లో బాధితులు కీలక అంశాలను వెల్లడించారు.తిరుపతి తొక్కిసలాట ఘటన వెనుక కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటన పై ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిటీ విచారణ కొనసాగుతోంది. జస్టిస్ సత్యానారాయణ మూర్తి ఈ ఘటన పైన విచారణ వేగవంతం చేసారు. తాజాగా విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో బాధితులను విచారించారు. విశాఖ నుంచి ఒకరు, పాలకొల్లు నుంచి మరొకరు ఈ విచారణలో పాల్గొన్నారు. టీటీడీ, పోలీసుల అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తన భార్య శాంతి మృతి చెందిందని విశాఖకు చెందిన వెంకటేష్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.తొక్కిసలాట ఘటన వేళ చోటు చేసుకున్న పరిణామాలను ఆయన వివరించారు. మరో బాధితుడు ధనకుమార్ అనే వ్యక్తి పాలకొల్లు నుంచి విచారణకు హాజరయ్యారు.



తొక్కిసలాట లో తీవ్రంగా గాయపడ్డానని పేర్కొన్నారు. విజయనగరం నుంచి మరో ఇద్దరు రావాల్సి ఉండగా.. వారు గైర్హాజ రయ్యారు.

# ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి రూ.44 లక్షల కోట్లు అవసరం



**రష్యా:**యుద్ధం అంటే వినాశనం.. ఈ ఆధునిక ప్రపంచంలో యుద్ధం చేసే నష్టం అంతా ఇంతాకాదు.. అభివృద్ధి పయనంలో పోవాల్సిన ఈ సమాజంలో యుద్ధంతో 20 ఏళ్లు వెనక్కి పడిపోతాం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ఇప్పుడు అదే జరిగింది. ఉక్రెయిన్ యుద్ధ నష్టంతో అత: పాతాళానికి పడిపోయింది. దీంతో ఉక్రెయిన్ పునర్నిర్మాణం అనుకున్నంత ఈజీ కాదు.. ప్రపంచ బ్యాంక్ అంచనా ప్రకారం లక్షల కోట్ల అవసరం.ఉక్రెయిన్‌లో మౌలిక సదుపాయాల పునర్నిర్మాణం కోసం దాదాపు 524 బిలియన్ డాలర్లు (రూ.44 లక్షల కోట్లు) అవసరమని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. ఇది 2024లో ఉక్రెయిన్ స్థూల దేశీయోత్పత్తి కంటే మూడు రెట్లు అధికమని పేర్కొంది. ఇదే అంశాన్ని ఐక్యరాజ్యసమితి యూరోపియన్ కమిషన్, ఉక్రెయిన్ ప్రభుత్వం కూడా పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ ప్రారంభమై మూడేళ్లు పూర్తయిన నేపథ్యంలో దేశంలోని మౌలిక సదుపాయాలపై భారీ విధ్వంసం చోటుచేసుకున్నది. అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం, ఉక్రెయిన్ మౌలిక సదుపాయాల్లో దాదాపు 70% వరకు నాశనం అయింది.- పునర్నిర్మాణానికి అవసరమైన నిధులుగత అధ్యయనాల ప్రకారం.. తొలి రెండేళ్ల విధ్వంసం నుంచి కోలుకోవడానికి 486 బిలియన్ డాలర్లు అవసరమని అంచనా వేశారు. కానీ గడిచిన ఏడాదిలో మరింత నష్టం వాటిల్లింది. ఉక్రెయిన్ ప్రధానంగా హౌసింగ్, రవాణా, ఎనర్జీ, విద్య, వాణిజ్య రంగాల్లో తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో 2025 సంవత్సరానికి గాను ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు 7.37 బిలియన్ డాలర్లు కేటాయించినట్లు ఉక్రెయిన్ ప్రధాని డెనిస్ ష్మిహల్ తెలిపారు. అయితే ఇంకా 10 బిలియన్ డాలర్ల కొరత ఉందని పేర్కొన్నారు.- ప్రధాన నష్టాలుఉక్రెయిన్‌లో 13% గృహ సముదాయాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అంటే సుమారు 2.5 మిలియన్ గృహాలు ప్రభావితమయ్యాయి. ముఖ్యంగా ఎనర్జీ రంగంలో ధ్వంసమైన ఆస్తులు గత ఏడాదిలోనే 70% పెరిగాయి. ఇతర రంగాల్లో జరిగిన నష్టం ఇలా ఉంది:

-హౌసింగ్ సెక్టార్: 84 బిలియన్ డాలర్లు- రవాణా రంగం: 78 బిలియన్ డాలర్లు-ఎనర్జీ అండ్ మైనింగ్: 68 బిలియన్ డాలర్లు-పరిశ్రమలు, వాణిజ్య రంగం: 64 బిలియన్ డాలర్లు-వ్యవసాయ రంగం: 55 బిలియన్ డాలర్లుకేవలం ధ్వంసమైన భవనాల శిథిలాలను తొలగించేందుకు కూడా 13 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అధ్యయనాలు పేర్కొన్నాయి.- ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి అంతర్జాతీయ సహాయంఉక్రెయిన్ పునర్నిర్మాణానికి ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు సహాయం అందిస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇతర పశ్చిమ దేశాలు ఆర్థిక, సాంకేతిక మద్దతును అంది స్తున్నాయి. అయితే ఉక్రెయిన్‌లో పునర్నిర్మాణ ప్రక్రియ మరింత వేగంగా జరగాలంటే భారీ స్థాయిలో నిధులు అవసరం. రష్యా దాడుల ప్రభావం నుండి కోలుకుని, దేశాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి అభిప్రాయపడింది.

# దుబాయ్ లో మరణించిన కేదార్ ప్లాట్ లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే?

**దుబాయ్** :టాలీవుడ్ యువ నిర్మాత కేదార్ సెలగంశెట్టి మంగళవారం దుబాయ్ లో కన్నుమూసినట్లుగా వార్తలు రావటం తెలిసిందే. ఒక వివాహ వేడుకకు వెళ్లిన అతను.. నిద్రలోనే కన్నుమూసినట్లుగా చెబుతున్నారు. సినీ.. రాజకీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం నిర్మాత కేదార్ కన్నుమూసినట్లుగా సమాచారం వస్తున్నా.. అధికారికంగా మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అయితే.. ఈ వ్యవహారంలో మరో కోణం ఇప్పుడు బయటకు వచ్చింది.విజయదేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన గం గం గణేషా మూవీకి కేదారే నిర్మాత. కేదార్ పై గతంలో డ్రగ్స్ పార్టీ లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది రాడిసన్ హెటల్ డ్రగ్స్ ఉదంతంలో అతన్ని అరెస్టు చేశారు. దుబాయ్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేయటంతో పాటు.. టాలీవుడ్ లోని పలువురు అగ్రహీరోలకు సన్నిహితుడిగా పేరుంది.హైదరాబాద్ మహానగరంలోని పలు పేరున్న రియల్ ఎస్టేట్ యజమానుల కుటుంబాలతో పాటు రాజకీయ.. సినిమా రంగాలకు చెందిన ప్రముఖులతోనూ కేదార్ కు మంచి లింకులు ఉన్నట్లుగా



చెబుతున్నారు. దుబాయ్ లో కన్నుమూసిన ప్లాట్ లోనే బీఆర్ఎస్ కు చెందిన ఒక మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించటం లేదు.అనుమానాస్పద మరణంగా దుబాయ్ పోలీసులు నమోదు చేశారని.. ప్రస్తుతం సదరు మాజీ ఎమ్మెల్యేను పోలీసులు ప్రశ్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. కేదార్ కు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా? ఇద్దరు ఒకే ప్లాట్ లో ఎందుకు ఉంటున్నారు? లాంటి ప్రశ్నలతో పాటు.. సదరు ప్లాట్ యజమాని ఎవరు? వీరిద్దరు ఎప్పటి నుంచి అక్కడ ఉంటున్నారు? లాంటి అంశాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. సదరు మాజీ ఎమ్మెల్యే నాలుగు నెలలుగా దుబాయ్ లోనే ఉంటున్నారని.. అక్కడే వ్యాపారాలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు .దుబాయ్ లోని అత్యంత ఖరీదైన జుమేరియా ప్రాంతంలోనే కేదార్ తో పాటు సదరు మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు తెలుస్తోంది. పలువురు సినీ.. రాజకీయ ప్రముఖులతో కేదార్ దుబాయ్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లుగా చెబుతున్నారు. కేదార్ ప్రత్యేకంగా ప్రైవేటు విమానాన్ని కూడా వినియోగిస్తారని చెబుతున్నారు. కేదార్ నిర్మాతగా మారక ముందు హైదరాబాద్ మహానగరంలోని ఒక పబ్ లో భాగస్వామిగా ఉన్నట్లుగా చెబుతారు. గత ఏడాది ఫిబ్రవరి 26న డ్రగ్స్ కేసులో కేదార్ పేరు వెలుగులోకి రాగా.. సరిగ్గా ఏడాది తర్వాత ఫిబ్రవరి 25న కేదార్ దుబాయ్ లో మరణించటం విస్మయానికి గురి చేస్తోంది. ఈ మరణంతో పాటు అతడితో ఉన్న మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు సంబంధించిన వివరాలు బయటకు రావాల్సి ఉంది.

# దేశీయంగా పీసీ వినియోగంలో ఏ కంపెనీ అగ్రస్థానంలో ఉంది?

**న్యూఢిల్లీ:**అంతకంతకూ పెరుగుతున్న వినియోగానికి తగినట్లుగా పర్సనల్ కంప్యూటర్లు (పీసీ) డిమాండ్ పెరుగుతోంది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 2024లో పీసీ డిమాండ్3.8 శాతం మేరకు పెరిగిన వైనాన్ని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. 2024లో మొత్తం 14.4 మిలియన్ యూనిట్ల (మిలియన్ అంటే పది లక్షలు) పీసీల రవాణా జరిగినట్లుగా మార్కెట్ రీసెర్చ్ సెంటర్ ఐడీసీ వెల్లడించింది. ప్రస్తుతం ఏఐ ఆధారిత.. గేమింగ్ పీసీలకు డిమాండ్ ఎక్కువగా ఉన్నట్లుగా పేర్కొంది.ఇటీవల కాలంలో రూపాయి బలహీనపడటంతో పీసీల ధరలు పెరిగేందుకు కారణమైందని.. ఇది చిన్న.. మధ్యస్థాయి వ్యాపార సంస్థలతో పాటు.. వినియోగ విభాగంపై ప్రభావం చూపినట్లుగా చెబుతోంది. ఇక..

దేశీయ మార్కెట్ లో పీసీల్లో ఎవరు ఏ స్థానాల్లో ఉన్నారన్న వివరాల్ని వెల్లడించింది. 2024లో హెచ్ పీ తన అధిక్యతను ప్రదర్శించింది. మొత్తం మార్కెట్లో 30.1 శాతం పీసీల రవాణాతో హెచ్ పీ అగ్రస్థానంలో నిలిచింది.లెనోవో సంస్థ 17.2 శాతం పీసీలను రవాణా చేసిందని.. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 7.3 శాతం వృద్ధి సాధించిందని పేర్కొంది. డెల్ 16.1 శాతంతో మూడో స్థానంలో నిలిచింది. ఈ సంస్థ పీసీలు 8.1 శాతం వార్షిక వృద్ధిని ప్రదర్శించాయి. తైవాన్ కు చెందిన ఏసర్ 15.1 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకోవగా.. ఆసుస్ మార్కెట్ వాటా కూడా పెరిగిన విషయాన్ని వెల్లడించారు.ఈ ఏడాది పీసీ అమ్మకాల డిమాండ్ ను చూస్తే.. వెయ్యి డాలర్లు.. అంతకు పై ఖరీదైన ప్రీమియం నోట్ బుక్ లకు 13.8 శాతం పెరిగినట్లుగా పేర్కొన్నారు. పీసీల డిమాండ్ అంతర్జాతీయ సంస్థలు మాత్రమే కాదు ప్రభుత్వ విభాగాల నుంచి డిమాండ్ అధికంగా ఉన్నట్లుగా రిపోర్టు వెల్లడించింది. 2024లో చివరి మూడు నెలల కాలంలో



పీసీల మార్కెట్ 6.9 శాతం.. నోట్ బుక్ విభాగంలో 9.6 శాతం వృద్ధిని ప్రదర్శించాయి. షిప్ మెంట్లను మరింత లోతుగా చూస్తే.. నోట్ బుక్ లు 4.5 శాతం.. డెస్కు టాప్ లు 1.8 శాతం మేర వృద్ధిరేటును నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు.

# మోదీని ఢీ కొడుతున్న తమిళ 'బాషా'..

**తమిళనాడు** :సరిగ్గా 30 ఏళ్ల కిందట విడుదలైంది సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'బాషా' సినిమా. మొదట సాదాసీదా సినిమా అనుకు న్నా.. తెలుగులోనూ దుమ్మురేపింది. రజనీ నోటి నుంచి వచ్చిన ఒక్కో డైలాగ్ ఒక్కో తూటాలా పేలాయి. ఇప్పటికీ 'బాషా' అంటే ఓ ట్రెండ్ సెట్టర్. అయితే, అది సినిమాల్లో.. కానీ, రాజకీయాల్లోనూ ఓ 'బాషా' ఇప్పుడు చర్చనీయం అవుతు న్నారు.'ముత్తువేల్ కరుణానిధి'.. భారత రాజకీయాల్లో ఈయ నది చెరగని ముద్ర. తమిళనాడు ముఖ్యమంత్రిగా పలుసార్లు పనిచేసిన కరుణ.. పక్కా తమిళవాది. హిందీ వ్యతిరేకి. ఆయన హయాంలోనే హిందీ వ్యతిరేక ఉద్యమం తమిళ గడ్డపై తీవ్రంగా సాగింది. ఒకరకంగా కరుణ రాజకీయ పునాదులను పటిష్ఠం చేసింది.ఇప్పటి విషయానికి వస్తే కరుణానిధి రాజకీయ



వారసుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా 'భాష'నే తన రాజకీయ ఆయుధంగా వాడుకుంటున్నారు. వైద్య విద్య ప్రవేశ పరీక్ష 'నీట్' ను వ్యతిరేకించడం గానీ.. మోదీ సర్కారు తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)ను తిప్పికొట్టడంలోగానీ స్టాలిన్ ఎక్కడా తగ్గడం లేదు.భావోద్వేగాన్ని రెచ్చగొట్టేలా..తమిళులకు భాషాభిమానం చాలా ఎక్కువ. హిందీ మీద వ్యతిరేకత కూడా అదే స్థాయిలో ఉంటుంది. అందుకే స్టాలిన్ ప్రభుత్వం ఎన్ఈపీని అమలు చేసేది లేదని కుండబద్దలు కొడుతోంది. ఎన్ఈపీ ద్వారా హిందీని బలవంతంగా తమపై రుద్దడమే కేంద్రం ఉద్దేశం అని స్టాలిన్ తమిళుల్లో భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారు.జనాభా నియంత్రణ పాటించినందుకు.. నియోజకవర్గాల పునర్విభ జనలో లోక్ సభ సీట్లు తగ్గుతున్న వైనాన్ని కూడా స్టాలిన్ రాజకీయ అస్త్రంగా వాడుకోవాలని చూస్తున్నారు.తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# విమాన ప్రయాణాలు చేసే హైదరాబాదీలకు బోలెడన్ని శుభవార్తలు

**హైదరాబాద్:**హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అంతకంతకూ దూసుకెళుతోంది. దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా ఎదుగుతున్న ఎయిర్ పోర్టు.. రానున్న రోజుల్లో పలు విదేశాలకు నేరుగా విమాన సర్వీసుల్ని నడిపేలా పలు విమానయాన సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. ఇందులో భాగంగా మార్చి నుంచి హాంగ్ కాంగ్ కు హైదరాబాద్ నుంచి నేరుగా వెళ్లేలా విమానసర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.ఇప్పటివరకు హైదరాబాద్ నుంచి హాంకాంగ్ కు వెళ్లాలంటే సింగపూర్.. కౌలాలంపూర్ మీదుగా బ్యాంకాక్ కు చేరుకోవాల్సి ఉండేది. అందుకు భిన్నంగా వచ్చే నెల (మార్చి) నుంచి నేరుగా విమానసర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు 20 నగరాలకు నేరుగా హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి విమాన సర్వీసులు ఉన్నాయి. రానున్న 18నెలల్లో దశల వారీగా మరిన్ని అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ ఏర్పాటు కానున్నట్లు చెబుతన్నారు.హాంకాంగ్ తో పాటు అడిస్ అబాబా,




ఆమ్ స్టర్ డామ్, రియాద్ లకు కొత్తగా విమాన సర్వీసుల్ని ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా ఆయా ఎయిర్ లైన్స్ తో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లుగా హైదరాబాద్ ఎయిర్ పోర్టు అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నుంచి ఇథియోపియన్ ఎయిర్ లైన్స్ అడిస్ అబాబాకు డైరెక్టు ఫ్లైట్లను నడపనున్నారు. సెప్టెంబరులో అమ్ స్టర్ డ్యామ్ కు డైరెక్టు సర్వీసులు అందుబాటులోకి వస్తాయి. రియాద్ కు సైతం నేరుగా వెళ్లే సర్వీసులు ప్రవేశ పెట్టనున్నారు. ఈ డిసెంబరు నుంచి వచ్చే ఏప్రిల్ మధ్యలో మరిన్ని అంతర్జాతీయ నగరాలకు నేరుగా విమానాలు హైదరాబాద్ నుంచి టేకాఫ్ తీసుకోనున్నాయి.గడిచిన కొద్ది నెలల్లో హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి భారీగా ప్రయాణాలు నమోదవుతున్నాయి. కరోనాకు ముందు రద్దీని ఎప్పుడో దాటేయటం గమనార్హం. 2019-20 మధ్యలో శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి 32 లక్షల మంది రాకపోకలు సాగించగా.. 2023-24లో ఈ సంఖ్య ఏకంగా 42 లక్షలకు పెరిగింది. ఇప్పుడు మరింత పెరిగినట్లు చెబుతున్నారు. రానున్నకొద్ది నెలల్లో పారిస్.. ఆస్ట్రేలియా.. హోచిమిన్ సిటీ.. హనోయ్.. క్రాబీ.. కఠ్మాండు.. మదీనా నగరాలకు హైదరాబాద్ నుంచి నేరుగా విమనాసర్వీసులు అందుబాటులోకి రానున్నట్లుగా చెబుతున్నారు. దీంతో.. అంతర్జాతీయ విమాన ప్రయాణాలు చేసే వారికి టైం ఆదా అవుతుందనటంలో సందేహం లేదు.


# పోలీసుల ప్రశ్నలు.. ముందే సిద్ధం చేసుకున్న సమాధానాలు.. రెండో రోజుకు వంశీ కస్టడీ!



**గన్నవరం :**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు రెండో రోజు విచారిస్తున్నారు. కిడ్నాప్ కేసులో అరెస్టు అయిన వంశీని మూడు రోజుల పోలీసు కస్టడీకి అప్పగించిన విషయం తెలిసిందే.. విజయవాడ క్రిష్ణలంక పోలీసుస్టేషన్ లో పోలీసులు అతడిని విచారిస్తున్నారు. వంశీతోపాటు మరో ఇద్దరు నిందితులను ముగ్గురు డీసీపీలు వేర్వేరుగా విచారిస్తున్నారు. తొలిరోజు విచారణ సందర్భంగా వంశీని పోలీసులు 30 ప్రశ్నలు వేసినట్లు సమాచారం. అయితే ఎక్కువ ప్రశ్నలకు ఆయన తెలియదు.. గుర్తులేదు.. మరచిపోయాననే రొటీన్ డైలాగే చెప్పినట్లు కథనాలు వస్తున్నాయి. అంతేకాకుండా పోలీసులు ఏ ప్రశ్నలు అడుగుతారో ముందే ఊహించినట్లు సమాధానాలు కూడా సిద్ధం చేసుకున్నారని అంటున్నారు.ప్రధానంగా గన్నవరం టీడీపీ కార్యాలయంపై ఎందుకు దాడి చేయాల్సివచ్చిందనే ప్రశ్నకు వంశీ చెప్పిన సమాధానంతో పోలీసులు విస్తుపోయారంటున్నారు. వంశీని జైలులో పరామర్శించేందుకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ చెప్పిన కారణాన్నే వంశీ పోలీసులకు చెప్పినట్లు చెబుతున్నారు. టీడీపీ నేత పట్టాభి రెచ్చగొట్టినట్లు మాట్లాడటంతోనే తమ పార్టీ శ్రేణులు ఆగ్రహంతో దాడి చేశాయని వంశీ చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.దీంతో విచారణ సందర్భంగా తాము అడిగే ప్రశ్నలను ముందుగానే వంశీ ప్రిపేర్ అయినట్లు కనిపిస్తోందని పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు వంశీ పోలీసు కస్టడీని రద్దు చేయాల్సిందిగా ఆయన తరఫు లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. కస్టడీ విచారణలో ప్రతి నాలుగు గంటలకు ఒకసారి న్యాయవాదులతో మాట్లాడించాల్సివుండగా, పోలీసులు తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని న్యాయవాదులు ఆరోపిస్తున్నారు.మరోవైపు కస్టడీలో ఎక్కువ ప్రశ్నలకు వంశీ దాటవేసినట్లు ప్రచారం జరుగుతోంది. కిడ్నాప్ కేసులో బాధితుడు సత్యవర్ధన్ ఎవరో తనకు తెలియదని, విజయవాడ నుంచి హైదరాబాద్ లోని అతడు తన ఇంటికి వచ్చి వెళ్లిన తర్వాతే సత్యవర్ధన్ అన్న విషయం తెలిసిందని వంశీ చెప్పినట్లు సమాచారం. అదేవిధంగా సత్యవర్ధన్ హైదరాబాద్ వచ్చిన తర్వాత మరునాడు వెళ్లిపోయాడని ఎక్కడికి వెళ్లింది తనకు తెలియదని వంశీ చెప్పారంటున్నారు.
సత్యవర్ధన్ ను తాను బెదిరించలేదని, తనకు తానుగా విజయవాడలోని న్యాయాధికారి వద్దకు వచ్చి కేసు వాపసు తీసుకున్నాడని వంశీ తెలిపారంటున్నారు. సత్యవర్ధన్ వెళ్లిన తర్వాత వంశీ హైదరాబాద్ నుంచి తాడేపల్లి ఎందుకు వచ్చారనే ప్రశ్నకు సరైన సమాధానం చెప్పలేదని పోలీసులు చెబుతున్నారు. తాడేపల్లి వచ్చిన విషయం నిజమే కానీ, తాను అక్కడ ఎవరినీ కలవలేదని వంశీ చెప్పారంటున్నారు. ఎవరినీ కలవకుండా తాడేపల్లి ఎందుకు రావాల్సివచ్చిందనే ప్రశ్నకు మౌనం దాల్చినట్లు చెబుతున్నారు.ఇక వంశీ మొబైల్ ఫోన్లపై పోలీసులు ఆరా తీయగా, తాను ఎక్కడ పెట్టానో మరచిపోయినట్లు వంశీ చెప్పాడంటున్నారు. తన వద్ద మొత్తం మూడు ఫోన్లు ఉన్నాయని, కానీ, అవి ఎక్కడున్నాయో తనకు సరిగా గుర్తులేదని చెప్పారంటున్నారు. వంశీ అరెస్టు సందర్భంగా ఆయన ఫోన్ లొకేషన్ హైదరాబాద్ లోని హైహోం భూజా విల్లాస్ నే చూపినట్లు పోలీసులు చెప్పగా, ఆయన మౌనంగా ఉండిపోయారంటున్నారు.వంశీ తెలియదన్నా, మౌనంగా ఉన్నా ఆయా ప్రశ్నలకు ఆధారాలను పోలీసులు చూపడంతో వంశీ షాక్ తిన్నాడని అంటున్నారు. మరోవైపు వంశీతోపాటు అరెస్టు చేసిన మరో ఇద్దరు నిందితులను కూడా పోలీసులు విచారిస్తున్నారు. వారు మాత్రం పోలీసులు అడిగిన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇస్తున్నారని చెబుతున్నారు. రెండో రోజు విచారణ అనంతరం.. ముగ్గురిని కలిపి ఒకేసారి ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. దీంతో వంశీ కస్టడీపై ఉత్కంఠ నెలకొంది.

# దేశంలోకి భారీగా బంగ్లా అమ్మాయిలు.. ఏపీ పోలీసుల విచారణలో షాకింగ్ నిజాలు !

**కోల్ కతా :/విజయవాడ :**ఏపీ పోలీసులు షాకింగ్ అంశాల్ని.. విస్మయానికి గురి చేసే వాస్తవాలతో పాటు.. ఆందోళనకు గురి చేసే వివరాల్ని తమ విచారణలో భాగంగా గుర్తించారు. సంచలనంగా మారిన ఈ వివరాల్ని దేశ హోం శాఖ సైతం సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. బంగ్లాదేశ్ కు చెందిన అమ్మాయిల్ని కోల్ కతా కేంద్రంగా చేసుకొని ఒక భారీ వ్యభిచార రాకెట్ నడుస్తున్న విషయాన్ని ఏపీ పోలీసులు తాజాగా గుర్తించారు.ఇటీవల జరిపిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డ మహిళల్ని విచారించిన వేళ.. వారి వివరాల్ని సేకరించగా అందులో బంగ్లాదేశ్ కు చెందిన వారే ఉండటం.. వారంతా అక్రమంగా దేశ సరిహద్దుల్ని దాటేసి కోల్ కతాకు వచ్చేయటం.. అక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళుతూ వ్యభిచారం చేస్తున్న వైనాన్ని గుర్తించారు. గడిచిన రెండేళ్లలో విజయవాడ పోలీసులు బంగ్లాదేశ్.. మయన్మార్ కు చెందిన 40 మంది యువతుల్ని.. పది మంది మైనర్లను వ్యభిచార కూపం నుంచి బయటపడేశారు. ప్రస్తుతం సుమారు 50 మందికి పైగా బంగ్లాదేశీయులు.. మయన్మార్ కు చెందిన వారు నగరానికి చేరుకున్నట్లుగా గుర్తించారు.వీరిని వారి దేశాలకు తిరిగి పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మానవ అక్రమ రవాణా ఏ రీతిలో జరుగుతుందన్న అంశంపై ఏపీ పోలీసులు ఫోకస్ చేశారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా పశ్చిమబెంగాల్ కు చేరుకున్న కొందరు.. కొంతకాలానికి తమను తాము లోకల్ గా చెలామణీ చేసుకుంటారు. వీరిలో కొందరు పురుషులు.. మహిళలు కలిసి



ఒక ముఠాగా ఏర్పడి ఈ దారుణాలకు పాల్పడుతున్నారు.బంగ్లాదేశ్ లోని పేద కుటుంబాలకు ఉపాధి.. ఉద్యోగ సౌకర్యాల్ని అందిస్తామని చెబుతూ వారిని ఆకర్షిస్తుంటారు. మైనర్లకు రూ.20 వేలు అడ్వాన్సు.. యువతులకు రూ.35 వేలు అడ్వాన్సుగా వారి కుటుంబ సభ్యులకు ఇస్తారని.. మొదట వారిని కోల్ కతాకు చేర్చి.. ఆ తర్వాత వారికి విలాసవంతమైన జీవితాన్ని అస్వాది ంచొచ్చు అంటూ.. వ్యభిచార ఉచ్చులోకి దించుతున్నట్లుగా గుర్తించారు.భారత్ కు చేరుకున్న తర్వాత బ్యూటీపార్లర్లు.. మసాజ్ సెంటర్లు. వ్యభిచారాల్లోకి.. హోటళ్లలోకి పని చేసేందుకు తరలిస్తున్నారు. సరిహద్దు గ్రామాలు.. చెరువులు.. ఖాళీ ప్రదేశాలు.. సొరంగ మార్గాల ద్వారా పశ్చిమ బెంగాల్ కు చేరుస్తారు. అక్కడి నుంచి కోల్ కతాకు చేరిన అమ్మాయిలకు నకిలీ ఆధార్.. ఓటరు గుర్తింపు కార్డుల్ని తయారు చేయిస్తారు. అనంతరం వారిని దళారులకు అప్పగిస్తారు.
బంగ్లా.. మయన్మార్ యువతులకు ఢిల్లీ..హైదరాబాద్.. బెంగళూరు.. ముంబయి.. చెన్నై. విశాఖపట్నం తదితర నగరాల్లో మంచి డిమాండ్ ఉంది. కోల్ కతాకు చెందిన దళారులు ఐదారుగురు యువతులు.. మైనరలను ఆయా నగరాలకు తీసుకెళ్లి.. అక్కడి డేటింగ్ యాప్ లు.. స్పా సెంటర్లు.. వ్యభిచార గ్రహాల నిర్వాహకులకు ఆయా మహిళల అందం..ఆకర్షణకు తగ్గట్లు రూ.1-రూ.2 లక్షల వరకు అడ్వాన్సుగా చెల్లించి తమ చీకటి కార్యకలాపాలకు ఉపయోగించుకుంటారని గుర్తించారు.ఖరీదైన దుస్తులు.. రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ.. వారికి విలాసవంతమైన జీవితాల్ని పరిచయం చేయటం.. తరచూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వారిని మార్చటం ద్వారా పోలీసులకు దొరక్కుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లుగా గుర్తించారు. సదరు అమ్మాయిల మీద వచ్చే ఆదాయానికి అనుగుణంగా జీతంగా రూ.20 నుంచిరూ.30 వేల వరకు ఇవ్వటంతో పాటు కమిషన్ కూడా ఇవ్వటం ద్వారా వారు మాట్లాడకుండా ఈ చీకటి కూపంలో ఉండిపోతున్నట్లుగా చెబుతున్నారు. తమ దేశంలో నెలకొన్న పరిస్థితులతో పాటు.. ఉపాధి అవకాశాలు లేకపోవటం.. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో అసరాగా ఉండేందుకు తామిలా చేస్తున్నట్లుగా పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. మొత్తంగా చూస్తే.. పశ్చిమబెంగాల్ సరిహద్దులపై కేంద్రం మరింత ఫోకస్ చేయటంతో పాటు మానవ సాగుతున్నాయా? చెప్పక తప్పదు.

# రొటీన్ కు భిన్నంగా మందుబాబులకు బనగానపల్లి కోర్టు శిక్ష

**నంద్యాల జిల్లా /బనగానపల్లి:**ఎవరు చెప్పినా వినరు. ఇంట్లో వారి మాటల్నిఅస్సలు లక్ష్య పెట్టరు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తమ చుట్టూ ఉన్న వారికి తీవ్ర ఇబ్బందుల్ని.. అసౌకర్యాన్ని కలిగించే మందుబాబులు కొందరు ఉంటారు. అలాంటి వారికి తాజాగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బనగానపల్లి కోర్టు వెరైటీ శిక్ష విధించిన వైనం అందరూ మాట్లాడుకునేలా చేస్తోంది.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడిన వారిని నంద్యాల జిల్లా బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట హాజరుపర్చారు. వీరికి రొటీన్ కు భిన్నమైన శిక్ష వేశారు న్యాయమూర్తి షేక్ అబ్దుల్ రెహ్మాన్. ఇంతకూ వారికి వేసిన శిక్ష ఏమిటో తెలుసా?



మద్యం సేవిస్తే కలిగే అనర్థాలు.. రోడ్డు మీద ప్రయాణించే వేళ పాటించాల్సిన నిబంధనల్ని ఫ్లకార్డుల రూపంలో ప్రదర్శిస్తూ నిలుచోవాలని ఆదేశించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడిన 47 మంది చేతికి ఫ్లకార్డులు ఇచ్చి.. ప్రభుత్వ కార్యాలయాలు.. బహిరంగ ప్రదేశాల్లో నిలబెట్టాలని తీర్పు ఇవ్వటంతో.. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వారికి ఆ శిక్ష విధించారు.ఇదంతా వారిలో పరివర్తన కోసమేనంటూ న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యల్ని పలువురు ఏకీభవిస్తున్నారు. మద్యాన్ని ఇష్టారాజ్యంగా తాగే వారిలో పరివర్తన ఎంతైనా ఉంది.

# పిఠాపురం వర్మకు ఎమ్మెల్సీ ఛాన్స్ ఇవ్వకపోతే జరిగేది ఇదే.!



**పిఠాపురం:**ప్రస్తుతం ఏపీలో మరో ఎన్నికలు వచ్చాయి. ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు వచ్చే నెల 20న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈమొత్తం 5 స్థానాలు కూడా ఎమ్మెల్యే కోటా లోనే ఉన్న నేపథ్యంలో వైసీపీ దాదాపు ఈ పోటీ లోనూ ఉండకపోవచ్చన్న చర్చ సాగుతోంది. అయితే.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇదిలా వుంటే.. 5 స్థానాల్లో ఒకటి ఇప్పటికే జనసేనకు రిజర్వ్ అయింది. ఈ సీటు నుంచి జనసేన పార్టీ నాయకుడు నాగబాబు పోటీ చేయడం ఖాయ ంగా మారింది.గతంలోనే నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు చెప్పిన దరిమిలా.. ఇప్పు డు వచ్చిన ఎమ్మెల్సీలలో ఒకటి జనసేనకు కేటాయించనున్నారు. ఇక, మిగిలిన నాలుగు స్థానాల్లో ఎవరు బరిలో ఉంటారన్నది ఆసక్తిగా మారింది. ఇతరుల మాట ఎలా ఉన్నప్పటికీ.. కీలకమైన ఇద్దరు నాయకులు మాత్రం ఎదురు చూస్తున్నారు. ఒకరు మైలవరం టికెట్‌ను గత ఎన్నికల్లో త్యాగం చేసిన దేవినేని ఉమా మహేశ్వరరావు. మరొకరు.. పిఠాపురం టికెట్‌ను వదులుకున్న వర్మ.ఈ ఇద్దరికీ చంద్రబాబు బలమైన హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే.. రోజులు, వారాలు.. నెలలు గడుస్తున్నా. వీరికి ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వచ్చిన అవకాశం మేరకు దేవినేనికి ఒక సీటు రిజర్వ్ చేశారన్న చర్చ తెరమీదికి వచ్చింది. ఇక, కీలకమైన వర్మ పరిస్థితి ఏంటనేది మరో ఆసక్తికర అంశం. ఆయన పిఠాపురం నుంచి పోటీకి సిద్ధమైన తర్వాత.. చంద్రబాబు సూచనల మేరకు ఆయన వదులుకున్నారు.అంతేకాదు.. పవన్ కల్యాణ్ విజయానికి కూడా వర్మ కృషి చేశారు. కానీ, ఇప్పుడున్న పరిస్థితిలో ఇప్పటి వరకు వర్మకు అవకాశం దక్కలేదు. దీంతో తాజాగా అయినా.. ఆయనకు అవకాశం చిక్కుతుందా? లేక.. పిఠాపురంలో అధికార ఆధిపత్యం పోరు పెరుగుతుందన్న సూచనల నేపథ్యంలో వెనక్కి తగ్గుతారా? అనేది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎమ్మెల్సీ సీటు దక్కకపోతే.. మరో ఏడాది పాటు ఎదురు చూడక తప్పదని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# పర్యాటకులకు నెహ్రూ జూపార్క్ షాక్..



**హైదరాబాద్:**హైదరాబాద్ లోని నెహ్రూ జూపార్క్ పర్యాటకలకు భారీ షాక్ ఇవ్వనుంది. జూ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ 13వ గవర్నింగ్ బాడీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మార్చి 1వ తేదీన నుంచి జూ పార్క్ లో అన్ని రకాల టికెట్ ధరలను పెంచానున్నట్టు ప్రకటించారు.టికెట్ రేట్లు పెంపు..గతంలో పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.45గా ఎంట్రీ టికెట్ ఉండేది. మార్చి 1 నుంచి పెద్దలకు రూ.100, పిల్లలకు రూ.50 చొప్పున వసూలు చేయనున్నారు. అలానే ఫోటో కెమెరా అనుమతికి రూ.150, వీడియో కెమెరాకు రూ.2500, కమర్షియల్ మూవీ షూటింగ్ కోసం రూ.10 వేలు ఛార్జి చేయనున్నట్టు స్పష్టం చేశారు. ట్రైన్ రైడ్ 20 నిమిషాలకు పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.40లుగా నిర్ణయించారు.ఇక బ్యాటరీ ఆపరేటెడ్ అయితే పెద్దలకు రూ.120, పిల్లలకు రూ.70 చొప్పున వసూలు చేయనున్నారు. సఫారి పార్కు డ్రైవ్ సీఎన్‌జీ బస్ 20 నిమిషాలకు ఏసీ రూ.150, నాన్ ఏసీ రూ.100 చొప్పున వసూలు చేయనున్నారు. 11 సీట్లు గల న్యూ బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్‌లో 60 నిమిషాలపాటు షికారు చేస్తే రూ.3,000, 14 సీట్ల బీఓవీ ఎక్స్‌క్లూజివ్ వాహనంలో కలియ తిరిగితే రూ.4,000 వసూలు చేస్తారు.అంతే కాకుండా నెహ్రూ జూ పార్క్‌లోని పార్కింగ్ ఫీజు కూడా పెంచారు. సైకిల్‌కు రూ.10, బైక్‌కు రూ.30, ఆటోకు రూ.80, కారు/జీప్ రూ.100 వసూలు చేయనున్నారు. టెంపో, తుఫాన్ వాహనానికి రూ.150, 21 సీట్లు ఉన్న మినీ బస్సుకు రూ.200, 21 సీట్లు పైగా ఉన్న బస్సుకు రూ.300 చొప్పున పార్కింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు.

# హరహర మహాదేవ.. ఆలయాలకు పోటెత్తిన భక్తజనం.. తెలంగాణాలో మహా శివరాత్రి వేడుకలు ఇలా!

**వేములవాడ :**తెలంగాణ రాష్ట్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రాలు అన్ని శివనామస్మరణతో మారుమ్రోగి పోతున్నాయి. ఇటు తెలంగాణ రాష్ట్రంలోనూ శివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తజనం ఆలయాలలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు.వేములవాడలో పోటెత్తిన భక్తులురాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లక్షలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. దీనికోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం స్వామివారి దర్శనానికి ఐదు గంటల సమయం పడుతుంది. . నిన్న రాత్రి వేములవాడలో కన్నుల పండుగగా మహా శివరాత్రి జాతర ప్రారంభం అయింది. విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాన్ని విశేషంగా ముస్తాబు చేశారు.ఈరోజు తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయం వద్ద కిటకిటలాడుతున్నారు.ఇటు హన్మకొండలోని వేయి స్తంభాల దేవాలయంలోనూ ఈరోజు తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుగుతున్నాయి. లక్షలాదిగా భక్తులు నేడు హనుమకొండలోని వేయి స్తంభాల దేవాలయంలో ఉన్న రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దాదాపు 2 కిలో మీటర్ల మేర స్వామివారిని దర్శించుకోవటం కోసం బారులు తీరారు. వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వరుడిని దర్శించుకోవటం కోసం దాదాపు 2 గంటల సమయం పడుతుంది.



రామప్ప ఆలాయంలో శివరాత్రి వేడుకలుప్రపంచ వారసత్వ సంపదగా వెలుగొందుతున్న ములుగు జిల్లా రామప్ప రామలింగేశ్వర స్వామివారి దేవాలయం లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహిస్తున్నారు.సాయంత్రం రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా మహా శివరాత్రిఇక మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు గూడెం, లక్షెట్టిపేట చెన్నూరు గోదావరి నది తీరాలలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. వేలాల మల్లికార్జున స్వామి ఆలయం బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయం ,కత్తెరసాల మల్లన్న ఆలయాలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. మరోవైపు మహాశివరాత్రి పర్వదినాన కూసుమంచి గణపేశ్వరాలయం, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర ఆలయం పెనుబల్లి మండలం నీలాద్రిశ్వర స్వామి ఆలయం మధురలో ఉన్న మృత్యుంజయశ్వర స్వామి ఆలయం ఇలా ప్రముఖ శివాలయాలు అన్నింటిలోనూ భక్తులు పోటెత్తారు.

# మహాశివరాత్రి వేడుకల్లో అపశృతి... గోదావరిలో ఐదుగురు గల్లంతు



**గోదావరి జిలా:**దేశ వ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లోనూ తెల్లవారుజాము నుంచే ప్రజలు శైవ క్షేత్రాలకు క్యూ కడుతున్నారు. ప్రత్యేక పూజలు చేస్తూ శివయ్యని దర్శించుకు ంటున్నా రు. ఈ క్రమంలోనే శివ నామస్మ రణతో ఆల యాలు అన్నీ మార్మోగుతున్నాయి. అయితే మ హాశివరాత్రి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. స్నానానికి దిగి ఐదుగురు యువకులు గల్లంతు కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడి వద్ద ఈ విషాద ఘటన జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నదిలో స్నానానికి వెళ్లారు ఐదుగురు యువకులు. అయితే లోతు ఉన్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారంతా మునిగిపోయినట్టుగా భావిస్తున్నారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు..ప్రారంభించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రంగంలోకి 'మార్కోస్', నేడు రెస్క్యూ ఆపరేషన్లో కీలకదశ!

**శ్రీశైలం:**శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాదం జరిగి నాలుగు రోజులు గడిచిపోయినా, సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది జాడ ఇంతవరకు తెలియలేదు. ఈనెల 22వ తేదీన టన్నెల్ ప్రమాదం జరిగిన నాటి నుంచి గత నాలుగు రోజులుగా 8 మంది కార్మికులు లోపలే చిక్కుకునిపోయారు. ప్రస్తుతం కొనసాగుతున్నప్పటికీ ఇప్పటి వరకు వీరి జాడ దొరకలేదు.టన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద ప్రతికూల పరిస్థితిటన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద పరిస్థితి అర్థం కాకుండా ఉండటంతో దీనిని అంచనా వేయడానికి 34 మందితో కూడిన సైన్యం, ఎన్డిఆర్ఎఫ్ ల ప్రత్యేక బృందం నిన్న సొరంగంలోకి వెళ్ళింది. ప్రస్తుతం అక్కడ తక్షణ సహాయక చర్యలకు పరిస్థితులు అనుకూలంగా లేనట్టు వారు అంచనా వేశారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ను కదిలిస్తే టన్నెల్ కూలిపోయే ప్రమాదం ఉందని వారు చెప్పినట్టుగా తెలుస్తుంది.చివరి 40 మీటర్లు సహాయక చర్యలకు సవాల్ముఖ్యంగా 13.85 కిలోమీటర్ల పొడవైన సొరంగంలో చివరి 40 మీటర్లు సహాయక చర్యలకు సవాల్ గా మారింది. టన్నెల్లో 15 అడుగుల ఎత్తులో పదివేల క్యూబిక్ మీటర్ల మీద బురద పేరుకుపోయిందని ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు. దీంతో ఆ బురదను బయటకు తీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దట్టమైన చీకటితో పాటు గాలి కూడా లేకపోవడంతో అక్కడ సహాయక చర్యలకు



ఇబ్బంది నెలకొంది.రంగంలోకి మార్కోస్అధునాతన కెమెరాలను, పరికరాలను ఉపయోగించడానికి అవకాశం లేకుండా ఉంది. దీంతో కార్మికుల కోసం నేడు ఆపరేషన్ చేపట్టనున్నారు. నేల మీదైనా, నీటి మీదైనా, ఆకాశంలోనైనా, ఎక్కడైనా ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సహాయక చర్యలకు దిగే సత్తా ఉన్న ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ సభ్యులని మార్కోస్ అని పిలుస్తారు. కార్గిల్ తో పాటు కాశ్మీర్ తదితర ప్రాంతాలలో ప్రతికూల పరిస్థితులలోనూ ఫలితాలను సాధించిన చరిత్ర మార్కోస్ టీంకు ఉంది.మార్కోస్ తో పాటు బీఆర్వో టీం కూడామార్కోస్ తో పాటు బోర్డర్ రోడ్డు ఆర్గనైజేషన్ టీం కూడా సొరంగంలో చిక్కుకున్న వారి కోసం రంగంలోకి దిగుతుంది .గుట్టలు, పర్వత ప్రాంతాలు, సొరంగాల నిర్మాణాలు నిర్వహణ రికార్డ్ బీఆర్వో కు ఉంది. ఈ రోజు అత్యంత కీలకమైన రెస్క్యూ ఆపరేషన్ జరుపుతున్నారు. దీని కోసం మార్కోస్ టీం రంగంలోకి దిగింది.

# స్కూళ్లకు వరుసగా మరో రోజు సెలవు

**గోదావరి:**స్కూల్లకు మరో రోజు సెలవు ప్రకటించారు. రేపు (గురువారం) రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రాడ్యుయే ట్ .. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ రోజున ప్రభుత్వ ఉద్యోగులకు ఆప్షనల్ సెలవు ప్రకటించారు. పోలింగ్ జరిగే జిల్లాల్లో ప్రభుత్వ స్కూళ్ల సెలవు పైన స్పష్టత ఇచ్చా రు. తాజాగా ప్రయివేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని అన్ని స్కూళ్లకు విద్యా శాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. దీంతో, ఎన్నికలు జరిగే జిల్లాల్లో రేపు అన్ని రకాల పాఠశాలలకు సెలవు ప్రకటించారు.ఏపీలో ఏడు జిల్లాల్లో రేపు (గురువారం) ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ జరగనుంది. అదే విధంగా ఉభయ గోదావరితో పాటుగాఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాలో



పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలు జరగను న్నాయి. ఇక, ఇప్పటికే ఎన్నికల సంఘ ం పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల సిబ్బంది ఈసీ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకుం టున్నా రు. పోలింగ్ సామాగ్రి, భద్రత చర్యల పైన ఎన్నికల అధికా రులు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ సారి ఎన్నికలు పోటీలో ఉన్న వారికి ప్రతి ష్ఠాత్మకంగా మారటం పోలింగ్ ఆసక్తి కరంగా మారుతోంది.స్కూల్స్ లో తెలుగు తప్పనిసరి.. తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం.. ఉత్తర్వులు!పోలింగ్ లో పాల్గొనే ప్రయివేటు సంస్థల ఉద్యోగులకు వెసులుబాటు కల్పించాలని సంస్థల యాజ మాన్యాలకు ఎన్నికల అధికారులు సూచన చేసారు. ఓటు వేసుకునేందుకు సమయం ఇవ్వాలని స్పష్టం చేసారు. ఇక, పలు ప్రాంతాల్లో పాఠశాలల్లోనూ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. దీంతో, ఈ రోజు శివరాత్రి.. రేపు ఎమ్మెల్సీ పోలింగ్ ఉండటంతో ముంద స్తుగానే పాఠశాలలకు సెలవు ఖరా రు చేసారు. కాగా, ప్రయివేటు విద్యా సంస్థల విషయంలో కొంత సస్పెన్స్ కొనసాగింది. తాజాగా ఎన్నికల అధికారుల సూచన మేరకు జిల్లా కలెక్టర్లు సెలవు పైన విద్యా శాఖ అధికారులకు స్పష్టత ఇచ్చారు. దీంతో.. విద్యా శాఖ ఆధికారుల ఆదే శాలతో ప్రయివేటు విద్యా సంస్థలకు పేరెంట్స్ కు సెలవు గురించి మెసేజ్ లు పంపుతున్నారు.

# జీవీ రెడ్డి రీ ఎంట్రీ- బిగ్ ఆఫర్..


**హైదరాబాద్ :**టీడీపీలో జీవీ రెడ్డి ఎపిసోడ్ వివాదంగా మారింది. జీవీ రెడ్డి రాజీనామాతో పార్టీ కేడర్ అంతా ఒక్కటి అయింది. టీడీపీ నాయకత్వాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వేలాది పోస్టింగ్స్ జీవీ రెడ్డికి మద్దతుగా వచ్చాయి. పార్టీ ఇలాంటి వారిని వదులుకోవద్దంటూ కేడర్ నినదించింది. చంద్రబాబు, లోకేష్ తమ వైఖరి మార్చుకోవాలని సూచనలు చేసారు. జీవీ రెడ్డి విషయంలో పునరాలోచన చేయా లని డిమాండ్ చేసారు. ఈ సమయంలో జీవీ రెడ్డి పైన టీడీపీ నాయకత్వం కొత్త ఆలోచన చేస్తున్న ట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. మరో ముఖ్య పదవి ఇచ్చేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది.జీవీ రెడ్డి రాజీనామాతోకూటమి ప్రభుత్వం లో ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి తాజాగా తన పదవితో పాటుగా టీడీపీకి రాజీ నామా చేసారు. ఫైబర్ నెట్ లో చోటు చేసుకున్న పరిణామాలు.. అక్కడ ఐఏఎస్ అధికారి తన నిర్ణయాలను అమలు చేయకపోవటం పైన జీవీ రెడ్డి మీడియా సమక్షంలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ వ్యవహారాన్ని పార్టీ నాయకత్వం సీరియస్ గా తీసుకుంది. అంతర్గతంగా చర్చించాల్సిన అంశా లను ప్రభుత్వానికి డామేజ్ చేసే విధంగా ఓపెన్ గా మాట్లాడటం పైన మందలించినట్లు సమా చారం. దీంతో, జీవీ రెడ్డి తన పదవితో పాటుగా పార్టీకి రాజీనామా చేసారు. తాను భవిష్యత్ లో ఒక




ఏ పార్టీలో చేరనని జీవీ రెడ్డి స్పష్టం చేసారు.జీవీ రెడ్డి రాజీనామా పైన టీడీపీ కేడర్ స్పంది ంచింది. జీవీ రెడ్డి రాజీనామాకు ఆమో దించటం పైన కేడర్ ముక్తకంఠం తో ఖండించింది. చంద్ర బాబు, లోకేష్ ను పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేది కగా ప్రశ్నించారు. పార్టీ కోసం పని చేసే నేత లు, కేడర్ కంటే అధి కారులకే ప్రాధా న్యత ఇస్తారా అంటూ నిల దీసారు. ఆత్మగౌరవం కోసమే జీవీ రెడ్డి రాజీనామా చేసారంటూ.. ఆయనకు మద్దతుగా నిలిచారు. జీవీ రెడ్డిని వెంటనే పార్టీలోకి తీసుకోవాలన్న డిమాండ్ చేసారు. అధికారంలో లేనప్పుడే పార్టీ కోసం పోరాడిన వ్యక్తి.. ఇప్పుడు రాజీనామా చేయడంపై టీడీపీ పెద్దలే సమీక్ష చేసుకోవాలని చురకలు అంటించారు.తాజా ఆఫర్గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ నాయకత్వం పైన కేడర్ ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయ టంతో ఇప్పుడు పార్టీ పునరాలోచనలో పడినట్లు సమాచారం. కేడర్ ఆగ్రహాన్ని తగ్గించేందుకు పార్టీ ముఖ్యులు ఇప్పటికే జీవీ రెడ్డితో టచ్ లోకి వెళ్లినట్లు టీడీపీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. తిరిగి పార్టీ లో యాక్టివ్ కావాలని కోరుతున్నారు. పార్టీ కేడర్ ఈ స్థాయిలో మద్దతుగా నిలుస్తున్న జీవీ రెడ్డికి కీలక పదవి ఇవ్వాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చినట్లు తెలుస్తోంది. జీవీ రెడ్డి తిరిగి పార్టీలో యాక్టివ్ అయితే.. ఆయనకు ఎమ్మెల్సీ గా అవకాశం ఇస్తారని ముఖ్య నేతల్లో చర్చ జరుగుతోంది. ఫైబర్ నెట్ పదవి మరో యువ నేతకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో, ఇప్పుడు జీవీ రెడ్డి పార్టీ నేతల ప్రతిపాదన పైన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు... జీవీ రెడ్డి ఎపిసోడ్ లో ఎలాంటి కరంగా మారుతోంది.

# ఐటీ ఉద్యోగుల్లో లివర్ ఇష్యూస్.. ఎంత ఎక్కువో చెప్పిన తాజా సర్వే

**హైదరాబాద్ :**హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయ విద్యార్థులు తాజాగా నిర్వహించిన ఒక సర్వే షాకింగ్ ఫలితాల్ని వెల్లడించటమే కాదు.. ఐటీ ఉద్యోగులకు ఒకలాంటి హెచ్చరికను చేసిందని చెప్పాలి. గంటల కొద్దీ ఆఫీసుల్లో సీట్లను వదలకుండా కూర్చోవటం.. విరామం లేకుండా పది.. పన్నెండు గంటలు పని చేయటంతో పాటు తీవ్రమైన ఒత్తిడి కారణంగా ఉద్యోగులకు ఊబకాయం మాత్రమే కాదు లివర్ (కాలేయం) సమస్యలు వస్తున్న విషయాన్ని గుర్తించారు.అది కూడా భారీగా.హెచ్ సీయూ పరిశోధకులు చేపట్టిన ఈ సర్వే ఫలితాలు ఆందోళనకు గురి చేసేలా.. ఐటీ ఉద్యోగులు తక్షణం తమ ఆరోగ్యం మీద ఫోకస్ చేయాల్సిన అవసరాన్ని చెప్పకనే చెప్పేశాయని చెప్పాలి. హెచ్ సీయూలోని మెడికల్ సైన్సెస్ విభాగం ప్రొఫెసర్లు కల్యాంకర్ మహదేశ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ అనిత.. రీసెర్చ్ స్కాలర్ భార్గవ్.. నందిత ప్రమోద్ లు ఏడాది పాటు నిర్వహించిన ఈ రీసెర్చ్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి.ఐటీ ఉద్యోగుల్ని కలుసుకొని వారిని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తీసుకెళ్లి



పరీక్షలు చేయించారు. ఇలా టెస్టులు చేయించిన వారిలో 84 శాతం మందికి మెటాబాలిక్ డిస్ ఫంక్షన్ అసోసియేటెడ్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉందన్న విషయం వెల్లడైంది. దీనికి ఐటీ ఉద్యోగుల జీవనశైలి.. పని ఒత్తిడితోపాటు.. వారి ఆహారం కూడా ఒక కారణంగా తేల్చారు. ఐటీ ఉద్యోగులు తీసుకునే ఆహారంలో అధిక క్యాలరీలతో పాటు తియ్యటి శీతల పానీయాలు ఉండటం.. శారీరక శ్రమ లేకపోవటంతోనే ఊబకాయం.. లివర్ సమస్యలు వస్తున్నట్లుగా గుర్తించారు.2023 జూన్ నుంచి 2024 జూన్ వరకు 3450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. వైద్య పరీక్షలు చేయించుకున్న ఐటీ ఉద్యోగుల్లో 84 శాతం మంది ఊబకాయం.. ఫ్యాటీలివర్ తో పాటు ఇతర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఇందులో ఐదు శాతం మందికి కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోయింది. 71 శాతం యువకుల్లోనూ ఊబకాయం ఎక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు. 34 శాతం మందిలో జీర్ణక్రియ అపసవ్యంగా ఉందని.. ఆహారం తక్కువగా తీసుకుంటునన అజీర్ణం సమస్య వీరిని వేధిస్తోందని.. దీనికి తోడు 10 శాతం మంది షుగర్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లుగా తేల్చారు. సో.. ఐటీ ఉద్యోగులే కాదు.. ఇతర రంగాల్లో పని చేసే వారు సైతం తాము తీసుకునే ఆహారం.. పని మీద కాస్త ఫోకస్ చేసి.. ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది

# లైన్లోకి బీజేపీ.. కాకా పట్టేస్తున్నారు.. !

**ఉత్తరాంధ్ర :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బీజేపీ తాజాగా మరోసారి యాక్టివ్ అయింది. నిన్నటి వరకు మౌనంగా ఉన్న నాయకులు.. ఇప్పుడు లైన్లోకి వచ్చేశారు. సార్.. ఏం చేస్తున్నారు? అంటూ.. సీనియర్ నాయకులను లైన్లోకి తెచ్చుకుంటున్నారు.దీనికి కారణం.. తాజాగా ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడమే. ఇది బయటకు వచ్చిన తర్వాత.. బీజేపీ నేతల ఫోన్లు మోగుతున్నాయి.మొత్తం 5 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. సమయం కూడా చాలా చాలా తక్కువగా ఉంది. పైగా.. ఈలోగా.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం కూడా ఉంది. దీంతో మరింత తక్కువ సమయం లోనే నేతలను ఎంపిక చేయాల్సి ఉండడంతో నేతలు ఖంగారు పడుతున్నారు. పైగా.. కూటమి సర్కారు లోని మెజారిటీ స్థానాలు టీడీపీ చేతిలో ఉన్న నేపథ్యంలో ఇప్పుడు ప్రకటించిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో 3 స్థానాలను ఖచ్చితంగా ఆ పార్టీ తీసుకుంది.ఇక, మిగిలిన రెండు స్థానాల్లో 1 జనసేన తీసుకోవడం ఖాయం. సో.. మిగిలిన 1 స్థానమైనా బీజేపీ దక్కే అవకాశం ఉంటుంది. కానీ, ఇద్దరు కీలక నాయకులు ఈ సారి మండలిలో అధ్యక్షా అనేందుకు రెడీ అయ్యారు. వీరిలో ఒకరు రాష్ట్రస్థాయిలో పార్టీని నడిపిన నాయకుడు కాగా.. మరొకరు ఉత్తరాంధ్రకు చెందిన మాజీ ఎమ్మెల్సీ. ఈ ఇద్దరికీ ఆర్ ఎస్ ఎస్తోనూ బలమైన బంధం ఉంది. గతంలోనూ ఎమ్మెల్సీలుగా చేసిన అనుభవం కూడా ఉందిఈ నేపథ్యంలో ఇద్దరు నాయకులు కూడా.. బీజేపీ సీనియర్లు నుంచి ఎంపీల వరకు కాకా పడుతున్నట్టు తెలిసింది. అంతేకాదు.. మరొక నాయకుడికి జాతీయ పార్టీ నాయకులతో సత్సంబంధాలు ఉన్న నేపథ్యం లో అక్కడ నుంచి నరుక్కొస్తున్నారని ప్రచారం జరుగుతోంది. సో..



దీనిని బట్టి.. ఆ ఇద్దరికి ఎవరికి టికెట్ దక్కుతుందో చూడాలి. మరోవైపు.. టీడీపీ నాయకులు 4 స్థానాలు తమవేనని.. ఒకటి మాత్రమే జనసేనకు ఇస్తున్నామని చెబుతున్నారు.

# బంగ్లాకు పెను ప్రమాదం పొంచి ఉందా? ఆ దేశ ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు



**బంగ్లాదేశ్ :**అనూహ్యరీతిలో బంగ్లాదేశ్ లో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల గురించి తెలిసిందే. మైనార్టీ వర్గాలపై పెద్ద ఎత్తున దాడులకు పాల్పడటం.. భారత వ్యతిరేకత అంత కంతకూ ఎక్కువైపోవటమే కాదు.. హసీనా సారథ్యంలోని అవామీ లీగ్ శ్రేణుల్ని టార్గెట్ చేసుకొని మరీ ప్రతీకార దాడులు.. విధ్వంస కార్యకలాపాలు జరుగుతున్న వైనంపై పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా తాజాగా ఆ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.బంగ్లాదేశ్ లోని రాజకీయ పార్టీలను ఉద్దేస్తూ.. రాజకీయ నేతలు తమలో తాము పోట్లాడుకోవద్దని.. ఈ అంతర్గత పోరు దేశ సార్వభౌమత్వానికి పెనుముప్పు కలిగిస్తుందంటూ వ్యాఖ్యానిం చారు. దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని.. నేరస్థులు దీన్ని అనుకూలంగా మలుచుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. దేశంలో శాంతిభద్రతల క్షీణతకు కొన్ని కారణాలు ఉన్నట్లుగా పేర్కొన్న ఆయన.. 'మనమంతా గొడవల్లో నిమగ్నమై ఉన్నాం. మనలో మనమే పోట్లాడుకుంటున్నాం. విభేదాల్ని పక్కన పెట్టకు ండా అనవసర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం.. ఘర్షణలకు దిగటం ద్వారా దేశ స్వాతంత్ర్యం.. సార్వభౌమాధికారం ప్రమాదంలో పడుతుంది. ఇలాంటి పరిస్థితులను దుండగులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు" అని పేర్కొన్నారు. బంగ్లాదేశీయులంతా ఐక్యంగా ఉండి దేశాన్ని కాపాడుకోవాలన్న ఆయన.. తాను ఈ విషయాన్ని మళ్లీ.. మళ్లీ హెచ్చరిస్తున్నానని పేర్కొన్నారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నోటి నుంచి షాకింగ్ వ్యాఖ్యలు వచ్చాయి. తానిప్పుడే హెచ్చరిస్తున్నాని.. ఆ తర్వాత తాను అప్రమత్తం ఎందుకు చేయలేదని తనను భవిష్యత్తులో అనొద్దంటూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తనకు ఎలాంటి వ్యక్తిగత ఆశలు.. ఆశయాలు లేవన్న ఆర్మీ చీఫ్.. 'దేశాన్ని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురా వాలనుకుంటున్నాను. ఆ పై విశ్రాంతి తీసుకుంటా. సైన్యం సైతం తమ బ్యారక్ లకు వెళ్లిపోతుంది. దేశంలో ఎన్నికల నిర్వహణకు 18నెలలు పడుతుందని గతంలోనే చెప్పా. ఇప్పుడు అలాంటి పరిస్థితుల్లోనే ఉన్నాం' అని పేర్కొన్నారు. మరి.. తమ దేశ ఆర్మీచీఫ్ చేసిన హెచ్చరికను బంగ్లాదేశ్ నేతలు ఏ మాత్రం సీరియస్ గా తీసుకుంటారో చూడాలి.

# ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ ఫలితం మార్చేది వారేనా ?

**ఉత్తరాంధ్ర :**ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మరి కొద్ది గంటలలో జరగబో తున్నాయి. ప్రచారం మాత్రం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పీక్స్ లోకి వెళ్ళింది. సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ 6 ఏళ్ల పదవీ కాలం పూర్తి చేసుకుని మరో చాన్స్ కోరుకుంటున్నారు. ఆయనకు టీడీపీ కూటమి మద్దతు ప్రకటించింది. దాంతో గట్టిగానే పోటీలో ఉన్నారు.ఇక రెండు సార్లు ఎమ్మె ల్సీగా పనిచేసిన గాదే శ్రీనివాస నాయుడుని తక్కువ అంచనా వేయడానికి లేదు. బలమైన సామాజిక వర్గం నేపథ్యం ఆయనకు ఉంది. దాంతో పాటు గతంలో పనిచేసిన అనుభవం ఎన్నికల వ్యూహాలు ఉండనే ఉన్నాయి. ఆయనకు బీజేపీ మొదట్లో మద్దతు ఇచ్చింది. కానీ ఇపుడు కూటమి పార్టీలు రఘువర్మకే సపోర్టు అని అంటున్నాయి.అదే విధంగా ఈసారి ఒక మహిళా అభ్యర్ధిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో దూసుకుని పోయారు. ఆమె విజయగౌరి. యూటీఎఫ్ నుంచి ఆమె బరిలో ఉన్నారు. యూటీఎఫ్ అంటే వామపక్ష




అనుబంధ ఉద్యోగ సంస్థగా గుర్తింపు ఉంది. ఉత్తరాంధ్రాలో యూటీఎఫ్ ని బలం హెచ్చుగా ఉంటుంది అని చెబుతారు. ఒక్క ఓటూ పొల్లు పోనీయకుండా వేసుకునే నేర్పు ఓర్పు యూటీఎఫ్ కి ఉందని అంటారు.ఇక విజయగౌరికి ప్లస్ పాయింట్స్ ఏంటి అంటే ఆమె మహిళగా పోటీలో ఉండడం. ఆమె ప్రత్యర్ధులు అయిన రఘువర్మ గాదె శ్రీనివాసులునాయుడు ఇద్దరినీ ఉపాధ్యాయులు ఇప్పటికే చూసేశారు. వారి పనితీరు గురించి పూర్తి అవగాహన ఉంది. దాంతో విజయగౌరి ఫ్రెష్ అన్న ఆలోచనతో ఆమె ఏమి చేస్తుందో అన్న ఉత్కంఠతో ఒక చాన్స్ ఇస్తే మాత్రం ఆమె కొత్త ఎమ్మెల్సీ అవుతారు. ఇది ఆమెకు అనుకూలించే అంశం.అంతే కాకుండా విజయగౌరి ఉపాధ్యాయ ఉద్యమంలో చాలా ఎక్కువగా పాలొంటారు. ఆమె నాయకత్వ లక్షణాల గురించి అందరికీ తెలుసు. ఉత్తరాంధ్రాలో మొత్తం ఉపాధ్యాయ ఓట్లు 22 వేల 493 ఉంటే అందులో అత్యధిక శాతం మహిళా టీచర్లు ఉన్నారు. ఈ సెక్షన్ లో మొగ్గ కనుక ఆమె వైపు తిరిగితే మహిళా ఎమ్మెల్సీ మాకు కావాలని అనుకుంటే కచ్చితంగా ఆమెకే అవకాశాలు ఉంటాయని అంటున్నారు.ప్రస్తుతానికి చూస్తే ముగ్గురు అభ్యర్థుల మధ్య హోరా హోరీ పోరు ఉంది. వీరి వెనక మూడు బలమైన ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయి. అలా సాలిడ్ ఓట్లు వీరికి ఉన్నాయి.
అయితే వీరిలో ఎవరికి టీచర్లు పట్టం కడుతారు అన్నది చూడాలి రఘువర్మకు కూటమి మద్దతుగా నిలిస్తే విజయగౌరికి వైసీపీ మద్దతుగా ఉంటోందని ప్రచారం సాగుతోంది. దాంతో ఈ గెలుపు వెనక కూడా రాజకీయ సమీకరణలు లెక్కలు చాలానే ఉంటాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**వరంగల్: ఫిబ్రవరి. 26. :** వరంగల్ కరీమాబాద్ ఎస్ ఆర్ ఆర్ తోట దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం నందు శివపా ర్వతుల కళ్యాణం పాలకుర్తి ఆంజనేయ శర్మ. సుకుమార్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మా. రవి, ఊరుగొండ సతీష్,పూర్ణచందర్, బుధ రపు సాంబయ్య, కోదాటి సురేష్. రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బీసీలకు మద్దతు ప్రకటించాలి

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్**



**మిర్యాలగూడ డివిజన్ : ఫిబ్రవరి 26,** :తెలంగాణలో జరుగుచున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీలకతీతంగా బీసీ నిలబడ్డచోట టిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలకు అనుకూలమని బీసీల అభివృద్ధికి పాటు పడదామని పదేపదే చెప్పుకునే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ ,హరీష్ రావు ,కవిత వారి మాటపై నిలబడి బీసీలు పోటీ చేసిన చోట్ల పార్టీలకతీతంగా మద్దతు ప్రకటించాలని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో లేని పార్టీలు అన్నీ కూడా బీసీలకు సపోర్ట్ చేస్తూ పిలుపు నియ్యాలన్నారు. రెడ్లకు ఓటు వేయండని ప్రచారం చేసే ఏ పార్టీ నాయకులైన వారు బీసీ నాయకుడు ఎవ్వరైనా బీసీ ద్రోహిగానే గుర్తిస్తామన్నారు. ఇంత జరుగుచున్న ఇంకా రెడ్లకు వెలమలకు ఓట్లు వేయండని చెప్పటం నీచాతి నీచమైనటువంటి చర్యగా బీసీ సమాజం పరిగణిస్తుందని అన్నారు. ఏ పార్టీ తరఫున నిలబడిన బీసీకి మాత్రమే ఓటు వేయించాలని లేకపోతే వారిని బీసీ ద్రోహులు గానే సమాజం గుర్తిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలం గాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణ రాజు,రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్, విసిజేసి మిర్యా లగూడ కన్వీనర్ కోల సైదులు, జిల్లా నాయకులు శ్రీరాములు చారి తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో 10 వేల లీటర్ల మజ్జిగ పంపిణీ



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 26** సమాజసేవే పరమా వధిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాసవి క్లబ్ విజయం మహాశివరాత్రి సందర్భంగా పారమకొండ వద్ద పాండవుల గృహ సమీపంలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు కంకణం కట్టుకున్నారు. సుమారు పదివేల లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ విజయం అధ్యక్షులు కొలగోట్ల గోపాలరావు, మాధవరావు, గ్రంధి దుర్గాప్రసాద్, పూ సర్ల గోవిందరావు,సూతాపల్లి కళ్యాణ్,అవ్వా మంగరాజు,కోట నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న దుర్గం వెంకటేష్



**కౌటాల : ఫిబ్రవరి 26 :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటనలో భాగంగా, కౌటాల మండల కేంద్ర ంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమా వేశంలో చాలా మంది నాయకులు మండలంలో ఉన్న సమస్యలు, వారి సలహా సూచనలు ఆర్. ఎస్.పి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.అలాగే బిఆర్ఎస్ పార్టీ సిర్పూర్ టీ నియోజకవర్గ నాయకులు దుర్గం వెంకటేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆర్ ఎస్ పి ఆధ్వర్యంలోనే నడు స్తూ ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని కష్టపడి పనిచేస్తూ పార్టీ క్యాడర్ ని బలపరచడమే లక్ష్యంగా పెట్టుకొని, స్థానిక సంస్థల ఎన్నికలో ప్రతి ఒక్కరు గెలుపొందే విధంగా కృషి చేస్తామన్నారు.

## సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన పోత్కపల్లి ఎస్సై రమేష్



**ఓదెల : ఫిబ్రవరి 26 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని మహాశివరాత్రి సందర్భంగా, శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన భక్తునికి అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి కింద పడిపోవడంతో, ఓదెల ఆలయం వద్ద విధులు నిర్వహిస్తున్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మరియు పోలీస్ సిబ్బంది గమనించి, సిపిఆర్ చేసి తమ పోలీస్ వాహా న ంలో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలిం చి నారు. గుండె పోటు వచ్చిన వ్యక్తి పేరు,ఓర్సు శ్రీనివాస్, తండ్రి పేరు, బుచ్చయ్య, వయసు 42 సంవత్సరాలు, కులం వడ్డెర, చల్లూరు, వీణవంక మండలం అని తెలిసినది. ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడంగా ఉందని డాక్టర్లు తెలియజేశారు. ఎస్సై, పోలీస్,సిబ్బందిని ప్రాణాలు కాపాడినందుకు ప్రజలు అభినందిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను అతిక్రమించి భారీ మొత్తంలో విక్రయిస్తున్న మద్యం పట్టివేత





**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 26**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం గూడెం గ్రామం నందు భారీ మొత్తంలో పోలీసులు మద్యం స్వాధీన పరుచుకున్నారు. కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం బుధవారం రోజు చింతలమానే పల్లి పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ మంగళవారం రోజున వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు, కాగజ్నగర్ డి.ఎస్.పి బి.రామానుజం పర్యవేక్షణలో కౌటాల సిఐ ముత్యం రమేష్, చింతలమానేపల్లి ఎస్ఐ నరేష్ , బెజ్జూర్ ఎస్ఐ కే ప్రవీణ్ మరియు కౌటల ఎస్ఐ ఎన్ మధుకర్ లు గూడెం గ్రామంలో రైడ్ చేయగా గూడెం గ్రామంలో గల శ్రీనిధి వైన్ షాప్ ఓనర్ అయిన కోడిపక సత్యనారాయణ ఏ సంతోష్ అనే వ్యక్తి, ప్రస్తుతం తెలంగాణలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ఉన్నందున కోడ్ నిబంధనల ప్రకారం వైన్ షాప్ బంధు ఉండడంవల్ల, వైన్ షాప్ తెచ్చిన మద్యమును అక్రమంగా వైన్ షాప్ పక్క రూములో నిల్వ ఉంచి తన షాపులో పనిచేస్తున్న వ్యక్తి అయిన గూడెం గ్రామం కు చెందిన కంపరి అంజన్న తో నిబంధనలకు అతిక్రమించి మద్యాన్ని అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది. పంచుల సమక్షంలో మద్యాన్ని సీజ్ చేసి అతని దగ్గర మొత్తం ఇరవైలక్షల ఇరువై నాలుగు వేల నూట అరువై (2024160 /-) రూపాయలు విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగింది. అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు వ్యక్తులు, 01) రామగిరి. శంకర్ వద్ద 98,400 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది 02) కుశతురివారి ఆకాశ వద్ద 19,200 /-రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది 03) సంతోష్ జైస్వాల్ వద్ద 9,130 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది, మొత్తం గ్రామం లో 21,50,890 /- రూపాయల మద్యం స్వాధీనం చేసుకొనినది. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా అక్రమ లాభార్జన కొరకు మద్యం అమ్మిన వ్యక్తులు మరియు మద్యం షాప్ ఓనర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయనైనది, ఎవరైనా ఎలక్షన్ నిబంధనలను అతిక్రమించి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారుఇంతటి భారీ మద్యం ను స్వాధీనపర్చుకోవడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐ మను, కానిస్టేబుల్స్ విజయ్, తిరుపతి , హెడ్ కానిస్టేబుల్స్ దినకర్ , మహేష్ , ఆనంద్ మరియు టీజీఎస్పి సిబ్బందిని, పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు.


# గూడెం లో అక్రమంగా నిల్వ ఉంచిన 21లక్షల విలువైన మద్యం సీజ్, ముగ్గిరి పై కేసు నమోదు



**చింతల మానేపల్లి ఫిబ్రవరి 26,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండల పరిధిలోని గూడెం గ్రామంలో అక్రమంగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన మద్యాన్ని మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీసస్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాముసుజన్ దీనికి సంబంధించి వివరాలు వెల్లడించారు. గూడెం గ్రామంలో బెల్ట్ షాప్ లలో పల్లు ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఎన్నికల కోసం పెద్ద ఎత్తున మద్యాన్ని నిల్వ ఉంచినట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారని పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రామగిరి శంకర్ వద్ద 98,400 / ,2) కుశతురివారి ఆకాశ వద్ద 19,200,3) సంతోష్ జై స్వాల్ వద్ద 9,130, రూపాయల మద్య స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు మొత్తం గ్రామంలో 21,50,890 రూపాయల విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా ఆక్రమ లాభార్జన కొరకు మద్యం అమ్మిన వ్యక్తులు మరియు మద్యం షాప్ ఓనర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా ఎలక్షన్ నిబంధనలను అతిక్రమించి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఇంతటి భారీ మద్యం ను స్వాధీనపర్చుకోవడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐ మను, కానిస్టేబుల్స్ విజయ్, తిరుపతి హెడ్ కానిస్టిటుల్స్ దినకర్. మహేష్, ఆనంద్ మరియు టీజీఎస్పీ సిబ్బందిని, పోలీస్ అధికారులను ఎస్పీ గ అభినందించినారు.

ఈ దాడిలో రూ.19.38లక్షల విలువైన 730 హేవార్డ్స్ 5000 మద్యం బాటిళ్లను,కింగ్ ఫిషర్ బీర్ లు 100 బాటిల్ లు,రాయల్ స్టాక్ 100బాటిల్ లు, ఐకోనోగ్ బాటిల్ 24,రాయల్ చాలెంజ్ 120 బాటిల్ లు,ఆఫీసర్ ఛాయిస్ 250 ఫుల్ బాటిల్ లు,ఆఫీసర్ ఛాయిస్ 40 బాటిల్,అమెరికన్ ప్రైడ్40 బాటిల్ లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. ముగ్గురి పై కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా మద్యం నిల్వ చేసినా, విక్రయించినా, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. సమావేశంలో సీఐ ముత్యం రమేష్ ,చింతల మానేపల్లి ఎస్సై నరేష్ ,కౌటాల ఎస్సై మధుకర్, బెజ్జూర్ ఎస్ఐ ప్రవీణ్ ఉన్నారు.

# ఐ బ్రోస్ థ్రెడ్డింగ్ చేయిస్తున్నారా? అయితే ఈ షాకింగ్ న్యూస్ మీ కోసమే!



చాలామంది మహిళలు ఐబ్రోస్ థ్రెడ్డింగ్ చేయిస్తూ ఉంటారు. అయితే ఐబ్రోస్ థ్రెడ్డింగ్ చేయించి ఒక మంచి షేప్ లో ఉంటే అందంగా ఉంటుందని మహిళలు భావిస్తారు. అయితే కనుబొమ్మలను థ్రెడ్డింగ్ చేయించడం అనర్థాలకు దారి తీస్తుందని చెబుతున్నారు. కనుబొమ్మలను థ్రెడ్డింగ్ చేయించడం వల్ల కళ్లపై ఉన్న సున్నితమైన చర్మానికి చిరాకు కలుగుతుందని. కొంత మం దిలో కనుబొమ్మల వద్ద ఎర్రగా మారుతుందని, అసౌకర్యం కలు గుతుందని చెబుతున్నారు.ఐ బ్రోస్ చేయించుకునే ఈ ప్రమా దంకనుబొమ్మ ప్రాంతం చుట్టూ సున్నితమైన చర్మం ఉండడం వల్ల కనుబొమ్మలను షేప్ చేసేవారు సరిగ్గా చేయకపోతే ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని, చర్మం రంగు మారే సమస్య కూడా రావచ్చని చెబుతున్నారు. అంతేకాదు అన్నిటికంటే ముఖ్యంగా ఐబ్రోస్ చేయించుకుంటే జ్ఞాపకశక్తి బాగా తగ్గుతుందని, ఎక్కువగా దేనిని గుర్తు పెట్టుకోలేని పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు.కొందరిలో ఐబ్రోస్ చేయించుకున్నాక ఈ సమస్యలు వచ్చే అవకాశంకొందరిలో ఐబ్రోస్ చేయించుకున్న తర్వాత వాపు వచ్చే సమస్య కూడా ఉందని చెబుతున్నారు. సహజంగా ఐబ్రోస్ చేయడానికి ఉపయోగించేది దారమే కాబట్టి, ఇందులో రసాయనాలు వాడకం ఉండకపోయినప్పటికీ కొంతమందిలో ఇది అలర్జీలను కలిగిస్తుందని చెబుతున్నారు. ఐబ్రోస్ చేస్తున్న సమయంలో సాధారణంగా నొప్పి వస్తుందని చెబుతున్నారు.ఐ బ్రోస్ తో కొందరికి ఇన్ఫెక్షన్స్ఐబ్రోస్ చేయడం వల్ల కనుబొమ్మల చుట్టూ ఉండే స్కిన్ పోర్స్ తెరుచుకుంటాయి.దీనివల్లనే అనేక రకాల ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. ఆ ఇన్ఫెక్షన్ మొటిమలుగా మారే అవకాశం కూడా ఉంటుంది. ఇక స్కిన్ పోర్స్ మూసుకోవడానికి ఏదైనా లోషన్ కానీ రోజ్ వాటర్ కానీ అప్లై చేయాలి.ఐ బ్రోస్ చేయించుకోవటంపై భిన్నాభిప్రాయాలుమరికొందరు మాత్రం ఐబ్రోస్ చేయించుకోవడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఈ ప్రక్రియ కనుబొమ్మలకు నిర్దిష్టమైన ఆకారాన్ని ఇస్తుందని, ముఖం యొక్క అందాన్ని మరింత పెంచుతుందని ఇది పూర్తిగా సహజమైనదని చెబుతున్నారు.ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా చేసే ఈ ప్రక్రియలో ఎటువంటి ప్రమాదం ఉండదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఐ బ్రోస్ చేయించుకునే విషయంలో జాగ్రత్తఐబ్రోస్ చేయడానికి ఉపయోగించే దారం మురికిగా ఉన్న దారాన్ని ఉపయోగించకూడదని, చేసే వ్యక్తి శుభ్రంగా చేతులు కడుక్కొని దానిని ఉపయోగించాలని అలా చేస్తే ఎటువంటి అలర్జీలు రావని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనుబొమ్మలను షేప్ చేయడం సాధారణంగా శిక్షణ పొందిన ప్రొఫెషనల్ నిర్వహిస్తే సురక్షితంగా ఉంటారని దానివల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని కూడా చెబుతున్నారు.

ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. దీనిని ధృవీకరించలేదు.

# పాలల్లో ఇవి నానబెట్టి తీసుకుంటే ఊహించని శక్తి.. అసలు సంగతి తెలిస్తే!

ఖర్జూరాలను పాలల్లో నానబెట్టి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ఖర్జూరాలు , పాలు రెండూ పోషకాలతో నిండిన ఆహారాలు, వీటిని కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుంది. ఈ కలయిక శరీరానికి శక్తినివ్వడమే కాకుండా అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది.శక్తిని పెంచుతుంది:ఖర్జూరాలు , పాలు రెండూ శక్తిని పెంచే ఆహారాలు. ఖర్జూరాలలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తిని అందిస్తాయి, అయితే పాలలో ఉండే ప్రోటీన్ , ఇతర పోషకాలు శక్తి స్థాయిలను ఎక్కువసేపు నిలబెటడానికి సహాయపడతాయి. ఉదయం ఖర్జూరాలను పాలలో నానబెట్టి తినడం వల్ల రోజంతా శక్తివంతంగా ఉండవచ్చు. పాలలో లాక్టోజ్ ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయ పడు తుంది. ఖర్జూరాలలో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది.పాలు కాల్షియం , విటమిన్ డి కి గొప్ప మూలం, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఖర్జూరాలలో పొటాషియం , మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఉన్నాయి, ఇవి ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో మార్మోగిన శివ నామస్మరణ



**పినపాక** :మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పినపాక మండల ంలోని దుగినేపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి శైవ క్షేత్రం అంగరంగ వైభవంగా ముస్తాబయింది. ఇటీవలే ప్రతిష్ఠించిన శ్రీ శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టతో ఆలయానికి మరింత శోభ చేకూరింది. మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఉండడంతో శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రయాణానికి అనువుగా ఉండడంతో ఏటేటా ఇక్కడికి భక్తుల రాక పెరుగుతుంది. భక్తుల కోరిన కోరికలు తీరుతుండడంతో ఇక్కడికి భక్తుల రాక పెరుగుతుందని పూజారి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దినదిన ప్రవర్తమానంగా భక్తిప్రతులతో వెల్లువిరుస్తున్న ఈ దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణం బుధవారం రాత్రి కన్నుల పండుగ జరిగింది. ఇక్కడ ఆలయ నిర్వాహకులు ప్రతి శివరాత్రి పర్వదినం రోజున సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు. గడచిన సంవత్సరం మహాశివరాత్రి రోజున సుమారు 12000 మంది భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ మహాశివరాత్రి సందర్భంగా సుమారు 15,000 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు

# దేవాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు

### శివ నామస్మరణతో మార్మోగిన క్షేత్రాలు

### భక్తులతో పోటెత్తిన ఆలయాలు



**/భద్రాద్రి కొత్తగూడెం** :హ రహర మహాదేవ..శంభోశంకర అంటూ సాగిన శివనామస్మరణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయ క్షేత్రాలు మార్మోగాయి. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో దేవాలయాలు కిక్కిరిసిపోయాయి. హర హర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు శివనామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. అన్ని శివాలయాల్లో పంచాక్షరి మంత్రం మార్మోగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని దేవదేవునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని మధుర బస్తి మేదర బస్తి రామ టాకీస్ ఏరియా రామవరం కూలి లైన్ హనుమాన్ బస్తి బర్లిఫిట్ రైటర్ బస్తి గొల్లగూడెం రుద్రంపూర్ లక్ష్మీదేవిపల్లి చుంచుపల్లి తదితర ప్రాంతాల్లో ఉన్న శివాలయాలు భక్తుల పూజలతో సందడిగా మారాయి. శివునికి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు.

# సిద్దేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం

**- నాగిరెడ్డిపల్లి సిద్దేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు**

**-పల్లకి సేవలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**మద్దూరు, (ఫిబ్రవరి 26) :** కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి మద్దూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని సిద్దేశ్వర దేవాలయం దగ్గర బుధవారం నిర్వహించిన మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు బిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్,భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

# కురవి వీరభద్రుడికి ఖమ్మం ఎంపీ రఘురాముడి విశేష పూజలు



**కురవి :**మహబూబా బాద్ జిల్లా కురివిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి బుధవారం సాయంత్రం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాం చంద్రనాయక్.. ఎంపీ కి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ లకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహబూబా బాద్ జిల్లా నాయకులు నూకల అభినవ్ రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, కురవి మండల అధ్యక్షులు అంబటి అంబటి వీరభద్రం, కాలం రవీందర్ రెడ్డి,అవిరా మోహన్ రావు, బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, కొర్ని అనిల్,మరిపెడ మాజీ సర్పంచ్ రామ్ లాల్ నాయక్, నాయకులు అశోక్, అంబరీష్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల మణుగూరు వార్డెన్ కుంజా మహాలక్ష్మిని సస్పెండ్ చేయాలి

**- ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఏ హెచ్ పి ఎస్ తుడుందెబ్బ డిమాండ్**

**బిబి అల్లెం కోటి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**మణుగూరు :**ఏజన్సీ ప్రాంతంలోనీ గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఉన్న హాస్టల్ వార్డెన్ ల తీరు, నిర్లక్ష్యం పిల్లల ఉజ్వల భవిషత్ కు ఆటంకంగా మారిపోతుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి వాపోయారు. ఇందుకు నిదర్శనంగా భద్రాచలం, ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల హాస్టల్( మణుగూరు) లో వార్డెన్ కుంజ మహాలక్ష్మి చర్యలు అద్దం పడుతున్నాయని అన్నారు. హాస్టల్ లో ఉంటున్న పిల్లల పర్యవేక్షణను చూడాల్సిన వార్డెన్ తన విధులను మర్చిపోయి ఇష్టను రీతిలో వ్యవహరిస్తూన్నారని, పిల్లల యోగక్షేమాలపై పైఅధికారులకు తెలపల్సిన రిపోర్టులను కూడా వారి సొంత నిర్ణయాలతో పంపిస్తున్నారని దీంతో జ్వరం, జలుబు, దగ్గు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఇమె చర్యలు మానసిక ఆందోళనను కలిగిస్తుందని పేర్కొన్నారు. వార్డెన్ లు హాస్టల్ క్వార్టర్స్ లో ఉంటూ పిల్లల పర్యవేక్షణ చెయ్యాలనీ ఐట ీడీఏ అధికారులు చూసిస్తున్న ఆమె పిల్లలకు సక్రమంగా అం దుబాటులో ఉండడం లేదని ఇందుకు ఆమె ఇంటి నుండి రావడమే కారణమన్నారు. క్రింది స్థాయి తరగతుల విద్యార్థులతో వ్యక్తిగత పనులు చెపిస్తున్నారని, హాస్టల్ లో మరుగు దొడ్లు ఆసౌకరంగా ఉన్న, పిల్లల రూం లలోనీ ఫ్యాన్ లు సరిగా తిరగకున్న పట్టించుకోవడం లేదని అన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం అందాల్సిన పోషక విలువలతో కూడిన ఆహారం అందడం లేదని దీంతో బోర్డు ఎగ్జామ్స్ రాయాల్సిన పిల్లలు, స్పోర్ట్స్ ఈవెంట్స్ కు పటిస్పెట్ అవుతున్న పిల్లలు నిరసించి పోతున్నారని మూలంగా పిల్లలు మెరుగైన ఫలితాలు అందుకోలేకపోతున్నారని , మానసిక వేదనకు గురి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇట్టి విషయంపై ఏ.టీ.డబ్ల్యూ.ఓ గారు, భద్రాచలం డి.టీ.డబ్ల్యూ.ఓ గారు, భద్రాచలం,ఐటీడీఏ పీవో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విధ్య శాఖ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ డిమాండ్ మేరకు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (మణుగూరు) హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి సస్పెండ్ చేయాలని కోరారు

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఈనెల 27వ తేదీన జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి ఒక రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుందని బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫోటో ఉంటుందని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపర్డెంట్ దారా ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యవ్వనాన్ని కాపాడే హెర్బల్ టీ.. రోజూ తాగితే!



ఉసిరి, భారతీయ గూస్‌బెర్రీ అని కూడా పిలుస్తారు, ఇది భారతదేశంలో, మధ్యప్రాచ్య దేశాలలో పెరిగే ఒక చిన్న గుండ్రటి పండు. ఇది శతాబ్దాలుగా సాంప్రదాయ ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించబడుతోంది. ఉసిరిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఉసిరి టీని ఉసిరి కాయలు, ఎండిన ఉసిరి పొడి లేదా ఉసిరి రసం నుండి తయారు చేయవచ్చు. ఇది వేడి లేదా చల్లగా త్రాగవచ్చు . దీనిలో తేనె లేదా నిమ్మరసం వంటి ఇతర పదార్థాలను కూడా జోడించవచ్చు.రోగనిరోధక శక్తిని పెంచుతుంది:ఉసిరి టీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక వ్యవస్థకు చాలా ముఖ్యమైన పోషకం. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది. వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి. ఇది యాంటీఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది, ఇది కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఉసిరి టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల జలుబు, ఫ్లూ , ఇతర సంక్రమణల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది.ఉసిరి టీ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడే ఫైబర్ యొక్క మంచి మూలం. ఫైబర్ మలాన్ని పెద్దదిగా చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఉసిరి టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని కూడా ప్రేరేపిస్తుంది, ఇది ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో , పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.బరువు నిర్వహణకు సహాయపడుతుంది:ఉసిరి టీ బరువు నిర్వహణకు సహాయపడే తక్కువ కేలరీల పానీయం. ఇది ఫైబర్ యొక్క మంచి మూలం, ఇది మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో , తక్కువ తినడంలో సహాయపడుతుంది. ఉసిరి టీ జీవక్రియను పెంచడానికి , కొవ్వును కరిగించడానికి సహాయపడే సమ్మేళనాలను కూడా కలిగి ఉంది. ఉసిరి టీని మీ బరువు తగ్గించే ఆహారంలో చేర్చడం వల్ల మీరు ఆరోగ్యకరమైన బరువును సాధించడంలో సహాయపడుతుంది.చర్మం , జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:ఉసిరి టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి. ఉసిరి టీ కొల్లాజెన్ ఉత్పత్తిని కూడా పెంచుతుంది, ఇది చర్మాన్ని యవ్వనంగా , స్థితిస్థాపకంగా ఉంచడంలో సహాయపడే ప్రోటీన్. ఉసిరి టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల మీ చర్మం మెరుస్తూ , జుట్టు ఆరోగ్యంగా మరియు బలంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది:ఉసిరి టీ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంది. ఈ సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడతాయి, ఇది శరీరం ఇన్సులిన్‌ను మరింత ప్రభావవంతంగా ఉపయోగి ంచడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ అనేది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే హార్మోన్. ఉసిరి టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అయితే, మీరు మధుమేహం కోసం మందులు తీసుకుంటుంటే, ఉసిరి టీని త్రాగే ముందు మీ వైద్యుడితో మాట్లాడటం ముఖ్యం.ఉసిరి టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఆరోగ్యకరమైన, రుచికరమైన పానీయం. దీన్ని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అయితే, ఏదైనా కొత్త హెర్బల్ టీని మీ ఆహారంలో చేర్చే ముందు, ముఖ్యంగా ముఖ్యం.

# ఈ ఫుడ్స్ తిన్నారో 20లో వాళ్లకి 60 ఏళ్ల వృద్ధాప్య లక్షణాలు.. జాగ్రత్త మరి!



కొంతమందికి చిన్న వయస్సే ఉన్నా చూడడానికి పెద్దవారిలా కనిపిస్తారు. ఈ వృద్ధాప్య లక్షణాలకు అనేక కారణాలు ఉన్నాయి. వాటిల్లో మనం తీసుకునే ఆహారాలు కూడా ఉన్నాయి. కొన్ని ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల వృద్ధాప్య ప్రక్రియ వేగవంతం అవుతుంది . యవ్వనంగా కనిపించకుండా చేస్తాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను పెంచడం, కణాలను దెబ్బతీయడం , వృద్ధాప్య సంబంధిత వ్యాధులకు దారితీయడం వంటి అనేక విధాలుగా పనిచేస్తాయి. వృద్ధాప్య లక్షణాలను పెంచే కొన్ని ముఖ్యమైన ఆహారాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..చక్కెరలు అధికంగా ఉండే ఆహారాలు, పానీయాలు: చక్కెరలు ఎక్కువగా ఉండే ఆహారాలు, ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు , పానీయాలు వృద్ధాప్యానికి ప్రధాన కారణం. చక్కెరలు శరీరంలో గ్లైకేషన్ అనే ప్రక్రియను ప్రేరేపిస్తాయి. ఈ ప్రక్రియలో చక్కెరలు ప్రోటీన్లతో కలిసిపోయి ఏజీఈలు (అడ్వాన్స్డ్ గ్లైకేషన్ ఎండ్ ప్రొడక్ట్స్) ఏర్పడటానికి కారణమవుతాయి. ఈ ఏజీఈలు చర్మం యొక్క స్థితిస్థాపకతను తగ్గించి, ముడతలు, చర్మం వదులుగా మారడానికి దారితీస్తాయి. అంతేకాకుండా, చక్కెరలు అధికంగా ఉండే ఆహారాలు శరీరంలో మంటను పెంచుతాయి, ఇది వృద్ధాప్య సంకేతాలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఉదాహరణకు, సోడాలు, జ్యూస్‌లు, స్వీట్లు, కేకులు, కుకీలు , ప్రాసెస్ చేసిన స్నాక్స్ వంటివి వృద్ధాప్య లక్షణాలను పెంచుతాయి.ప్రాసెస్ చేసిన ఆహారాలు:ప్రాసెస్ చేసిన ఆహారాలలో సాధారణంగా అధిక మొత్తంలో ఉప్పు, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు , రసాయన సంకలనాలు ఉంటాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను పెంచుతాయి. కణాల నష్టానికి కారణమవుతాయి. ఇవి చర్మం యొక్క ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి, ముడతలు , ఇతర వృద్ధాప్య సంకేతాలను పెంచుతాయి. ప్రాసెస్ చేసిన మాంసాలు, రెడీ-టు-ఈట్ మీల్స్, చిప్స్, ఫాస్ట్ ఫుడ్ వంటివి వృద్ధాప్య లక్షణాలను వేగవంతం చేసే ఆహారాలలో ముఖ్యమైనవి.వేయించిన ఆహారాలు:వేయించిన ఆహారాలలో ట్రాన్స్ ఫ్యాట్స్, అధిక మొత్తంలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఈ కొవ్వులు శరీరంలో మంటను పెంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి కారణమవుతాయి. వేయించిన కూడా ఉత్పత్తి చేస్తాయి.

## రాజ్యసభ బరిలో కేజ్రీవాల్ - పంజాబ్ నుంచి నామినేట్ అయ్యే ఛాన్స్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26:** ఢిల్లీలో అధికారం కోల్పోవడంతో ఆప్ అధినేత కేజ్రీవాల్ రాజకీయంగా బలంగా మారేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకు పార్లమెంట్‌ను వేదిక చేసుకునే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం సాగుతోంది. ఢిల్లీలో ఇప్పటికిప్పుడు చేసేదేమీ లేదు. పంజాబ్ సిఎం అవుతారంటూ ఇటీవల కొన్ని కథనాలు వచ్చాయి. అయితే అలాంటి సాహసం చేసి పార్టీ పరువును తీసుకునే ప్రయత్నం చేయకపోవచ్చు. మోడీని ఢీకొనాలంటే పార్లమెంటులో ఉండాలన్న యోచనలో ఉండివుండవచ్చు. ఈ క్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇక పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారన్న ప్రచారం ఒకటి చక్కర్లుకొడుతోంది. పార్టీలో తాజా పరిణామాలతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆయనను త్వరలోనే రాజ్యసభకు పంపించేందుకు ఆప్ ముమ్మర సన్నాహాలు చేస్తున్నట్లు కథనాలు వెలువడు తున్నాయి. అయితే, వీటిని పార్టీ తోసిపుచ్చింది.ప్రస్తుతం రాజ్యసభలో ఉన్న ఆప్ ఎంపీ సంజీవ్ అరోధాను పార్టీ పంజాబ్ ఉప ఎన్నికల బరిలో నిలబెట్టింది. త్వరలో జరగబోయే లూథియానా వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిగా సంజీవ్ పేరును ఖరారు చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో కేజ్రీవాల్ పార్లమెంట్ ప్రవేశంపై వార్తలు గుప్పుమన్నాయి. సంజీవ్ అరోధా 2022లో పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2028లో ముగియనుంది. కాగా.. లూథియానా వెస్ట్ నుంచి ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగి గత నెల మరణించడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో పార్టీ సంజీవ్‌ను బరిలోకి దించింది. ఉప ఎన్నికల్లో ఆయన గెలుపొందే అవకాశాలు ఎక్కువే ఉన్నట్లు తెలుస్తోంది.

## మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

**– చింతల బయ్యారం ఉమా నీలకంతేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ,అభిషేకం**
**– అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**
**అనంతరం సీతంపేట రాజరాజేశ్వర స్వామి దర్శనం**

**పినపాక :**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చింతల బయ్యారం లోని ఉమా నీలకంతేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే పాయం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీలకంతేశ్వర స్వామికి ప్రత్యేక పూజ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పురాతనమైన శివాలయంగా పేరొందిన ఉమా నీలకంతేశ్వర స్వామి గుడి గోదావరి పక్కనే ఉండటం చేత తమ గ్రామానికి పుష్కర ఘాటు, గుడి అవరణలో కళ్యాణ మంటపం, గుడి సమీపంలో సీసీ రోడ్లు మంజూరు చేయాలని, గుడి అభివృద్ధి చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం, ఎన్నికల కోడ్ ముగియగానే ఆయా అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం గొట్టెళ్ళ గ్రామం వద్ద ఉన్న శివాలయాన్ని దర్శించుకున్నారు. అక్కడి నుంచి సీతంపేట లో రాజరాజేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఆలయ కమిటీ చైర్మన్ బండారు నరేందర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడికి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరారు. సహకరించి, ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాధం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, వీ. లక్ష్మిరెడ్డి, ఎస్ తిరుపతి రెడ్డి, జీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణం రాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు పోనగంటి శివకృష్ణ, శ్రీను, సాంబశివరావు, ఖాదర్ బాబు, రాంబాబు, రాజేష్, అరే నవీన్, బండారు సాంబ, శ్రీను, శంకర్, సమ్మయ్య, గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు

**మద్దూరు, (ఫిబ్రవరి 26) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మద్దూరు పట్టణ కేంద్రంలోని కాచు వాగు శివాలయం, నాగిరెడ్డిపల్లి వీరభద్రేశ్వర దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి వివిధ దేవాలయాలకు భక్తులు పెద్ద మొత్తంలో రావటంతో భక్తుల సందడితో దేవాలయాలు కిటకిటలాడాయి.

## డీసీఎం మొగలప్ప జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే,, డాక్టర్, వాకిటి శ్రీహరి

**26/2/2025/ నారాయణపేట జిల్లా :** మక్తల్ కాంగ్రెస్ నాయకులు మొగులప్ప జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## ఘనంగా పల్లకి సేవ ఊరేగింపు

**/మద్దూరు, (ఫిబ్రవరి 26) :**నారాయణపేట జిల్లా దామర్ గిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామంలో మహా శివ రాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల పల్లకి గ్రామ పుర వీధులగుండా శివ నామ స్మరణతో ఊరేగింపు జరిగింది.గ్రామం లోని శివభక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో నారాయణ స్వామి, రవీందర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, శివ స్వాములు, మహిళలు మొదలగు వారు పాల్గొన్నారు.

## కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న

**ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే ప్రమీల**
**స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ రెడ్డి**

**కురవి :**మహబూబాబాద్ జిల్లా కొరివి మండలం కురవి గ్రామం మహాశివరాత్రి సందర్భంగా కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ డాక్టర్ ప్రమీల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు వారి వెంట పాల్గొన్నారువీరభద్రస్వామిని దర్శించుకొని అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మగళహారతి ఇచ్చి స్వామివారికి నైవేద్యం సమర్పించారు.
ఈ సం దర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ శివ-పార్వతుల కళ్యాణం జరిగిన పర్వదినాన హర హర శంభో శంకరా.అంటూ ముక్కోటి ఆలయాలన్నీ ముక్తకంఠంతో భక్తి పారవశ్యంలో మునుగుతున్న వేళ ఆ పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ..తెల ంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

## విజయవాడ ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ

**విజయవాడ,ఫిబ్రవరి26:** మహాశివరాత్రి సందర్భంగా పలు శైవక్షేత్రాలు శివ భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులతో శివాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఇంద్రకీలాద్రిపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మవారి సమీపంలోని భవాని జల శివాలయంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే కృష్ణా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. యనమలకుదురు శివాలయంలో తెల్లవారుజాము నుంచి గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి సందర్భంగా యనమలకుదురు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. గ్రామంలోకి ద్విచక్ర వాహనాలు మినహా ఎటువంటి వాహనాలను పోలీసులు అనుమతించడం లేదు. ఇంద్రకీలాద్రిపై భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం, వన్ టౌన్ పాత శివాలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## శ్రీశైలంలో శివరాత్రి వేడుకుల్లో విషాదం

**నంద్యాల,ఫిబ్రవరి26:** శ్రీశైలంలో తీవ్ర విషాదం నెలకొంది. దర్శనానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమాదానికి గురయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వేకువజాము నుంచే భక్తులు పెద్దఎత్తున పోటెత్తుతున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ముగ్గురు స్నేహితులు దర్మనానికి వెళ్లారు. అనంతరం లింగాలగట్టు వద్ద స్నానాలు చేసేందుకు నీటిలోకి దిగారు. అయితే స్నానం చేస్తూ కొంచెం లోపలికి వెళ్లడంతో ఈత రాక ఒకరు మునిగిపోయారు. స్నేహితుడిని కాపాడేందుకు వెళ్లిన మిగతా ఇద్దరూ గల్లంతయ్యారు. ప్రమాదాన్ని గమనించిన తోటి భక్తులు సమాచారాన్ని వెంటనే స్థానిక అధికారులు అందించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు భక్తులను కాపాడేందుకు చర్యలు చేపట్టారు. గజఈతగాళ్లు రంగంలోకి దింపారు. నది మొత్తం జల్లెడపడుతూ గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### ఉమ్మడి మెదక్ జిల్లాలో శివరాత్రి మహోత్సవాలు

**మెదక్,ఫిబ్రవరి26:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. సిద్ధిపేటలోని శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. లింగోద్భవ సమయాన స్వామి వారికి ఆలయ అర్చకులు... మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు.

## విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్

**ఘనంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వార్షికోత్సవం**
**ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు**
**ఆనందంతో మురిసిపోయిన తల్లిదండ్రులు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** చదువుతోనే అభివృద్ధి కనబడుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు చదువులపై దృష్టి సారించి ఉన్నంత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ అన్నారు. చదువు తలరాతలను మార్చడంతో పాటు సమాజంలో గుర్తింపును కూడా తీసుకువస్తుందని పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉన్న మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వార్షికోత్సవం వేడుక బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభు దయాల్, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ ఉపేందర్ బాబు పాల్గొని ప్రసంగించారు. చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం నైతిక విలువలు కూడా నేర్పించాలని అన్నారు. చదువును వ్యాపార దృష్టితో చూడకూడదని సత్ సమాజం నిర్మాణం కోసం భావి భారత పౌరులను తీర్చిదిద్దే సేవ దృక్పథంతో పని చేయాలని కోరారు. పకృతి సహజమైన వాతావరణంలో మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని వారు అభినందించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.అమ్మ ఔన్నత్యాన్ని నాన త్యాగాన్ని చా టుతూ చిన్నారులు ప్రదర్శన వైద్యం నారాయణో హరి అంటూ డాక్టర్ల సేవ సెల్ ఫోన్ ల వల్ల కు టుంబ సభ్యుల మధ్య దూరాలు ఎలా పెరుగుతున్నాయో తెలుపుతూ చేసి దృశ్య రూపం రం జాన్ మాసం విశిష్టత తెలుపుతూ చిన్నారులు చేసిన ప్రదర్శన దేశం కోసం జీవి ద్దాం అంటే చిన్నారులు ప్రదర్శించిన దేశ భక్తి గీతం తల్లి తండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్య్ర కమంలో మొక్కల వెంకటయ్య ,12 వార్డు మాజీ కౌన్సిలర్ కే.విజయలక్ష్మి, కరస్పా ండెం ట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ సమద్, ప్రధాన ఉపాధ్యాయులురాలు పర్వీన్ సుల్తానా, టి చర్ల లక్ష్మీ ప్రసన్న, శిరీషా, నీలా, సల్మా, సరస్వతీ, లతీఫా, ఖాజా నుసరత్ తదితరులు పాల్గొన్నారు.



## శివపార్వతులకు పూజలు నిర్వహించిన ఐటీడీఏ పీవో దంపతులు

**భద్రాచలం :**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐటిడిఏ ప్రాంగణంలోని శివాలయంలోని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దంపతులు దర్శించుకున్నారు.
బుధవారం నాడు శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దంపతులకు ఆలయ అర్చక స్వాములు పిఓ దంపతుల చేత పాలాభిషేకాలు చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ పూజారులు నీలకంఠ శర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## శివ మారుతి దేవస్థానానికి శివ (ఎస్ పి)ఔదార్య సేవ

**శివను అభినందించిన సామాజిక వేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు**
**(స్పెషల్ కరస్పాండెంట్)**

**షాద్ నగర్,ఫిబ్రవరి,26:** షాద్ నగర్ పట్టణంలోని ఆరవ వార్డ్ పరిధిలో గల సాయి బాబా కాలనీలోని శివ మారుతి దేవస్థానానికి భక్తుడు శివ రూ.33 వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను



బహుకరి ంచారు. ఆలయంలో ప్రార్థనలు, భజనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఉపయోగపడే ఈ సౌండ్ సిస్టమ్ విరాళం దేవాలయ అభివృద్ధిలో ఓ ముఖ్యమైన భాగం అవుతుందని ఆలయ కమిటీ, మరియు సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సామాజిక వేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ... "దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే, సాంస్కృతిక, ఆధ్యాత్మిక శోభ మరింత పెరుగుతుందని, శివ (ఎస్ పి) విరాళం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అని అన్నారు. శివ తండ్రిగారైన కీ.శే. పట్వారి నర్సింలు నిర్మించిన దేవాలయం అభివృద్ధికి శివ ఔదార్యం చాలా గొప్పదని వెంకన్న బాబు కొనియాడారు. "దేవాలయానికి సేవ చేయడం నా అదృష్టం" శివ (ఎస్ పి)సౌండ్ సిస్టమ్ అందజేసిన శివ మాట్లాడుతూ... "దేవాలయానికి ఏదైనా సహాయం చేయడం అంటే భగవంతుని ఆశీస్సులు పొందినట్లే. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. భక్తులకు మంచి అనుభూతి కలిగేలా ఆలయం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కార్యదర్శి రామకృష్ణ యాదవ్, కోశాధికారి బ్యాంకు వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు క్రాంతి కుమార్, ఉపాధ్యక్షుడు కోర్ట్ మాధవరెడ్డి, న్యాయ సల హాదారుడు బెన్నూరి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ జయ శ్రీనివాసులు, మంగ శంకర్, మల్లి కార్జున్ ఆలయ అర్చకులు రమా మహేశ్వర్, భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సం ఖ్య లో పాల్గొన్నారు.

## శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామివారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన

**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం**

**:-కురవి :**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కురవిలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్రస్వామివారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ,ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ , నూకల అభినవ్ రెడ్డి స్నేహ యూత్ అధ్యక్షులు కాలం రవీందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబారీష . యాస్కి అబ్జాల్ మాజీ సర్పంచ్ రాంలాల్ ,మేంచు అశోక్ కుమార్ గౌడ్,గుండగని వెంకన్న గౌడ్, బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బానోతు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

**– నేడు ఎన్నికలు సజావుగా జరిగేటట్టు అన్ని ఏర్పాట్లు**
**– తాసిల్దార్ అద్దంకి నరేష్**

**పినపాక :**పినపాక మండలంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం చేశామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియ జేశారు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు జరగకుండా, ఓటర్లకు ఎటువ ంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్య లు చేపట్టినట్టుగా తెలిపారు. పినపాకలో 35 మంది ఓటు హక్కును వినియోగిం చుకోను న్నా రని తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమ లులో ఉంటుందని తెలిపారు. ఈ సైలెన్స్ పీరియడ్లో సభలు సమావేశాలు, రాజక యపరమైన సంక్షిప్త సందేశాలు బల్క్ ఎస్ఎంఎస్ పంపడం పై నిషేధం విధించినట్లు తెలిపారు. సోషల్ మీడి యాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు.
ఉత్తర్వులు ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఓట్లను పరిశీలిస్తే పరిశీ లిస్తే కొత్త గూడెం 180, చుంచుపల్లి 188, లక్ష్మీదేవిపల్లి 89, సుజాతనగర్ 63, పాల్వంచ 24 7,చంద్రుగొండ 17, అన్నపురెడ్డిపల్లి 20, ములకలపల్లి 26, అశ్వరావుపేట 47, దమ్మపేట 76, అశ్వా పురం 37, ఆళ్లపల్లి 13, మణుగూరు 122, కరకగూడెం 19, గుండాల 13, ఇల్లెందు 21 8, టేకులపల్లి 134, భద్రాచలం 253, దుమ్ముగూడెం 61, చర్ల 51, బూర్గంపాడులో 57 మంది ఓటర్లున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం**



**తేదీ, ఫిబ్రవరి 26, 2025,నిర్మల్ జిల్లా :** కేంద్రంలోని ఎన్టిఆర్ స్టేడి యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సందర్శించారు. ఎన్నికల పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూట్ల వారిగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలను పరిశీలించి ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. ఎన్నికల అధికారులు అంతా అందుకున్న పోలింగ్ సామాగ్రిని ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా సరిచూసుకోవాలన్నారు
అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బందితో ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న బస్సులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.కలెక్టర్ మాట్లాడుతూ, నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులు అన్నింటిని సరి చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏజెంట్లకు, సిబ్బందికి సెల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు, ఓటర్లకు సూచనలు తెలిపేలా పోస్టర్లను అతికించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు సమాచారం అందివ్వాలి అన్నారు. కాగా, జిల్లాలో 46 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ప్రతి ఓటరు ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ లు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

**– రామప్ప రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు అందించనున్న రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్క**

**ములుగు బ్యూరో :**మహాశి వరాత్రి పర్వది నం సందర్భంగా ములు గు జిల్లా వెంకటాపూర్ మండ లంలోని పాలంపేట గ్రామం ప్రసిద్ధి గాంచిన రామప్ప రామ లిం గేశ్వర స్వామి కళ్యాణ మహో త్సవానికి సాయంౖ తం 6 గంటలకు హాజరై పట్టు వస్త్రాలు అందించనున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీ ణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ పాల్గొన్నారు. అనంతరం పలు దేవాల యాల్లో జరిగే శివ పార్వతుల కళ్యాణ మహో త్సవం లో పాల్గొంటారు

## శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

**మద్దూరు, (ఫిబ్రవరి 26) :**మద్దూరు మండల కేంద్రానికి చెందిన శివస్వాములు బుధవారం శ్రీశైలం బయలుదేరారు. 41 రోజులపాటు శివదీక్షను కొనసాగించి. మహాశివరాత్రి పర్వదినాన శ్రీశైలనికి బయలుదేరారు. బయలుదేరిన స్వాములలో రాకేష్, కనకప్ప, అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన భక్తులు

**వరంగల్,ఫిబ్రవరి26:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ఆలయాలకు శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. శివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. కొన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదు రవకుండా సౌకర్యాలు చేశారు. హనుమకొండలోని వేయిస్తంభాలగుడి, కాజీపేట మడికొండలోని మెట్టుగుట్ట, వరంగల్లోని భద్రకాళి ఆలయం, కాశీబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయం భక్తులతో రద్దీగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పలోని రామలింగేశ్వర క్షేత్రం, మహబూబాబాద్ జిల్లా కురవి వీరభద్రుడి సన్నిధి, భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని త్రివేణి సంగమ తీరం, కాళేశ్వర ముక్తీశ్వర సన్నిధానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి.

## కేరళ రాజకీయాలకు చేరువవుతున్న శశిథరూర్

**తిరువనంతపురం,ఫిబ్రవరి26:** కేరళ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేందుకు కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ రాజకీయంగా పావులు కదుపుతున్నారా అన్న చర్చ మొదలయ్యింది. ఇక్కడ సొంతంగా ఇమేజ్ ఉన్న నేతగా శశిథరూర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని అనుకుంటున్నారు. అదే నిజమైతే ఓ ప్రాంతీయ పార్టీతో థరూర్ ముందుకు రావచ్చని ప్రచారం సాగుతోంది. ఇందుకు బిజెపి తెరవేనక మంత్రాంగం నడపనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. పార్టీకి సాంప్రదాయకంగా లభించే ఓట్లు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ వ్యతిరేక ఓటర్లను సైతం ఆకర్షించగల సత్తా శశిథరూర్‌కు ఉంది. కేరళలో సొంతంగా ఇమేజ్ గల ఏకైక కాంగ్రెస్ నేత ఆయనే అని చెప్పవచ్చు. నాలుగు దశాబ్దాల కేరళ చరిత్రలో తొలిసారి అధికార పార్టీ గెలుపొందిన ఘనతతో పదేళ్ళపాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న సిపిఎం నేత పి విజయన్‌కు వచ్చే ఏడాది ఎన్నికలు ప్రతికూలంగా ఉండే అవకాశం ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు. ఇప్పటికే పినరయ్ పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. అటువంటి సమయంలో శశిథరూర్ పార్టీపై తిరుగుబాటు చేసి, బయటకు వస్తే అధికారంలోకి వస్తామని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్‌కు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. తనకు వేరే ఆప్షన్లు ఉన్నాయని శశిథరూర్ చెప్పడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని చెబుతున్నారు. ఆయనకు ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, విద్యావంతులలో మంచి ఆదరణ లభించే అవకాశం ఉంది.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మహా శివరాత్రి సందర్భంగా ఈజ్గాం శివ మల్లన్న ఆలయంలో రుద్రాభిషేకం నిర్వహించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్ :** మండలంలో ప్రఖ్యాతి గాంచిన ఈసుగాం శివ మల్లన్న దేవ స్థానంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భం గా బుధవారం తెల్లవారు జామున స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమేశ్వరుని కృప వలన మన ప్రాంతం సుభిక్షంగా ఉండా లని, ఆయురారోగ్యాలతో, పిల్లా పాపలతో, పాడి పంటలతో బాగుండాలని కోరుకున్నారు.

## శ్రీ శివమల్లన్న స్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు పండ్ల రసాలను పంపిణీ చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**కాగజ్ నగర్ :** మండలంలో ప్రఖ్యాతి గాంచిన ఈసుగాం శివ మల్లన్న దేవస్థానంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు పళ్ల రసాలను పంపిణీ చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి అమిత్, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ దెబ్బటి శ్రీనివాస్, బికాశ్, పిర్సింగుల శ్రీనివాస్, చిప్ప మౌనిక, రమేష్, ప్రభాకర్, గణపతి, సుమన్, రేహన్, అతిక్, సౌరభ్, కొండ తిరుపతి, సాయిరే సాయి కిరణ్, ప్రణయ్, రమేష్, సంతోష్, మహేష్ ఠాకూర్, కిషోర్, మొండి తదితరులు పాల్గొన్నారు.

## దామగుండం రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**పూడూరు ఫిబ్రవరి 26:**పూడూరు మండలం పరిధిలో దామగుండంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి-ఉమారెడ్డి దంపతులు దర్శించుకుని ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిధి నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నా అదే విధంగా పరిగి నియోజకవర్గ ప్రజల మీద శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి రఘునాథరెడ్డి గూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ వివిధ గ్రామాల సీనియర్ నాయకులు యువజన సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## దేశీదారు రవాణా చేస్తున్న వాహనము పట్టివేత



**ఆసిఫాబాద్ జిల్లా :**ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, ఆదిలాబాద్ శ్రీ డేవిడ్ రవికాంత్ మరియు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, ఆసిఫాబాద్ శ్రీ బి.జ్యోతి కిరణ్ గారి అదేశాల ప్రకారం మహారాష్ట్ర నుండి కాగజ్ నగర్ పట్టణానికి దేశీదారు రవాణా చేస్తున్నారనె సమాచారము మెరకు కాగజ్ నగర్ శివరులో వాహన తనికిలు నిర్వహించి Scooty వాహనంలో 18000/- విలువగల (400) దేశిదారు 90ml బాటిళ్లు స్వాదినపరుచుకొని, దేశీదారు రవాణా చేస్తున్న కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన అబ్దుల్ సోహైల్ పై కేసునమోదు చేసినట్టు Kagaznagar Excise CI , V.Ravi తెలిపారు. ఈ దాడులలో ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నట్టు తేలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను అతిక్రమించి

# భారీ మొత్తంలో విక్రయిస్తున్న మద్యం పట్టివేత

**స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు 21 లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని ప్రెస్ మీట్ నందు వెల్లడించిన కాగజ్నగర్ డిఎస్పి రామానుజం**

**భారీ మొత్తంలో మద్యం పట్టుబడుటలో పాల్గొన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారు**

**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్పి వెల్లడి**





**ఆసిఫాబాద్ జిల్లా :** చింతలమనేపల్లి మండలం గూడెం గ్రామం నందు భారీ మొత్తంలో పోలీసులు మద్యం స్వాధీన పరుచుకున్నారు. కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం గారు ఈ రోజు చింతలమానే పల్లి పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు తెలిపిన వివరాల ప్రకారం.జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారికి తేదీ 25/2/2025 రోజున వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు, కాగజ్నగర్ డి.ఎస్.పి బి.రామానుజం గారి పర్యవేక్షణలో కౌటాల సిఐ ముత్యం రమేష్, చింతలమానేపల్లి ఎస్ఐ నరేష్ , బెజ్జూర్ ఎస్ఐ కే ప్రవీణ్ మరియు కౌటల ఎస్ఐ ఎన్ మధుకర్ లు గూడెం గ్రామంలో రైడ్ చేయగా గూడెం గ్రామంలో గల శ్రీనిధి వైన్ షాప్ ఓనర్ అయిన కోడిపక సత్యనారాయణ ఏ సంతోష్ అనే వ్యక్తి, ప్రస్తుతం తెలంగాణలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ఉన్నందున కోడ్ నిబంధనల ప్రకారం వైన్ షాప్ బంధు ఉండడంవల్ల, తను వైన్ షాప్ తెచ్చిన మద్యమును అక్రమంగా వైన్ షాప్ పక్క రూములో నిల్వ ఉంచి తన షాపులో పనిచేస్తున్న వ్యక్తి అయిన గూడెం గ్రామం కు చెందిన కంపరి అంజన్న తో నిబంధనలకు అతిక్రమించి మద్యాన్ని అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది, పంచుల సమక్షంలో మద్యాన్ని సీజ్ చేసి అతని దగ్గర మొత్తం ఇరవైలక్షల ఇరువై నాలుగు వేల నూట అరువై (2024160 /-) రూపాయలు విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది మరియు అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు వ్యక్తులు, 01) రామగిరి. శెనకర్ వద్ద 98,400 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది 02) కుశతురివారి ఆకాశ వద్ద 19,200 /-రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది 03) సంతోష్ జైస్వాల్ వద్ద 9,130 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది, మొత్తం గ్రామం లో 21,50,890 /- రూపాయల మద్యం స్వాధీనం చేసుకొనినది. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా అక్రమ లాభార్జన కొరకు మద్యం అమ్మిన వ్యక్తులు మరియు మద్యం షాప్ ఓనర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయన్కైనది, ఎవర్కైనా ఎలక్షన్ నిబంధనలను అతిక్రమించి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్య లు తీసుకోబడును. ఇంతటి భారీ మద్యం ను స్వాధీన పర్చుకోవడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐ మను, కానిస్టేబుల్స్ విజయ్,విజయ్, తిరుపతి , హెడ్ కానిస్టేబు ల్స్ దినకర్ , మహేష్ , ఆనంద్ మరియు టీజీఎస్పి సిబ్బందిని,పోలీస్అధికారులను ఎస్పీ గారు అబినందించినారు.

## ఆలయ అభివృద్ధి కృషి చేస్తా కొప్పోల్ కు బీట్ రోడ్డు మంజూరు త్వరలో టెండర్ ప్రక్రియ

**స్వామివారిని దర్శించుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే దంపతులు**

**శంకరంపేట ఫిబ్రవరి 26:** శ్రీ కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం దక్షిణ కాశీగా పేరుగాంచిన మండలపరిధిలోని శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర లయంలో స్వయంభులింగంగా వెలసిన శివలింగానికి ఖేడ్ ఎమ్మెల్యే సంజీ వరెడ్డి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు పూజారులు ఎమ్మెల్యేదంపతులకు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఆనంతరం ఏర్పాటు చేసిన మావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఖేడ్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాల తో విలసిల్లాలని స్వామి వారిని కోరుకున్నానని ఎమ్మెల్యే అన్నారు కొప్పోల్ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని



కొప్పోల్ దేవలయా లయానికి బీటీ రోడ్డు మంజూరయిందని మండలంలో మొదటి ప్రాధాన్యతగా తీసుకొని టెండర్లకు ఆహ్వానించి పనులు ప్రారం భం చేసి త్వరలో బీటీ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. అనం తరం కొప్పోల్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాం పు, పోలీస్ క్యాంపు, రెవెన్యూ క్యాంపులను పరిశీలించి జాతర ముగిసే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారు లకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్ రెడ్డి, శంకరయ్య, పరమేశ్వర్రెడ్డి, రాయిని మధు, నాయకులునారాగౌడ్, సంగమేశ్వర్, సుభాష్ గౌడ్, పెరుమాండ్ల గౌడ్,రాజేందర్‌గౌడ్. సాయిరెడ్డి. రఘుపతి రెడ్డి. తదితరులున్నారు

## కంకల్ శ్రీ వీరభద్రేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు

**పూడూరు మండల్ ఫిబ్రవరి 26 :**పూడూర్ మండల పరిధిలోని కంకల్ గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) కార్యక్రమాలు 23/02/2025 వ తేది నుండి మార్చి 01/03/2025 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. ఈరోజు మహాశివరాత్రి పురస్కరించుకుని చుట్టుపక్కల ఉన్న భక్త మహాశయులు తండుపకండాలుగా వచ్చి శివాలయం దగ్గర ఉపవాస దీక్షలు పిలవడం జరిగింది అందులో భాగంగా ఈరోజు రుద్రహోమం 26/02/2025 వ తేదీ బుధవారం మహాశివరాత్రి, రుద్రాభిషేకం, 27/02/2025 వతేది గురువారం తెల్లవారు జామున అగ్నిగుండము, 28/02/2025 వ తేది శుక్రవారం శ్రీస్వామివారి రథోత్సవము, రాత్రికి వీరభద్రవిజయం (ఆటా) ఉంటుందన్నారు. మార్చి 01/03/2025 వ తేదీ శనివారం పార్వతీపరమేశ్వరుల కళ్యాణం, రాత్రికిసేవ, మానసపూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాలు శ్రీ వెంకటదాసుల



వారి ఆధ్వర్యంలో జరుగును. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం



జరుగును. ఈ ఉత్సవాలకు వివిధ జిల్లాల్లోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**శ్రీ పాంపండ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు**

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 26:** మహాశివరాత్రి సందర్భంగా కుల్కచర్ల మండలం బండవెల్కి చర్ల శ్రీ పంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడంది. ఉదయాన్నే ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తు లు సాయంత్రం వేళ ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు చేసి దీక్ష విరమించారు. దీంతో సాయంత్రం నుంచి అర్థ రాత్రి వరకు ఆలయాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.పరిగి పట్టణంలోని శివాలయం అయ్యప్ప దేవాలయం శ్రీ వెంకటేశ్వర దేవాలయం



సాయిబాబా దేవాలయాలకు మహాశివరాత్రి సందర్భంగా భక్తులు బారులు తీరారు. దోమ మండలం మైలారం గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సైతం భక్తులు పోటెత్తారు.



చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆలయానికి చేరుకొని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముసలమ్మ గుట్ట శివాలయంలో పూజలు నిర్వహించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**చింతల మానేపల్లి:** మండలం కర్జెల్లి గ్రామ శివారులో గల ముసలమ్మ గుట్టపై ఈ రోజు మహాశివరాత్రి సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్య కర్తలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమేశ్వరుని కృప వలన మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో, పిల్లా పాపలతో, పాడి పంటలతో బాగుండాలని కోరుకున్నారుఈ జాతర మహోత్సవంలో భాజపా జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లయ్య, మండల అధ్యక్షులు రాము, మాజీ సర్పంచ్ చౌదరి నానయ్య, ఎర్రయ్య, మాజీ ఎంపిటిసి చౌదరి రంగన్న, డుబ్బుల మురళి, సుధాకర్, పురుషోత్తం చారి, జగదీష్ తివారి, నానాజీ, భీమేష్, మోహన్, సత్తయ్య, బాలాజీ, కొంపరి సాయి, కాళిదాస్, బద్రేశ్వర్, వరప్రసాద్, రౌతు లచ్చయ్య, బలరాం, శంకర్, సాయి, తిరుపతి, రౌతు రామయ్య, శంకర్, రావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ క్యాలెండరు డైరీని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**శంకరంపేట ఫిబ్రవరి 26:**భారత రాష్ట్ర సమితి కార్యా లయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ డైరీని బుధవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయ రెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు బసవరాజ్, చింటూ నరేష్, నరసింహులు,మన్నాన్, నారాయణ, దస్తగిరి తదితరులు ఉన్నారు.

# టీమిండియాను మార్చేసిన రోహిత్-కోహ్లీ.. ఒక్క మ్యాచ్‌తో టోటల్ చేంజ్



చాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియా దూసుకెళ్తోంది. బ్యాక్ టు బ్యాక్ విక్టరీస్‌తో ప్రత్యర్థులకు డేంజర్ సిగ్నల్స్ పంపిస్తోంది. వరుసగా బంగ్లాదేశ్, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసి సెమీఫైనల్స్‌కు క్వాలిఫై అయింది భారత్. ఇదే జోరులో తదుపరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను కూడా ఓడించి.. నాకౌట్‌కు ముందు మరింత ఆత్మవిశ్వాసాన్ని కూటగట్టుకోవాలని చూస్తోంది. ఇంకో రెండు మ్యాచులు నెగ్గితే కప్పు మనదే కాబట్టి ఎక్కడా అలసత్వం, పొరపాట్లకు తావివ్వొద్దని భావిస్తోంది. ఈ తరుణంలో సారథి రోహిత్ శర్మ, సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇతర ఆటగాళ్లలో అగ్గి రాజేస్తున్నారు. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..పక్కా ప్లానింగ్‌తో..ఏ ఆటలోనైనా రికార్డులు, రివార్డులు గురించి ఆలోచించడం సాధారణమే. ఆటగాళ్ల గొప్పతనాన్ని రికార్డులు, స్టాటిస్టిక్స్, అవార్డులు, రివార్డులు, క్రేజ్ ఆధారంగానే అంచనా వేస్తారు. అయితే రోహిత్-కోహ్లీ మాత్రం వీటన్నింటినీ పక్కనపెట్టి జట్టు విజయమే లక్ష్యంగా ముందుకు కదులుతున్నారు. చాంపియన్స్ ట్రోఫీలో వీళ్ల బ్యాటింగే దీనికి నిదర్శనం. ఔట్ అయినా ఫర్వాలేదు ఉన్నంత సేపు టీమ్‌కు మంచి స్టార్ట్ ఇవ్వడం, ప్రత్యర్థి బౌలర్లను డిఫెన్స్‌లోకి నెట్టడమే టార్గెట్‌గా రోహిత్ ఆడుతున్నాడు. అతడు తలచుకుంటే వాటిని బిగ్ స్కోర్స్‌గా మలచడం, కూల్‌గా ఆడుతూ సెంచరీలుగా కన్వర్ట్ చేయొచ్చు. కానీ ఉన్నంత సేపు విధ్వంసం, ఊచకోత కోయడమే ప్లాన్‌గా అతడు బ్యాటింగ్ చేస్తున్నాడు.కప్పు మీదే ఫోకస్‌కోహ్లీ కూడా మైల్‌స్టోన్స్ గురించి పట్టించుకోకుండా పట్టుదలతో క్రీజులో నిలబడుతున్నాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కూడా సెంచరీపై అతడు పెద్దగా ఆసక్తి కనబర్చినట్లు అనిపించలేదు. అక్షర్ పటేల్ ఆఖర్లో ఎలాగూ గెలుస్తామనే ఉద్దేశంతో వరుసగా స్ట్రైకింగ్ ఇచ్చి సెంచరీ మార్క్‌ను అందుకునేలా ప్రోత్సహించడంతో కోహ్లీ ఆ దిశగా ప్రయత్నించాడు. ఈ మధ్య కాలంలో రోకో జోడీ వరుస వైఫల్యాలతో విమర్శల పాలవుతున్నారు. వాళ్లు కావాలనుకుంటే భారీ స్కోర్లతో క్రిటిక్స్‌కు కౌంటర్ ఇవ్వొచ్చు. కానీ ఆ అవకాశం వస్తున్నా ముందు టీమ్ విజయం, ఆ క్రమంలో కుదిరితే రికార్డులు బ్రేక్ చేయడం అనేలా ఆడుతున్నారు. తమ ఆటతో టీమ్‌లోని ఇతర ఆటగాళ్లకూ అదే అలవాటు చేస్తున్నారు. పర్సనల్ రికార్డుల కంటే టీమ్ గెలుపు, కప్పు కొట్టడమే లక్ష్యంగా ఆడేలా వారిలో అగ్గి పుట్టిస్తున్నారని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. ఇది భారత్‌కు చాలా మందిదని.. లాంగ్ టైమ్‌లో టీమ్‌కు ఎంతో చెబుతున్నారు.

# నన్ను నడిపించేది ఆయనే.. సీక్రెట్ రివీల్ చేసిన హార్దిక్



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మంచి జోరు మీదున్నాడు. వైట్ బాల్ క్రికెట్‌లో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్, ఫీల్డింగ్‌లోనూ కాంట్రిబ్యూషన్ అందిస్తూ టీమ్‌కు తురుపుముక్కగా మారాడు. గతేడాది భారత్ టీ20 వరల్డ్ కప్ గెలుచుకోవడంలో మేజర్ రోల్ పోషించిన పాండ్యా.. ప్రస్తుత చాంపియన్స్ ట్రోఫీలోనూ మెన్ ఇన్ బ్లూను చాంపియన్‌ను చేయాలని భావిస్తున్నాడు. అందుకోసం తన శాయశక్తులా కృషి చేస్తున్నాడు. అలాంటోడు తన సక్సెస్ సీక్రెట్‌తో పాటు డైలీ రొటీన్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. పాండ్యా ఏం అన్నాడంటే..రోజులో 7 సార్లు..పొద్దున లేవగానే హనుమాన్ చాలీసా వింటానని హార్దిక్ అన్నాడు. ఆంజనేయుడే తనను నడిపిస్తున్నాడని చెప్పాడు. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య తాను రోజును ఆరంభిస్తానని.. కనీసం 7 సార్లు హనుమాన్ చాలీసాను వింటానని తెలిపాడు. ఆ తర్వాత ఐస్ వాటర్‌తో స్నానం చేస్తానని.. ఫ్రెషప్ అయ్యాక గంట పాటు యోగా చేస్తానని పేర్కొన్నాడు పాండ్యా. యోగా సెషన్ ముగిశాక గంటన్నర పాటు జిమ్ చేసి.. చివరగా కాసేపు ధ్యానం సాధన చేస్తానన్నాడు. ఫ్యామిలీ టైమ్‌ఫిట్‌నెస్ సెషన్స్ ముగిశాక 45 నిమిషాల పాటు రెస్ట్ తీసుకుంటాడట హార్దిక్. ఆ తర్వాత లంచ్ చేస్తాడట. అది ముగిశాక కుటుంబ సభ్యులు, పిల్లలతో చాలా సేపు గడుపుతాడట. టీవీ చూస్తూ, కుక్కలతో ఆడుకుంటూ ఎంజాయ్ చేస్తాడట. లంచ్ తర్వాత గంట సేపు నిద్రపోవడం తనకు అలవాటు అని హార్దిక్ చెప్పుకొచ్చాడు. సాయంత్రం మరో రెండున్నర గంటల పాటు వర్కౌట్ సెషన్ ఉంటుందని.. ఇది తన డైలీ రొటీన్ అని అతడు షేర్ చేశాడు. రాత్రి 7 గంటలకు ఇంటికి తిరిగొచ్చి కాసేపు పుస్తకాలు చదువుతూ, జర్నల్స్ రాస్తూ గడుపుతాడట హార్దిక్. మ్యాచులు లేని సమయంలో ఇంటి దగ్గర ఉన్నప్పుడు ఈ రొటీన్ ఫాలో అవుతానని వివరించాడు. నైట్ 9.30 గంటలకు ఠంచనుగా నిద్రపోతానని రివీల్ చేశాడు. క్రమశిక్షణ, వర్కౌట్స్, దైవ ధ్యానం.. తన జర్నీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇదే తన సీక్రెట్ అన్నాడు.

# చాంపియన్స్ ట్రోఫీ.. 100 మంది పోలీసులపై వేటు.. ఇలాంటివి పాక్‌లోనే సాధ్యం



చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆతిథ్య హక్కులు దక్కడంతో పాకిస్థాన్ ఎగిరి గంతేసింది. భారత్ సహా పలు దేశాలు తమ దగ్గర ఆడేందుకు తిరస్కరించడంతో పరువు పోగొట్టుకున్న వేళ.. ఐసీసీ టోర్నమెంట్ నిర్వహణ అవకాశం దక్కడంతో సంతోషంలో మునిగిపోయింది. కానీ అప్పటి నుంచి ఏదీ పాక్ క్రికెట్‌కు కలసి రావడం లేదు. ఒకవైపు టీమ్ పెర్ఫార్మెన్స్ పడిపోవడం, మరోవైపు పాక్‌కు వచ్చేది లేదని భారత్ కరాఖండీగా చెప్పడంతో పీసీబీకి ఏం చేయాలో పాలుపోలేదు. టోర్నమెంట్ మొదలైనా పాక్ బోర్డును సమస్యలు మాత్రం వదలడం లేదు. తాజాగా ఈ ట్రోఫీ కారణంగా ఏకంగా 100 మంది పోలీసులను సస్పెండ్ చేసే వరకు వెళ్లిందట. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..మాట వినకపోవడంతో..చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా భద్రతా విధులు నిర్వర్తించేందుకు పంజాబ్ ప్రావిన్స్‌లోని కొందరు పోలీసులు నిరాకరించారట. దీంతో వాళ్లపై అక్కడి సర్కారు వేటు వేసిందని తెలుస్తోంది. వేటు పడిన వాళ్లంతా పోలీసు దళంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని వినిపిస్తోంది. సీటీ-2025 నేపథ్యంలో పలు సందర్భాల్లో వాళ్లకు డ్యూటీ కేటాయించగా.. హాజరుకాలేదని గుర్తించడంతో గవర్నమెంట్ ఈ డెసిషన్ తీసుకుందని సమాచారం. లాహోర్‌లోని గడాఫీ స్టేడియం నుంచి టీమ్స్ బస చేసే హోటల్స్ వరకు ప్లేయర్లకు భద్రతగా ఉండేందుకు పోలీసులను కేటాయించామని.. వాళ్లలో కొందరు హాజరుకాకపోవడంతో వేటు వేశామని పంజాబ్ ప్రావిన్సు ఐజీపీ ఉస్మాన్ అన్వర్ తెలిపారు.రీజన్ అదేనా..పెద్ద సంఖ్యలో పోలీసులు విధులకు అటెండ్ కాకపోవడంపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని షాక్ అవుతున్నారు. అయితే భారత్‌తో మ్యాచ్‌లో పాక్ ఓడటం పోలీసులను తీవ్రంగా నిరాశపర్చిందని.. విధులకు వెళ్లకూడదనే డెసిషన్‌కు ఇదీ ఓ కారణమై ఉండొచ్చని వినిపిస్తోంది. సుదీర్ఘ పనిగంటలతో అలసట, ఒత్తిడికి గురవుతున్నారని.. అందుకే విధులకు వెళ్లకూడదనే నిర్ణయం తీసుకున్నారని పాక్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా ఆల్రెడీ టోర్నమెంట్ నుంచి పాక్ టీమ్ బయటకు వచ్చేయడం, అటు భారత్‌పై ఓడటం, టీమిండియా మ్యాచులు తమ దగ్గర కాకుండా దుబాయ్‌లో జరగడం.. ఇలా చాలా విషయాలు అక్కడి పోలీసులను విధులు హాజరు కాకూడదనే నిర్ణయం తీసుకోవడం వెనుక అంటున్నారు.

# నేను బతికేది దాని కోసమే.. అస్సలు వదలను: రోహిత్



భారత సారథి రోహిత్ శర్మ తగ్గేదేలే అంటూ దూసుకెళ్తున్నాడు. అచ్చొచ్చిన వైట్‌బాల్ క్రికెట్‌లో టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా ముందుకు నడిపిస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో అతడి కెప్టెన్సీలోని మెన్ ఇన్ బ్లూ ఆడిన తొలి 2 మ్యాచుల్లో విజయాలు సాధించి సెమీస్‌కు క్వాలిఫై అయింది. తదుపరి న్యూజిలాండ్ మ్యాచ్ రిజల్ట్‌తో సంబంధం లేకుండా నాకౌట్స్‌కు అర్హత సాధించింది భారత్. సెమీస్, ఫైనల్స్‌లోనూ నెగ్గితే టీమిండియా ఖాతాలో మరో కప్పు వచ్చి చేరుతుంది. అందుకే మెగా టోర్నీ మీద ఫుల్ ఫోకస్ పెట్టాడు హిట్‌మ్యాన్. టీమ్ గెలుపు కోసం వ్యూహాలు పన్నుతూ బిజీబిజీగా ఉన్నాడు.నా సంతోషం అందులోనే..వన్డే వరల్డ్ కప్-2023 కప్‌ను తృటిలో చేజార్చుకుంది భారత్. ఫైనల్ వరకు ఓటమి అనేది లేకుండా దూసుకెళ్లిన రోహిత్ సేన.. తుదిమెట్టుపై జారి కప్పును చేజార్చుకుంది. అందుకే ఈసారి ఆ తప్పిదాలు జరగకూడదని హిట్‌మ్యాన్ భావిస్తున్నాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకోవాల్సిందేనని పంతంతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తనకు క్రికెట్ తప్ప వేరే ధ్యాస లేదన్నాడు రోహిత్. తాను బతికేదే క్రికెట్ కోసమని తెలిపాడు. ఈ ఆటలోనే తాను సంతోషాన్ని వెతుక్కుంటున్నానని చెప్పుకొచ్చాడు.
బతికేది క్రికెట్ కోసమే'క్రికెటే నాకు సర్వస్వం. నేను బతికేది ఈ ఆట కోసమే. ఈ గేమ్ నాకు సంతోషాన్ని ఇస్తోంది. ఎవరైనా ఆనందాన్ని వద్దనుకుంటారా?' అని రోహిత్ ఎదురు ప్రశ్నించాడు. గేమ్‌ను వదిలి ఉండలేనన్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్ వరుస విజయాలపై అతడు హర్షం వ్యక్తం చేశాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండో మ్యాచ్‌లో ఆడిన తీరుపై హిట్‌మ్యాన్ ప్రశంసల జల్లులు కురిపించాడు. దేశానికి ఆడటం అంటే విరాట్‌కు ఎంతో ప్రేమ అని, టీమ్ కోసం ఏం చేయడానికైనా అతడు సిద్ధంగా ఉంటాడని తెలిపాడు. మ్యాచ్‌ను ఫినిష్ చేయడం కోహ్లీకి మంచి చేస్తుందని, అతడి కాన్ఫిడెన్స్ మరింత పెరుగుతుందన్నాడు రోహిత్.

# 52 ఏళ్ల వయసులోనూ రప్పా రప్పా అంటున్న సచిన్.. ఇదేం ఊచకోత సామి



క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ 52 ఏళ్ల వయసులోనూ తగ్గేదేలే అంటూ దూసుకెళు _న్నాడు. తన బ్యాట్ పవర్ ఏమాత్రం తగ్గలేదని అతడు మరోమారు ప్రూవ్ చేశాడు. జెంటిల్మన్ గేమ్‌కు రిటైర్మెంట్ ఇచ్చి 12 ఏళ్లు కావొస్తున్నా.. పరుగులు చేయాలనే కసి తనలో ఇంకా అలాగే ఉందని అతడు నిరూపించాడు. కుర్రాళ్ల మాదిరిగా క్రీజులో మెరుపు వేగంతో కదులుతూ అతడు కొట్టిన షాట్లు చూసేందుకు రెండు కళ్లు చాలవంటే నమ్మండి. క్రీజులో ఒక రకంగా అతడు డ్యాన్స్ చేస్తూ బౌలర్లను బిత్తరపోయేలా చేశాడు. ఈ వయసులోనూ భారీ షాట్లతో ఊచకోత కోశాడు. దీనికి వేదికగా నిలిచింది ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టోర్నమెంట్.టార్గెట్‌ను ఊదిపారేసిందిరిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లతో నిర్వహించే ఐఎంఎల్ టోర్నీలో ఇండియా మాస్టర్స్ తరఫున బరిలోకి దిగాడు సచిన్. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ధనాధన్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆ టీమ్ సంధించిన 132 పరుగుల టార్గెట్‌ను రీచ్ అవడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. 21 బంతుల్లో 5 బౌండరీలు, 1 భారీ సిక్స్‌తో 34 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ గురుకీరత్ సింగ్ మాన్ (35 బంతుల్లో 63 నాటౌట్)తో కలసి తొలి వికెట్‌కు 75 పరుగులు జోడించాడు. ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ (14 బంతుల్లో 27 నాటౌట్) చెలరేగడంతో భారత్ మరో 8 ఓవర్లు ఉండగానే లక్ష్యాన్ని ఉఫ్‌మని ఊదిపారేసింది. బ్యాటింగ్‌తోనే కాదు.. కెప్టెన్సీతోనూ సచిన్ ఆకట్టుకున్నాడు. కాగా, బౌలింగ్‌లో 2 వికెట్లతో రాణించిన పవన్ నేగికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# నేను టీమిండియాను తప్పుపట్టలేదు: ప్యాట్ కమిన్స్



ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు దుబాయ్‌లో ఆడిన కారణంగా భారత్‌కు అన్యాయంగా ప్రయోజనం కలిగిందని తానెప్పుడూ అనలేదని ఆస్ట్రేలియా క్రికెటర్ ప్యాట్ కమిన్స్ ఎక్స్ వేదికగా స్పష్టం చేశాడు. తన మాటలను వక్రీక రించారని ఆస్ట్రేలియా మీడియా కోడ్‌క్రికెట్‌పై మండిపడ్డాడు. తానెపుడూ అలా అనలేదని ఎక్స్ వేదికగా స్పందించాడు ప్యా కమిన్స్ ఐసీసీని విమర్శించినట్టు కోడ్‌క్రికెట్ మీడియా సంస్థ ఓ పోస్టులో పేర్కొంది. భారత్‌కు తనకు నచ్చిన వేదికలపై ఆడనివ్వడంతో అన్యాయంగా ప్రయోజనం పొందిందని ప్యాట్ అన్నట్టు కోడ్ క్రికెట్ పేర్కొంది. ఈ మేరకు అతడి వ్యాఖ్యలను కోటేషన్స్‌లో కూడా పెట్టి ఓ ఫొటో షేర్ చేసింది. మిగతా టీంలు మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్, దుబాయ్‌ల మధ్య చక్కర్లు కొడుతుంటే భారత్‌కు మాత్రం తన మ్యాచులన్నీ ఒకే వేదికపై ఆడే అవకాశం దక్కిందని కమిన్స్ అన్నట్టు కోడ్ క్రికెట్ పేర్కొంది. ఫలితంగా ఒక్కసారిగా దుమారం రేగింది. ఆ తరువాత కోడ్‌క్రికెట్ ఆ పోస్టును డిలీట్ చేసినప్పటికీ ప్యాట్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.తొలుత కమిన్స్ తన అభిప్రాయాలను యాహూ ఆస్ట్రేలియాతో పంచుకున్నాడు. "టోర్నీ యథావిధిగా కొనసాగుతుండటం ఆహ్వానించదగ్గ విషయం. కానీ, అన్ని మ్యాచ్‌లు ఒకే వేదికపై ఆడటం భారత్‌కు ప్రయోజనం కలిగిస్తుందన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికే వాళ్ల టీం బలంగా ఉంది. దీనికి తోడు అన్ని మ్యాచ్‌లు ఒకే వేదికగా ఆడటం ప్రయోజనం కలిగిస్తుంది" అని కామెంట్ చేశాడు.ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్య దేశంగా ఉన్న విషయం తెలిసిందే. పాక్‌తో పాటు దుబాయ్ వేదికగా మ్యాచులు జరుగుతున్నాయి. అయితే, భద్రతా కారణాల రీత్యా పాక్‌లో టీమిండియా ఆడేందుకు బీసీసీఐ అంగీకరించలేదు. దీంతో, భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయ్ వేదికగా జరిగాయి. ఈ నేపథ్యంలో పాట్ కమిన్స్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

# 2047 నాటికి భారత ఫార్మా పరిశ్రమ రూ.43 లక్షల కోట్లకు..




హైదరాబాద్ : ప్రపంచానికి జెనరిక్ ఔషధాలు అందించడంలో ముందువరుసలో ఉన్న భారత ఫార్మా రంగం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ), ఇన్నోవేషన్‌పై అధికంగా పెట్టుబడులు పెట్టాలని జీ 20 షెర్పా అమితాబ్ కాంత్ అన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయో ఏషియా సదస్సులో మంగళవారం ప్రధానోపన్యాసం ఇస్తూ ప్రస్తుతం 5,000 కోట్ల డాలర్లున్న (రూ.4.3 లక్షల కోట్లు) భారత ఫార్మా రంగం 2047 నాటికి 50,000 కోట్ల డాలర్లకు (రూ.43 లక్షల కోట్లు) చేరుతుందని అంచనా అని చెప్పారు. ఫార్మా ఎగుమతులు 2019 నాటికి 1,900 కోట్ల డాలర్లుండగా (రూ.1.63 లక్షల కోట్లు) 2024 నాటికి 2,800 కోట్ల డాలర్లకు (రూ.2.41 లక్షల కోట్లు) చేరాయన్నారు. ఔషధ పరిశోధన, ఉత్పత్తిలో భారతదేశ సామర్థ్యాలేమిటన్నది కొవిడ్-19 సమయంలో ప్రపంచానికి తెలిసిందని ఆయన చెప్పారు. ఔషధాల ఉత్పత్తిలో పరిమాణపరంగా మన దేశం ప్రపంచంలో మూడో స్థానంలోను, విలువపరంగా 12వ స్థానంలోను నిలుస్తోందని తెలిపారు. అమెరికాలో వినియోగించే చేసే ప్రతి మూడు ఔషధాల్లో ఒకటి, బ్రిటన్‌లో ప్రతి నాలుగింటిలోనూ ఒకటి భారత్‌లో ఉత్పత్తి అవుతున్నవేనని కాంత్ చెప్పారు.బయోసిమిలర్స్‌కు మంచి అవకాశాలుప్రపంచంలో నాన్ కమ్యూనికబుల్ వ్యాధు లు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో మన ఔషధ కంపెనీలు బయోలాజికల్స్, బయో సిమిలర్స్‌పై దృష్టి సారించాలని కాంత్ సూచించారు. 2030 నాటికి ఈ వ్యాధులు మరింతగా విజృంభిస్తాయన్న అంచనాల నడుమ మన ఫార్మా కంపెనీలకు చక్కని వృద్ధి అవకాశాలున్న ఈ విభాగంపై దృష్టి సారించాలని సూచించారు మన ఫార్మా కంపెనీలు కేవలం తయారీ దారులుగా కాకుండా ఇన్నోవేటర్లుగా ఎదగాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. అయితే ఇలాంటి పెట్టుబడుల్లో రిస్క్ అధికంగా ఉంటుందంటూ ఇందుకు కంపెనీలు ముందుకు రావాలంటే అభివృద్ధి దశలోని ఔషధాలు, ఆర్ అండ్ డీ వ్యయాలపై ప్రభుత్వం అవసరమని సూచించారు.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నాగచైతన్య - నాని కాంబోలో మిస్ అయిన బ్లాక్‌బస్టర్

అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమా విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. పరిశ్రమలోకి అడుగుపెట్టిన 15 సంవత్సరాల తర్వాత తొలిసారి రూ.100 కోట్ల మార్క్ ఉన్న చిత్రాన్ని అందుకున్నారు. సినిమాలో నాగచైతన్య, సాయిపల్లవి పోటీపడి నటించారు. నిజ జీవితంలోని సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కి ఘనవిజయాన్ని నమోదు చేసింది.దీంతోప్నా శాటిలైట్ హక్కులు, ఓటీటీ హక్కుల ద్వారా నిర్మాత అల్లు అరవింద్ భారీ లాభాలను ఆర్జించారు. ప్రస్తుతం కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను చేయబోతున్నారు.
అనుకోకుండా మిస్ అయిందినేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా తిరుగులేని విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా విడుదలైన హిట్ 3 ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంది. స్టార్ హీరోల తర్వాత స్థానాల్లో నాని, విజయ్ దేవరకొండ, నాగచైతన్య, రామ్ పోతినేని కొనసాగుతున్నారు. ఈ నలుగురిలో ఏ ఇద్దరితో మల్టీస్టారర్ చేసినా బ్లాక్ బస్టర్ అవడం ఖాయమని సినీ విశ్లేషకులు చెబుతుంటారు. అలాగే నాగచైతన్య-నాని కాంబినేషన్ లో రావాల్సిన ఓ సినిమా మిస్ అయింది.



నాగచైతన్య – సునీల్ కాంబినేషన్ లో తడాఖా సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. చైతన్య కెరీర్ లో ఈ సినిమా అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది.వాస్తవానికి ఈ సినిమాలో ముందుగా సునీల్ కు బదులు నానిని అనుకున్నారు. అప్పుడు నానికి ఇప్పుడున్నంత క్రేజ్ లేదు. డేట్లు ఖాళీలేకపోవడంతో సినిమా కథ నచ్చినప్పటికీ చేయడానికి వీలుపడలేదు. దీంతో నానికి బదులుగా దర్శకుడు డాలీ సునీల్ ను తీసుకున్నారు. ఈ చిత్రం ఘనవిజయాన్ని అందుకుంది. అలా నాగచైతన్య- నాని కాంబినేషన లో సినిమా మిస్ అయింది. ఇప్పుడు ఇద్దరూ కలిసి సినిమా చేయడం కష్టమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఓవర్సీస్ లో నాని మార్కెట్ మహేష్ బాబు, తారక్, అల్లు అర్జున్, ప్రభాస్ రేంజ్ లో ఉంది. ఇటువంటి తరుణంలో మల్టీస్టారర్ చేయడానికి నాని ఒప్పుకుంటాడా? అనేది సందేహమే అంటున్నాయి .

## 'అలవైకుంఠపురములో' నుంచి తీసేస్తున్నారు



2020 సంవత్సరంలో 'అలవైకుంఠ పురములో' ఓ సంచలనమే సృష్టించింది. ఈ సినిమా పాటలు దేశాల సరిహద్దులు దాటి తెలుగు రాని విదేశీయులతోనూ స్టెప్పులేయించాయి. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టింది.కరోనా ప్రభావంతో థియేటర్లన్నీ మూతపడ్డా బన్నీ సినిమా మాత్రం రికార్డులు తిరగరాసింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో సౌత్ లో అత్యధికంగా చూసిన సినిమాల్లో టాప్-10 చిత్రాలను ఆ సంస్థ ప్రకటించింది. అయితే నెట్ ఫ్లిక్స్ నుంచి ఈ సినిమా తీసేస్తున్నారనే వార్త బయిటకు వచ్చి షాక్ ఇచ్చింది. ఫిబ్రవరి నెల 27 వరకూ మాత్రమే 'నెట్ ఫ్లిక్స్'లో అల వైకుంఠపురంలో సినిమా అందుబాటులో ఉంటుంది.

## వైరల్ గా మారిన 'డ్రాగన్' ప్రదీప్ ట్వీట్!




ప్రదీప్ రంగనాథన్. ఈ పేరు కోలీవుడ్ లో కొంతకాలం పాటు యాదికుంటాది. ఎందుకంటే... షార్ట్ ఫిల్మ్ మేకర్ గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత దర్శకుడిగా ఎదిగాడు ప్రదీప్ రంగనాథన్. అంతేకాదు... తన రెండో సినిమాకే స్వీయ దర్శకత్వంలో హీరోగానూ నటించాడు. ఆ సినిమా తెలుగులో డబ్ కావడమే కాదు... హిందీలో రీమేక్ అయ్యింది. విశేషం ఏమంటే... ఆ హిందీ మూవీలో అటు ఆమీర్ ఖాన్ కొడుకు, ఇటు శ్రీదేవి కూతురు హీరోహీరోయిన్లుగా నటించారు. అదే 'లవ్ యాపా'%ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం వహించిన మొదటి సినిమా 'కోమలి'. రవి మోహన్ హీరోగా నటించిన ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్. ఇది మంచి విజయం సాధించింది. దర్శకుడు ప్రదీప్ లో మంచి నటుడు కూడా ఉన్నాడు. అందుకే రెండో సినిమా 'లవ్ టుడే' (%బాశీజవ్ శీఘ్ఎ%) లో తనే హీరోగా నటించాడు. అది సూపర్ డూపర్ హిట్ అయ్యింది. దాంతో తెలుగులో డబ్ చేయడంతో పాటు, దానిని హిందీలో 'లవ్ యాపా' రీమేక్ చేశారు. హిందీ మూవీకి ప్రదీప్ రంగనాథన్ దర్శకత్వం వహించకపోయినా... నిర్మాణ భాగస్వామిగా ఉన్నాడు. బట్... ఈ మూవీ ఉత్తరాది ప్రేక్షకులను మెప్పించడంలో విఫలమైంది. సో... నిర్మాతగా ప్రదీప్ ఫెయిల్యూర్ ను మూటగట్టుకున్నాడు. చిత్రం ఏమిటంటే... ఆ తర్వాత రెండు వారాలకే వచ్చిన 'డ్రాగన్'లో ప్రదీప్ రంగనాథన్ తిరిగి హీరోగా నటించాడు. ఇది తెలుగు, తమిళ భాషల్లో ఒకేరోజు విడుదలై, సూపర్ డూపర్ రెస్పాన్స్ సంపాదించుకుంది. సో... 'లవ్ యాపా' ఫెయిల్యూర్ ను మర్చిపోతూ ప్రదీప్ రంగనాథన్ ఇప్పుడీ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్నాడు.చిత్రం ఏమంటే... ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమా విజయాన్ని ఆస్వాదించడం వెనుక మరో ప్రత్యేక కారణం ఉంది. అది ధనుష్ లింక్ అయ్యి ఉంది. ప్రదీప్ రంగనాథన్ కు నటుడు ధనుష్ అంటే ఎంతో అభిమానం.

# సందీప్ కిషన్ 30వ సినిమా ఎలా ఉందంటే..



కొంతకాలంగా సందీప్ కిషన్ సీరియస్ చిత్రాలు చేస్తున్నాడు. ఏదీ కూడా సరైన విజయం అందించలేదు. తాజాగా ఆయన నటించిన 30వ చిత్రం మజాకా. 'ధమాకా' తర్వాత త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహించి చిత్రమిది. రావు రమేష్ కీలక పాత్ర పోషిండం, మన్మథుడు ఫేం అన్షు రీ ఎంట్రీ ఇవ్వడంతో సినిమాకు హైప్ వచ్చింది. శివరాత్రి సందర్భంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది సినిమా. మరీ చిత్రం ఎలా ఉంది? సందీప్‌కు హిట్ ఇచ్చిందా.. ప్రేక్షకులకు మజా పంచిందా? అన్నది చూద్దాం.కథ:వెంకటరమణ (రావు రమేష్), కృష్ణ (సందీప్ కిషన్) తండ్రీ కొడుకులు. కృష్ణ పుట్టుకతోనే తల్లి మరణిస్తుంది. దాంతో ఇంట్లో ఆడదిక్కు లేకుండా పోతుంది. ఇద్దరూ బ్యాచిలర్స్‌గా జీవితం సాగిస్తుంటారు. ఎలాగైనా తన కొడుక్కి పెళ్లి చేసి ఇంట్లో ఓ ఫ్యామిలీ ఫొటోని చూసుకోవాలనేది వెంకటరమణ ఆశ. కానీ, ఎవ్వరూ అమ్మాయిని ఇవ్వడానికి ముందుకు రారు. వెంకటరమణ పెళ్లి చేసుకుంటే అన్ని సమస్యలు తీరుతాయనే సలహా ఇస్తారు సన్నిహితులు. దాంతో ఆయన పెళ్లి ప్లాన్ చేస్తుండగా యశోద (అన్షు) తారసపడుతుంది. లేటు వయసులో ఆమె ప్రేమలో మునిగి తేలుతుంటాడు రమణ. తనయుడు కృష్ణ కూడా మీరా ప్రేమలో పడతాడు. అలా తండ్రీ కొడుకులు ఇద్దరూ ప్రేమలేఖలు అంటూ ఆ ఇద్దరి చుట్టూ చక్కర్లు కొడుతుంటారు. ఒకరి ప్రేమ గురించి మరొకరికి ఎప్పుడు తెలిసింది?ఈ రెండు జంటల ప్రేమకథల్లో ఎలాంటి ట్విస్ట్‌లున్నాయి? అంతా ఓకే అయ్యాక పెళ్లికి ఎలాంటి చిక్కులు ఎదురయ్యాయి. పగతో రగిలిపోయే భార్గవ్ వర్మ (మురళీశర్మ)కీ, ఈ తండ్రీ కొడుకులకీ మధ్య సంబంధం ఏమిటి? అన్నది కథ.తమకంటూ ఓ ఫ్యామిలీ ఉండాలని, గ్రూప్ ఫోటో గోడ మీద ఉండాలని తపన పడే తండ్రి కొడుకుల కథ ఇది. రమణ, కృష్ణ.. ఎస్ అజయ్‌కు తమ స్టోరీ చెప్పడంతో కథ మొదలవుతుంది. అక్కడే అసలు విషయంలోకి తీసుకెళ్లాడు. ఒక్కొక్కరు ప్రేమకథలు మొదలుపెట్టాక అక్కడున్న కంటెంట్‌ను బట్టి హ్యూమర్ పండాలి కానీ.. అది జరగలేదు. తండ్రీ కొడుకుల ప్రేమకథల్ని ప్యారలల్‌గా తీసుకెళ్తూ ఫస్టాఫ్ నడిపించాడు దర్శకుడు. ఒకరి ప్రేమకథ మరొకరికి తెలిసిపోవడం, ఆ తర్వాత వచ్చే ప్రేమలేఖల ఎపిసోడ్, భార్గవ్ వర్మ పగ, ప్రతీకారం నేపథ్యంలో వచ్చే సన్నివేశాలతో సినిమా సరదాగా సాగిపోతుంది. రాత్రిళ్లు కూర్చుని తండ్రీ కొడుకులు పోటీపడి ప్రేమలేఖలు రాసుకోవడం, ఇద్దరూ తాము మనసిచ్చిన వాళ్ల కోసం గోడలు దూకడం, బస్సుల్లో ఫాలో కావడం.. వంటి సన్నివేశాలు తెరపై ఎంత సరదాగా ఉంటాయో.., డోస్ ఎక్కువైతే అంతే ఓవర్‌గానూ ఉంటుంది. ఇందులో తండ్రీ కొడుకుల మధ్య కొన్ని సన్నివేశాలు అలాగే సాగాయి. అక్కడ లాజిక్ గురించి ఆలోచించకపోతే సరదాగా నవ్వుకోవచ్చు. విరామానికి ముందు వచ్చే సన్నివేశాలు ఇంట్రెస్ట్ కలిగిస్తాయి. ఇంటర్వెల్ ట్విస్ట్ కారణంగా తండ్రి కొడుకుల కథ కాస్త మేనత్త మేనకోడలు వార్ ట్రాక్ గా మారిపోతుంది. అప్పటివరకూ ఓ ఎమోషన్‌తో కంటిన్యూ అయిన ప్రేక్షకుడి ఏదో వెలితిగా అనిపిస్తుంది. అక్కడ కాన్‌ఫ్లిక్ట్ కూడా చాలా అర్టిఫీషియల్‌గా ఉంటుంది. ఆ ఇద్దరి మధ్య వార్‌కి రీజన్ బలంగా ఉండదు. దాంతో ఫస్టాఫ్‌లో ఉన్న ఫన్ సెకెండాఫ్‌లో మిస్ అయింది. ఇక క్లైమాక్స్ అంతా ఎమోషన్ మీదే నడిపించారు. రావు రమేష్, రీతూ వర్మ మధ్య వచ్చే గజ్జెలు శబ్దం సీన్ వర్క్ అవుట్ అయ్యింది. దాన్ని బాగా తీర్చిదిద్దారు.. అప్పటి వరకూ నవ్వించిన రావు రమేష్, అక్కడికి వచ్చే సరికి ఎమోషన్ పండించారు. అక్కడ రావు రమేశ్ అనుభవం ఎంతో ఉపయోగపడింది. ముఖ్యంగా రావు రమేష్, అన్షు ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ తేలిపోతుంది. అనకాపల్లి పెళ్లి, విజయనగరం డెత్ సీన్ సినిమాకు సాగదీతగా నిలిచింది. బలవంతంగా ఆ సన్నివేశాలు ఇరికించినట్లు అనిపిస్తుంది. రావు రమేష్, అన్షు లేచిపోయే సీన్ వర్కవుట్ కాలేదు. ఈ ఎపిసోడ్స్ పర్ఫెక్ట్‌గా ప్లాన్ చేసుంటే సెకెండాఫ్ కూడా బావుండేది. భావోద్వేగం, వినోదం రెండు కలగలిపిన లైన్ ఇది. దీనిని ఫుల్ లెంగ్త్ స్టోరీగా తీర్చిదిద్దడంలో రచయిత, దర్శకుడు తడబడ్డారు.

# తెలుగులో తొలి సైన్స్ ఫిక్షన్ 'దొరికితే దొంగలు'



తెలుగు చిత్రసీమలో తొలి సైంటిఫిక్ ఫిక్షన్ గా నిలచిన చిత్రం 'దొరికితే దొంగలు'. యన్టీఆర్ జమున జంటగా రూపొందిన ఈ చిత్రం అరవై ఏళ్ళ క్రితం భలేగా అలరించింది. ఆ యేడాది యన్టీఆర్ నటించిన 12 చిత్రాలు విడుదల కాగా, అందులో 8 సినిమాలు డైరెక్ట్ గా శతదినోత్సవం జరుపుకున్నాయి. మిగిలిన నాలుగు చిత్రాలు కూడా మంచి ఆదరణ పొందాయి. అందులో సైంటిఫిక్ ఫిక్షన్ గా రూపొందిన 'దొరికితే దొంగలు' కూడా ఉంది.వైవిధ్యమైన కథాంశం వినిపిస్తే చాలు నటరత్న యన్టీఆర్ మరో మాట లేకుండా సదరు ప్రాజెక్ట్ కు ఓకే చెప్పేవారు. అప్పటి దాకా తెలుగులో వెలుగు చూడని సైంటిఫిక్ ఫిక్షన్ తో రూపొందిన 'దొరికితే దొంగలు' చిత్రాన్ని అలాగే అంగీకరించారు యన్టీఆర్. పి.సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో చందమామ ఫిలిమ్స్ పతాకంపై డి.యల్. నారాయణ 'దొరికితే దొంగలు' నిర్మించారు... ఈ చిత్రం 1965 ఫిబ్రవరి 26న జనం ముందు నిలచింది. కథ ఏమిటంటే – ఇద్దరు శాస్త్రవేత్తల్లో ఒకరేమో ప్రాచీనపద్ధతుల్లో ప్రయోగాలు చేస్తూంటే, మరొకరు ఆధునిక మార్గాల్లో ఎక్స్పెరిమెంట్స్ నిర్వహిస్తూంటారు. వీరిద్దరి మధ్య కథ సాగుతున్నా దేశద్రోహులను పట్టుకొనే పనిలో ఉన్న సి.ఐ.డి.లు ఓ ఆడ, ఓ మగ ప్రధాన పాత్రలు పోషిస్తారు.మొదట్లో వారిమధ్య కీచులాటలు సాగినా, చివరకు వారిద్దరూ ప్రేమించుకుంటారు.వారే దేశద్రోహులను పట్టుకోవడం జరుగుతుంది. ఆ జంటను ప్రభుత్వం సత్కరించడంతో కథ ముగుస్తుంది.అంతకు ముందు మన దేశంలో 'మిస్టర్ ఎక్స్ ఇన్ బాంబే' వంటి సైంటిఫిక్ ఫిక్షన్స్ వచ్చాయి. కిశోర్ కుమార్ హీరోగా వచ్చిన ఆ సినిమాలోనే ఆకాశంలో ఎగురుతూ సాగే ఓ డ్యుయట్ ఉంటుంది. దాని స్ఫూర్తితోనే 'దొరికితే దొంగలు'లోనూ ఓ యుగళ గీతం తెరకెక్కింది.'దొరికితే దొంగలు'లో మనుషులు మాయమై పోవడం, ఓ మందు ప్రభావం వల్ల గాల్లోకి ఎగరడం వంటి అంశాలు చోటుచేసుకొని భలేగా అలరించాయి. ఆరుద్ర, దాశరథి, సి.నారాయణ రెడ్డి పాటలు పలికించగా యస్.రాజేశ్వరరావు స్వరకల్పన చేశారు. ఈ సైంటిఫిక్ ఫిక్షన్ లో సంప్రదాయ గీతాలు కూడా చోటు చేసుకోవడం విశేషం! ఇందులోని "శ్రీవేంకటేశా... ఈశా... శేషాద్రిశిఖరవాసా... " సాంగ్ ఈ నాటికీ భక్త కోటిని మురిపిస్తూ ఉంటుంది.'దొరికితే దొంగలు' చిత్రం మంచి ఆదరణ పొందింది. ఈ చిత్రం విడుదలైన వారానికే యన్టీఆర్, జమున జంటగా నటించిన జానపద చిత్రం 'మంగమ్మశపథం' జనం ముందు నిలచింది. దాంతో ప్రేక్షకులు అటువైపు కూడా పరుగులు తీశారు. ఆ ఉరుకుల పరుగుల మధ్య 'దొరికితే దొంగలు' నేరుగా 70 రోజుల దాకానే థియేటర్లలో సాగింది. నిర్మాత డి.యల్. కు మాత్రం మంచి లాభాలనే చూపించిందీ చిత్రం. తరువాతి రోజుల్లో కృష్ణ 'అఖండుడు', బాలకృష్ణ 'ఆదిత్య 369' వంటి సైంటిఫిక్ ఫిక్షన్స్ కు స్ఫూర్తిగా నిలచింది.యన్టీఆర్ నటవారసుడు బాలకృష్ణ నటించిన 'ఆదిత్య 369' కేవలం సైంటిఫిక్ ఫిక్షన్ కాకుండా మరో అడుగు ముందుకేసి హిస్టారికల్ ఫాంటసీని జత చేసుకుంది.
ఆ తరహా చిత్రం ఇప్పటి దాకా రాలేదు. త్వరలోనే 'ఆదిత్య 369' రీ-రిలీజ్ కానుంది. ఏది ఏమైనా అరవై ఏళ్ళ నాటి 'దొరికితే దొంగలు' అప్పట్లో ఎంతగానో అలరించింది. రిపీట్ రన్స్ లోనూ మురిపించింది.

## ఫస్ట్ లవ్ ని మర్చిపోను అంటున్న సమంత.. మొత్తానికి ఓపెన్ అయ్యిందిగా



కుందనపు బొమ్మ "సమంత".. చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకొని స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. తనదైన అందం, అభినయంతో ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసుకున్న సామ్ ప్రస్తుతం వరుస సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. అక్కినేని నాగ చైతన్య సరసన "ఏ మాయ చేసావే" సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ భామ.. స్టార్ హీరోలు అందరి సరసన నటించింది. ప్రస్తుతం తెలుగులో ఎక్కువగా సినిమాలు చేయకపోయినా.. హిందీలో, హాలీవుడ్ లో పలు సినిమాలు, సిరీస్ ల లలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది.అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సామ్ తన ఫస్ట్ లవ్ గురించి కీలక వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో అందరూ ఆమె నాగచైతన్య గురించి ఇన్నాళ్ళకు ఓపెన్ అయ్యింది అనుకుంటూ తెగ సెర్చ్ చేసేస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం సమంత చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి.నాగ చైతన్యతో విడాకుల తర్వాత ప్రొఫెషనల్ లైఫ్ కంటే కూడా పర్సనల్ లైఫ్ విషయాలతోనే సమంత నిత్యం వార్తల్లో నిలుస్తూ వచ్చారు. ఆమె కారణంగానే విడాకులు జరిగాయి అంటూ పలు పుకార్లు వచ్చాయి. ఆ తర్వాత ఆమె అనారోగ్యం కారణంగా సినిమాలకు కొంచెం గ్యాప్ ఇవ్వడం.. తెలుగులో సినిమాలు తగ్గించి బాలీవుడ్, హాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంటున్నారు. ఇక రీసెంట్ గానే నాగ చైతన్య మళ్లీ వివాహం చేసుకోవడం.. ఇప్పుడు ఫస్ట్ లవ్ అంటూ సామ్ కామెంట్స్ చేయడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. ఇంతకీ సామ్ ఏం చెప్పిందంటే..నా ఫస్ట్ లవ్ ఎప్పటికీ సినిమాలే..నటిస్తాను.

## షాకింగ్, అలాంటి పాత్రలో పూజ హెగ్డే



టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఆ మధ్యన వరస ఫ్లాఫ్ లతో గ్యాప్ వచ్చింది కానీ ఇప్పుడు మళ్లీ బిజీ అవుతోంది. ప్రస్తుతం తమిళ, హిందీ సినిమాలతో బిజీగా ఉంది. ఇటీవలే దేవా మూవీలో షాహిద్ కపూర్ సరసన కనిపించిన ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. ఇప్పుడు ఆమె సూర్య సరసన "రెట్రో" చిత్రంలో డిగ్లామ్ రోల్ చేస్తోంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ ని బట్టి ఆమె ఆ చిత్రంలో సగటు మిడిల్ క్లాస్ అమ్మాయి పాత్రలో మెప్పించబోతోందని అర్థమవుతోంది. ఇక ఒక కొత్త సినిమాలో ఆమె మూగమ్మాయిగా కనిపించనుందని సమాచారం. ఆ సినిమా ఏమిటిఆ సినిమా మరేదో కాదు "కాంచన 4. రాఘవ లారెన్స్ వరసపెట్టి కాంచన సినిమాలు తీస్తూ వస్తున్నారు. మళ్ళీ అదే సిరీస్ లో నాలుగో సినిమా తీస్తున్నాడు. ఈ "కాంచన 4పూజా హెగ్డేకి ప్రధాన పాత్ర దక్కింది.ఇందులోనే ఆమె మూగ, చెవిటి యువతిగా కనిపిస్తుందట. ఈ పాత్ర ఆమెకి ఛాలెంజ్ అని కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. నవంబరులో చిత్రీకరణ ప్రారంభించి, వచ్చే ఏడాది వేసవిలో సినిమాని రిలీజ్ చేయాలను కుంటున్నారు. రాఘవా లారెన్స్ హీరోగా రమేశ్ వర్మ దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచరస్ మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే.

# ఇష్టమైన ఇంటిని ఖాళీ చేసి, అద్దె ఇంట్లోకి షారుఖ్ ఖాన్, మన్నత్ ను కింగ్ ఖాన్ ఎందుకు వదిలేశాడు



షారుఖ్ ఖాన్, ఆయన కుటుంబం పాలి హిల్ కు మకాం మారుస్తున్నారు. నిర్మాత వాసు భగ్నాని నిర్మించిన ఒక అద్భుతమైన నివాసంలో నాలుగు అంతస్తులను నటుడు అద్దెకు తీసుకున్నారు.సంవత్సరానికి రూ. 2.90 కోట్లు అద్దె చెల్లించనున్నారు. ఈ డ్యూప్లెక్స్ ఫ్లాట్స్ పూజా కాసా భవనంలో ఉన్నాయి.మన్నత్ రూపురేఖలు మారుస్తుండటంతో,టెర్రేస్ పై కనిపించే ప్రత్యేకమైన రూపాన్ని చూడలేకపోతున్నామని అభిమానులు బాధపడుతున్నారు. అవును, మీరు సరిగ్గానే చదివారు. ఖాన్స్ పాలి హిల్ లోని విలాసవంతమైన డ్యూప్లెక్స్ ఇంటికి షారుఖ్ ఖాన్ ఫ్యామిలీతో షిఫ్ట్ అవుతున్నారు. మన్నత్ ఇంటిని బాగు చేయించబోతున్నారట. మే నెలలో ఈ పనులు స్టార్ట్‌అవుతాయి. అయితే దాదాపు రెండేళ్ళు ఈ పనులు కొనసాగనున్నట్టు తెలుస్తోంది. మన్నతో ఇంటిని రీ మోడలింగ్ చేసే పనుల్లో భాగంగా మరో రెండు అంతస్తులు కట్టబోతున్నారట. షారుఖ్ ఖాన్ భార్య గౌరీ ఖాన్ ఇంటీరియర్ డిజైనర్ కావగంతో తన ఇంటికి కావల్సిన ప్లాన్ ఆమె ముందు సిద్ధం చేసుకున్నారట. ఇక నవంబర్ 2024లో మహారాష్ట్ర కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ నుండి ఈ నిర్మాణం కోసం క్లియరెన్స్ కూడా అప్లే చేశారని తెలుస్తోంది. మన్నత్ రూపురేఖలు మారుస్తుండటంతో, పై ఒక గతంల్ ఉన్న ఓ ప్రత్యేక గదిని తీసివేయబోతున్నారు. అయితే ఈ విషయంలో ఆయన ఫ్యాన్స బాధపడుతున్నారు. ఎందుకంటే ఈ ప్రత్యేకమైన టెర్రస్ పైకి వచ్చి షారుఖ్ ఖాన్ అప్పుడప్పుడు తన ఫ్యాన్స్ ను కలుస్తుంటారు. ఆ నిర్మాణం కూల్చేస్తే.. అభిమానులు షారుఖ్ ను చూడటం కుదరదు కదా. అందుకే వారు ఫీల్ అవుతున్నారు.
ఇక షారుఖ్ ఖాన్ తను అద్దెకు తీసుకున్న ఇంటికి నెలకు రూ. 24.15 లక్షలు చెల్లిస్తారని సమాచారం. మొత్తంగా ఏడాదికి 3 కోట్ల వరకూ రెంట్ ను ఆయన పే చేయబోతున్నారట. లీజు ఒప్పందాలు 36 నెలలు (మూడు సంవత్సరాలు) ఉంటాయి. ఫ్లాట్లలో ఒకటి నేరుగా జాకీ భగ్నాని నుండి లీజుకు తీసుకోబడింది, మరొకటి జాకీ, దీప్షికా దేశ్ ముఖ్ నుంచి తీసుకున్నట్టు సమాచారం.
2023లో వరుసగా మూడు విజయాలతో రికార్డు బ్రేక్ చేశాడు. ఇక 2024లో సైలెంట్ అయిపోయిన షారుఖ్ ఖాన్.. ప్రస్తుతం 'కింగ్' షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861